హాబీ
గత వారం కొత్తగా పొందిన వెబ్సైట్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-8-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 187 పేజీలు : 10+4 వెల : 8.00


పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు జైలు

మణిపూర్‌లో ఆగని హింస.. మరో ముగ్గురు మృతి

5లో

అంతరిక్షంలో అద్భుతం

## జాబిలి కక్ష్యలోకి చంద్రయాన్-3



18 రోజుల పాటు చంద్రుని క్షక్ష్యలోనే.. లక్షల కిలోమీటర్ల దూరాన్ని దాటి చంద్రుని వైపు క్షేమంగా పయనం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 5 ప్రభాతవార్త:** అంతరిక్షంలో మరో అద్భుతం చోటుచేసుకుంది. జాబిలి పరిశోధనలకు ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 లక్షల కిలోమీటర్లు అధిగమించి చంద్రుని కక్ష్యలో ప్రవేశించింది. శనివారం రాత్రి 7.00 గంటలకు చంద్ర కక్ష్యలో ప్రవేశించిన క్షణం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఉత్సాహంతో ఆ దృశ్యాలను వీక్షించారు. బెంగళూరులోని ఇస్రోకు చెందిన టెలిమెట్రి అండ్ టెలికమాండ్ ట్రాకింగ్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు చంద్రయాన్-3ని నియంత్రించారు. చంద్రుని పరిశోధనల కోసం భారత శాస్త్రవేత్తలు రూపొందించి ప్రయోగించిన మూడవ ఉపగ్రహం ఇది. జూలై 14న శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టిన చంద్రయాన్-3 అప్పటి నుంచి అంచలంచెలుగా చంద్రుని వైపు దూసుకెళ్లింది. చంద్రయాన్-3లోని ద్రవ ఇంధన ఇంజన్‌ను భూకేంద్రాల నుంచి ఎప్పటికప్పుడు మండిస్తూ ≫2

# తొలగని ప్రతిష్టంభన!

## గవర్నర్ ఆమోదం కోసం ఇంకా రాజ్‌భవన్‌లోనే ఆర్టీసీ బిల్లు



బిల్లు పెండింగ్‌కు నిరసనగా ఆర్టీసీ కార్మికుల ధర్నా

పుదుచ్చేరి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూనియన్ నేతలతో గవర్నర్ చర్చలు

రాజ్‌భవన్ ప్రశ్నలు.. ప్రభుత్వం జవాబులు

మరికొన్ని ప్రశ్నలు సంధించిన గవర్నర్

పింఛన్ సమానమా?: గవర్నర్

కార్పొరేషన్ యథాతథం: ప్రభుత్వం





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు5:** రోడ్డు రవాణా సంస్థ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనంపై ప్రతిష్టంభనకు తెరపడేలా లేదు. ఆర్టీసి బిల్లుపై గవర్నర్ తమిళిసై సౌందరాజన్ లేవనెత్తిన అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వివరణ ఇచ్చినా మరికొన్ని సందేహాలపై వివరణ ఇవ్వాలంటూ గవర్నర్ తమిళిసై తాజాగా సూచించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టీసి బిల్లుపై గవర్నర్ రెండోసారి అడిగిన ప్రశ్నలకు కూడా ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అంతకుముందు పది మంది కార్మిక సంఘాల బృందంతో సైతం గవర్నర్ అనేక అంశాలను లేవనెత్తారు. నేతలకు తాను ఎందుకు బిల్లును పంపారో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వివరణ ఇచ్చారు. తాను కార్మిక సంఘాల శ్రేయస్సు కోసమే బిల్లును తిప్పి పంపినట్లు తెలిపారు. అది ఆర్థికపరమైన బిల్లు కావడంతో కార్మికులకు నష్టం కలగకూడదనే ఉద్దేశంతోనే పంపినట్లు తెలియజేశారు. తన సందేహాలను ప్రభుత్వం నివృత్తి చేయగానే బిల్లును ఆమోదిస్తామని హామీ ఇచ్చారు. మొదటిసారి గవర్నర్ లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. రాజ్‌భవన్‌కు వివరణతో కూడిన ≫2

## సింగరేణి ప్రైవేటీకరణ జరగనివ్వం

అసెంబ్లీలో మంత్రి జగదీష్‌రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్, ఆగస్టు5 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నంతకాం సింగరేణిని ప్రైవేటీకరణ కానివ్వబోమని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి స్పష్టంచేశారు. మరో 20 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీనే అధికారంలో ఉంటున్నందున సింగరేణికి పరులపాలు కానివ్వబోమన్నారు. శనివారంశాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. సింగరేణి ప్రైవేటీకరణ చేసేందుకు 2005లోనే అడుగులు పడ్డాయన్నారు. అప్పుడు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఉన్నది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆర్‌టిసి, విద్యుత్ శాఖలను ప్రైవటీకరణను యావత్ భారతదేశంలో అడ్డుకున్నది ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కరే అన్నారు. కోల్ ఇండియా నిబంధనలు రూపు దిద్దుకుంది అక్కడి నుంచే అన్నారు. అయితే సింగరేణి ఘనులను వేలం వేసే హక్కులు ఏ ఒక్కరికి లేవన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న నిక్షేపాలపైనే ఈ చట్టాలు అన్నారు. అది కూడా స్తానికలుకే ఇవ్వాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం అన్నారు. కొత్తగా వచ్చినచట్టాలు ఆ ప్రాంతంలో ఉన్న నిక్షేపాలమీదనన్నారు. 2015లో ఓపెన్ కాస్టులను బహిరంగ వేలం వేయాలన్న చట్టాన్ని కేంద్రం రూపొందించిందన్నారు. ఇది గమనించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధానికి 2021 జూలై నెలలో లేఖ రాస్తూ ఇందులో ప్రధని జోక్యం చేసుకోవాలని చేసిన విజ్ఞప్తిని మంత్రి జగదీష్‌రెడ్డి ≫2



## 24 మంది జడ్జిల బదలీ

'సుప్రీం' కొలీజియం నిర్ణయం

ఇంత అధికంగా జడ్జిల మార్పు అసాధారణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశవ్యాప్తంగా ఒకేసారి 24 మంది హైకోర్టు న్యాయమూర్తులను బదలీలు చేస్తూ సుప్రీంకోర్టు కొల్లిజియం నిర్ణయం తీసుకుంది. ఒకేసారి భారీ స్థాయిలో న్యాయమూర్తులను బదలీచేయడం అత్యంత అరుదయిన సంఘటనగా చెప్పాలి. ఎపి, తెలంగాణ, పంజాబ్, గుజరాత్, అలహాబాద్; పాట్నాతోసహా పలురాష్ట్రాల హైకోర్టుల్లో పనిచేస్తున్న జడ్జిల బదలీలను ప్రతిపాదించినట్లు సమాచారం. చీఫ్‌జస్టిస్ వైవిచంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం ఈమేరకు కేంద్ర ≫2



## టిటిడి చైర్మన్‌గా భూమన

తిరుమలేశుని సేవకు రెండోసారి నియామకం

అందరిలో ఒకడిగా సేవలందిస్తానని వెల్లడి

**తిరుమల, ఆగస్టు 5 ప్రభాతవార్త:** తిరుపతి ఎమ్మెల్యేగా, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలిలో సభ్యుడుగా కొనసాగుతున్న కరుణాకర్‌రెడ్డి రెండవసారి టిటిడిపాలకమండలి చైర్మన్‌గా నియమితులయ్యారు. భక్తుల సేవకు పునరంకితమవడం తనకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కల్పించిన అవకాశంగా భావిస్తున్నారు. టిటిడి చైర్మన్ హోదాలో అటు అధికారులతో ≫2



## 'కాల్ డ్రాప్స్'తో బెంబేలు

తెలుగు రాష్ట్రాల్లో మొబైల్ వినియోగదారుల ఇక్కట్లు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల శనివారం నాడు మధ్యాహ్నం నుంచి పలు కంపెనీలకు చెందిన సెల్ ఫోన్ నెట్ వర్క్ ఉన్నట్లుండి ప నిచేయక పోవడం, మధ్యలోనే కాల్ కట్ అయిపోవడం వంటి సమస్యలు తలెత్తడంతో వినియోగదారులు ఇక్కట్లకు గురయ్యారు. టెలికమ్యూనికేషన్స్ పరిభాషలో కాల్ డ్రాప్స్‌గా పేర్కొనే ఈ సమస్య రాత్రి బాగా పొద్దుపోయే వరకు కొనసాగింది. రింగ్ అయిన తరువాత అవుతలి వ్యక్తి ఫోన్ లిఫ్ట్ చేయకముందే లేదా చేసిన కొన్ని సెకన్లకే కాల్ ≫2

## ఐదు బిల్లులకు ఆమోదం తెలిపిన అసెంబ్లీ

2లో

# ఆకాశమంత సంక్షేమం

## రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల సంపద సృష్టి

సమగ్ర, సమ్మిళిత, సమీకృత, సమతుల్య రాష్ట్రం తెలంగాణ

విశ్వసనీయత కోల్పోయిన చచ్చిన పాము కాంగ్రెస్

అసెంబ్లీలో పల్లె, పట్టణప్రగతి చర్చలో మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, అగస్టు 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో సమగ్ర,సమ్మిళిత, సమీకృత,సమతుల్య రాష్ట్రంగా తెలంగాణ పున:నిర్మాణం జరిగిందని మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఒకప్పుడు కరవు రక్కసి కోరల్లో కొట్టుమిట్టాడిన తెలంగాణ ప్రాంతం ఇప్పుడు ఎక్కడ చూసినా పచ్చని పల్లెలు దర్శనమిస్తూ కోన సీమను తలపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో శనివారం జరిగ్గిన స్వల్పకాల చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. కేసీఆర్ సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనతోనే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు దూసుకుపోతోందన్నారు.

తెలంగాణలో ఆకాశమంత సంక్షేమం జరుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సంక్షేమమే తప్ప సంక్షోభం లేదన్నారు. తొమ్మిదేళ్లుగా తెలంగాణ అభివృద్ధికి నిర్మాణాత్మకంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఒక వైపు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే మరో వైపు మౌలిక వసతులకు భారీగా బడ్జెట్‌లో కేటాయింపులు జరుపుతున్నామని వివరించారు. బడ్జెట్ పెట్టుబడి వ్యయంలో తెలంగాణ ముందుందని వెల్లడించారు. బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయం చత్తీస్‌గఢ్‌లో 15 శాతం, రాజస్థాన్‌లో 16 శాతం ఉంటే, తెలంగాణలో మాత్రం 26 శాతం పెట్టుబడి వ్యయంగా పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో ఈ తొమ్మిదేళ్లలో లక్ష కోట్ల రూపాయల మేర సంపదను సృష్టించినట్లు తేల్చిచెప్పారు. రాష్ట్ర బడ్జెట్ అంటే విపక్షాలకు జమ ఖర్చుల లెక్క మాత్రమే అని పేర్కొన్నారు. తమ పార్టీకి మాత్రం బడ్జెట్ అంటే రాష్ట్ర ప్రజల జీవన రేఖ అని, తెలంగాణ నమూనా అని వెల్లడించారు. మౌలిక వసతుల కల్పనలో గ్రామాలు, పట్టణాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా తదితర అన్ని రంగాల్లోనూ తెలంగాణ దూసుకుపోతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో తెలంగాణలో పల్లెలు మురుస్తున్నాయని తెలిపారు. అదే సమయంలో పట్టనాలు మెరిసిపోతున్నాయన్నారు. పల్లెలో హార్వస్టర్లు, పట్టణాల్లో ఇన్వెస్టర్లు పరుగులు పెడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర స్థాయిలో కేటీఆర్ మండిపడ్డారు. కంటెంట్ లేని కాంగ్రెస్‌కు, కమిట్‌మెంట్ ఉన్న కేసీఆర్‌కు పోలికా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ≫2



శనివారం చార్మినార్ వద్ద విద్యుత్ దీపాలంకరణను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## పర్యాటక ధగధగలు

చార్మినార్ ప్రకాశవంతం.. గోల్కొండను మెరిపిస్తాం

దేశంలోని లక్షలాది కళాఖండాలు మన అదృష్టం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 5 ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పర్యాటక రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. చార్మినార్‌కు ఎఎస్ఐ,ఎన్‌సిఎఫ్.ఐఒఎల్‌ల ఆధ్వర్యంలో శాశ్వత ప్రతిపాదికన ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణను కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి శనివారం సాయంత్రం రాష్ట్ర పర్యాటక మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పర్యాటక రంగానికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నదని,భారత దేశం ప్రపంచంలో పర్యాటక రంగంలో నెంబర్ వన్ పర్యాటక రంగంగా అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. చార్మినార్‌లో ఏర్పాటు ≫2

## అసెంబ్లీ ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న వేళ శాసనసభ ప్రాంగణం బయట అమరవీరుల స్తూపం వద్ద రంగారెడ్డి జిల్లా శాబాద్ మండలం చందన్‌వెల్లికి చెందిన ఓ రైతుఆత్మహత్యకు యత్నించడం కలకలం రేపింది. శనివారం మధ్యాహ్నం సమమంలో పోలీసులు ఆందోళనకారులను అదుపుచేయడంలో బిజీగా వున్నసమయంలో ఈ రైతు అమరవీరులస్తూపం వద్దకు వచ్చి ఒక్కసారిగా తన వెంటతెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపైపోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. అయితే దీనిని గమనించిన పోలీసులు వెంటనే అతనిపై నీళ్లు చల్లి నివారించాడు. అనంతరం ఆ రైతును సైఫాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చందన్‌వెల్లిలో సర్కారు 2వేల ఎకరాలనుస్వాధీనం చేసుకున్నా చిన్నరైతు అయిన తనకున్యాయం జరగలేదని ఆ రైతు వాపోయాడు. తన భూమిని లాక్కున సర్కారు ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి నష్ట పరిహారం అందించలేదని అతనువాపోయాడు. తనకు జరిగిన అన్యాయం అందరికి తెలియాలనేతాను ఆ త్మహత్య చేసుకోవాలని నిర్ణయించానని తెలిపాడు.కాగా దీనిపై పోలీసు అధికారులుఅతనికి సముదాయించి సమస్య గురించి సర్కారు దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు.

## అయోమయంలో '36'

ఏ సీటు ఎటువంటి వేటు వేస్తుందోనని కాంగ్రెస్‌లో గుబులు

సర్వేనివేదికతో పాలుపోని నేతలు.. వేణుగోపాల్ చేతిలో సునీల్ గణాంకాలు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాలలో ఎన్నికల ఋతువు ప్రవేశించింది... రాజకీయ పార్టీల రథసారథులు నుంచి మొదలు కొని క్రీయాశీలక క్యాడర్ వరకు ఎన్నికల యుద్ధభూమివైపు కవాతు చేస్తున్నారు. ప్రధానపార్టీలు గ్రీకువీరుల ఎంపిక కోసం సర్వేలతో శోధనలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కావొచ్చు, తెలంగాణ కావొచ్చు అధికార పార్టీలు మరో అవకాశం కోసం ప్రయత్నం సాగిస్తుండగా.. ప్రతిపక్షాలు ఎలాగైనా గద్దెకెక్కాలని ఉవ్విళూరుతున్నాయి. కర్నాటక ఫలితాలతో తెలంగాణ కాంగ్రెస్ అన్నిపార్టీల కంటే ఒక అడుగు ముందు వేసింది. అధికారం అందుకోవాలని మునివేళ్ళపై నిలుచొని కాంగ్రెస్ సన్నాహక కార్యక్రమాలను తీవ్రతరంచేసింది. కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు టీమ్ చేపట్టిన సర్వే కీలక రిపోర్టును శనివవారం ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కెసీ వేణుగోపాల్‌కి అందజేసింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలను ఈ టీమ్ మూడు కేటగిరిలుగా విభజించింది. ఏ కేటగిరిలో 41 స్థానాలు, బి కేటగిరలో 42 స్థానాలు, సి కెటగిరిలో 36 స్థానాలుగా విభజించినారు. విజయం నల్లేరుపై నడకలా ఉండేవి 41అసెంబ్లీ స్థానాలు ఉన్నాయని వీటిని ఏ కేటగిరి అసెంబ్లీ నియోజకవర్గాలు వారు ఊహించుకుంటున్నారు. ఇక 42 బి కేటగిరి స్థానాలు కష్టపడితే గాని గెలుపు ఫలితాలు ఒడిసి పట్టుకోగలమని సునీల్ కనుగోలు ఇచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు.' ఎవరో రావాలి ఈ వీణను సవరించాలి' అని పాడుకునే రీతిలో 36 నియోజకవర్గాల పరిస్థితి వుంది. పొరుగుసేవలు అందించేందుకు ఎవరైనా పారాచూట్‌తో ≫2



శనివారం న్యూఢిల్లీలో 'గ్రంథాలయాల పండుగ'ను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# ఆకాశమంత సంక్షేమం

>> తెలంగాణలో చర్చిన పాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ దుష్పరిపాలనలో తెలంగాణ కరువు ప్రాంతంగా ఉండి ఎటువంటి అభివృద్ధి జరగ లేదన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ పరిస్థితి దారుణంగా ఉండేదని, కాంగ్రెస్ పాల ఎంత వెత్తగా ఉండేదో ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆనాడే శాసనసభలో చెప్పారని వాటిని గుర్తు చేశారు. పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో ఒకరికి ఒకరు గోతులు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో వచ్చిందని, తెలంగాణలో అలాగే వస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పగటి కలలు కంటూ ఒకరిపై ఒకరు పోటీ పడి మరీ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తూ తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇక ప్రతిపక్ష నేత భట్టి విక్రమార్క చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. నీళ్ల కోసం రోజుకోక ట్యాంకర్ తెప్పించుకుంటున్నామని అనడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. భట్టి ఉంటున్న ఇంట్లో మంచినీటి మీటర్ చెడిపోయిందని, అందువల్లే 2.90 లక్షల రూపాయల నీటి బిల్లు చెల్లించాల్సి వచ్చిందని చెప్పారు. 1956లో తెలంగాణను, ఆంధ్రాకు ఇష్టంలేని బలవంతపు పెళ్లి చేసిన పాపాత్ములు ఎవరని నిలదీశారు. 1968లో 370 మంది పిల్లలను కాల్చి చంపించేవరని ప్రశ్నించారు. 1971లో 11 మంది ఎంపిలను గెలిపిస్తే కాంగ్రెస్‌లో కలుపుకొన్నది వాస్తవం కాదా అని అన్నారు. తాను చెప్పింది తప్పుంటే వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని ఓడించాలని, లేకుంటే ప్రతిపక్షాలకు మనుగడ లేకుండా చేయాలని సభా ముఖంగా పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ సురక్షిత మంచి నీరు అందుతుందని కేంద్ర మంత్రి పార్లమెంట్‌లో ప్రకటించారన్నారు. కేంద్రం ప్రకటించిన అవార్డుల్లో 30 శాతం తెలంగాణకే వచ్చాయని చెప్పారు. తొమ్మిదేళ్లలో 29 వేల కోట్ల రూపాయలను పూరా ఖర్చు చేశామని, కాంగ్రెస్ హయాంలో కేవలం 6 వేల కోట్ల రూపాయలను మాత్రమే చేశారని వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా లక్షన్నర కిలోమీటర్ల పైపు లైన్లు వేశామని తెలియచేశారు. కాంగ్రెస్ డబ్బా ఇళ్లు కట్టిస్తే తాము డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించి ఇచ్చామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.28 లక్షల డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. అలాగే కాంగ్రెస్ హయాంలో మున్సిపాలిటీలకు డబ్బులు రాకపోయేవని గుర్తు చేశారు. ఇవాళ మాత్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా 2014 నుండి 2023 మధ్య 1 లక్షా 21 వేల 294 కోట్ల రూపాయలను ఖర్చు చేశామని, అదే కాంగ్రెస్ హయాంలో 2004 నుండి 14 వరకు 26,211 కోట్ల రూపాయలేనని ఎద్దేవా చేశారు.

**ఏపి సిఎం జగన్మోహన్‌రెడ్డి, మాజీ సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు**

ఏపి సిఎం జగన్మోహన్‌రెడ్డి, మాజీ సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పక్క రాష్ట్రంలోని జగన్‌కు, చంద్రబాబుకు అర్థమైందన్నారు. కానీ స్వరాష్ట్రంలోని విపక్షాలకు మాత్రం అర్థం కావడం లేదని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని, భూముల విలువను చంద్రబాబు గుర్తించారని చెప్పారు. తెలంగాణలో ఎకరం అమ్మితే ఎపిలో 100 ఎకరాలు కొనచ్చని చంద్రబాబు అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధి చంద్రబాబు అంగీకరించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. అలాగే తెలంగాణలో శాంతిభద్రతలను ఎపి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మెచ్చుకున్నారని వెల్లడించారు. దిశ సంఘటన విషయంలో ఐ సెల్యూట్ టు కేసీఆర్ అని జగన్ అన్నారని పేర్కొన్నారు.

## ఐదు బిల్లులకు ఆమోదం తెలిపిన అసెంబ్లీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 5: తెలంగాణ శాసనసభలో కీలక బిల్లులకు ఆమోదం లభించింది. జీఎస్టీ చట్ట సవరణ బిల్లును సిఎం తరఫున శాసనసభలో మంత్రి హరీశ్ ప్రవేశపెట్టగా... బిల్లుకు ఆమోదం లభించింది. టిమ్స్ ఆసుపత్రుల బిల్లు, కర్మాగారాల చట్ట సవరణ బిల్లు, మైనారిటీ కమిషన్ చట్ట సవరణ బిల్లుకు శాసనసభలో చర్చ లేకుండా కేవలం మంత్రుల వివరణలతోనే బిల్లులకు ఆమోదం లభించింది. అలాగే... పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు సైతం శాసనసభ నుంచి ఆమోదం లభించింది. శనివారం విపక్షాలు లేవనెత్తిన పలు ప్రశ్నలతో దద్దరిల్లిన అసెంబ్లీ సాయంత్రం 6.30 గంటల వరకు సజావుగా సాగింది. అనంతరం సభను ఆదివారానికి వాయిదా వేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.

## టిటిడి చైర్మన్‌గా భూమన

>> ఇటు పాలకమండలి సభ్యులతో కలిసి అందరిలో ఒకడిగా సేవలందించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో 2006వ సంవత్సరం నుండి 2008 వరకు టిటిడి చైర్మన్‌గా పనిచేశారు. అప్పట్లోనే టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి, సామాన్యభక్తులకు మెరుగైన స్వామివారి దర్శనం కల్పించడం, శ్రీవారి దర్శనం పేరుతో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్టు, సర్వదర్శనం టోకెన్ల ప్రవేశపెట్టడం జరిగింది. అంతేగాక ఉమ్మడిరాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో కూడా స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాపింపజేసేందుకు కళ్యాణోత్సవాలు, దళిత గోవిందం, కళ్యాణమస్తు వంటి కార్యక్రమాలను నూతనంగా ప్రవేశపెట్టి సామాన్యులను పరవశించేలా పాలన సాగించారు. టిటిడిలో పనిచేసే ఉద్యోగుల ప్రతి ఒక్కరూ శనివారంరోజు సాంప్రదాయ దుస్తులు ధరించి విధులకు హాజరయ్యేలా చూశారు. కొంతకాలం తిరునామం ధరించి ఉద్యోగులు విధులకు వచ్చేలా తనవంతు తీసుకువచ్చారు. అప్పట్లోనే టిటిడి ఉద్యోగులకు సొంత ఇంటి కలనెరవేరేలా కృషి చేశారు. అప్పట్లో టిటిడి ఇఒగా పనిచేసిన ఐవైఆర్ కృష్ణారావు, కెవి రమణాచారి, స్పెషల్ ఆఫీసర్, ప్రస్తుతం టిటిడి ఇఒగా ఉన్న ఏవి ధర్మారెడ్డి తదితర అధికారులతో చైర్మన్ హోదాలో సమన్వయంతో భక్తులకు ఇతోధిక సేవలందించారు. టిటిడి సొంతంగా భక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాల ప్రసారానికి ఎస్వీబిసిని నెలకొల్పడంలో చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక ముద్ర వేసుకున్నారు.

# తొలగని ప్రతిష్టంభన!

>> కాపీని పంపింది. ఉద్యోగులను మాత్రమే ప్రభుత్వంలోకి తీసుకుంటున్నామని... ఆర్టీసి కార్పొరేషన్ సంస్థ యధావిధిగానే కొనసాగుతుందని స్పష్టం చేసింది. కార్పొరేషన్ యథాతథంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది లేదని వెల్లడించింది. కేంద్ర వాటా, గ్రాంట్లు, రుణాల వివరాలు అవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది. ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్షణే ఆర్టీసి విలీన బిల్లు ప్రధాన ఉద్దేశమని వివరించింది. పింఛన్లు, తదితరాలకు సంబంధించి ఎలాంటి ఆయోమయం లేదన్న ప్రభుత్వం... ప్రభుత్వంలోకి తీసుకున్న తర్వాత కార్మికులతో చర్చించే నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించింది. వేతనాలు, భత్యం, కేడర్, పదోన్నతులకు ఎలాంటి సమస్య ఉండదని పేర్కొంది. ఆర్టీసి కార్మికులకు గత కార్పొరేషన్ కంటే మెరుగైన జీతాలు అందుతాయని తెలిపింది. ప్రభుత్వంలో విలీనం తర్వాత రూపొందించే గైడ్‌లైన్స్‌లో అన్ని అంశాలు ఉంటాయని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ వాటా, 9వ షెడ్యూల్ సమస్యలను ఏపీ ప్రభుత్వం మాదిరిగానే పరిష్కరిస్తామని గవర్నర్‌కు పంపిన వివరణలో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు గవర్నర్ అడిగిన అన్ని అంశాలపై వివరణ ఇచ్చామని, ఆర్టీసి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం గవర్నర్ తమిళిసైని కోరింది. వరుసగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్... ఆర్టీసి బిల్లుపై సందేహాలను లేవనెత్తడంతో అటు ఆర్టీసి కార్మిక సంఘాలలో ఇటు రాష్ట్ర ప్రభుత్వంతో ఉత్కంఠ నెలకొంది. బిల్లును గవర్నర్ పెండింగ్‌లో ఉంచడాన్ని నిరసిస్తూ.... ఆర్టీసి కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు విధులకు దూరంగా ఉన్నారు. దీంతో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్, చెంగిచర్ల, హయత్‌నగర్, షాద్‌నగర్, ఫలక్‌నుమా, ఫరూక్‌నగర్, హకీంపేట, లింగంపల్లి హెచ్‌సీయు, కూకట్‌పల్లి తదితర డిపోల్లో కార్మికులు నిరసన గళం వినిపించారు. గవర్నర్ తమ సమస్యల పట్ల వెంటనే స్పందించి..ఆర్టీసిబిల్లును ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. బస్సులన్నీ డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఉదయాన్నే విద్యాసంస్థలకు, కార్యాలయాకు వెళ్లేవారు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది.

**గవర్నర్ పుదుచ్చేరిలో ఉండగా... వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూనియన్ నాయకులతో చర్చలు**

ఆర్టీసి ఉద్యోగుల బిల్లును గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పెండింగ్‌లో ఉంచిన విషయం తెలిసిందే. ఆ బిల్లుపై కొన్ని సందేహాలు ఉన్నాయని... ఈ మేరకు సిఎస్ శాంతికుమారికి లేఖ రాశారు. మరోవైపు గవర్నర్ ఇంకా బిల్లుకు అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆర్టీసి కార్మికులు తప్పుబట్టారు. ప్రభుత్వాన్ని, కార్మికులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే తమిళిసై ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాజ్‌భవన్ వద్ద నిరసనకు టిఎంయు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే ఆర్టీసి కార్మికులు నెక్లెస్‌రోడ్డు నుంచి రాజ్‌భవన్‌కు ర్యాలీగా వచ్చారు. ఆర్టీసి బిల్లును గవర్నర్ తమిళిసై సౌందరాజన్ ఆమోదించాలని నిరసన చేపట్టారు. బిల్లుపై ఎలాంటి రాజకీయాలు చేయకుండా ఆమోదించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో జిహెచ్ఎంసీ పరిధిలోని డిపోల నుంచి వచ్చిన కార్మికులు పాల్గొన్నారు. ధర్నా నేపథ్యంలో రాజ్‌భవన్ పరిసరాల్లో పోలీసులు భారీగా మోహరించారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ కార్మికుల ఆందోళనలపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్పందించారు. 10 మంది ప్రతినిధుల బృందాన్ని రాజ్‌భవన్‌లోకి ఆమె ఆహ్వానించారు. ప్రస్తుతం గవర్నర్ పుదుచ్చేరిలో ఉండగా... వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూనియన్ నాయకులతో చర్చలు నిర్వహించారు. టిఎంయు అధ్యక్ష, కార్యదర్శులు ఎ.ఆర్.రెడ్డి, థామస్‌రెడ్డి బృందం.... తమిళిసై సౌందరరాజన్‌తో గంటకు పైగా చర్చించారు. ఆర్టీసి కార్మికుల సమ్మె తనను ఎంతో బాధించిందని అన్నారు. ఈ సమ్మె వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎప్పుడూ కార్మికుల పక్షమేనని అన్నారు. గతంలో సమ్మె చేసినప్పుడు కార్మికులకు అండగా ఉన్నానని గుర్తు చేశారు. కార్మికుల ప్రయోజనాల కోసమే బిల్లును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు గవర్నర్ తమిళిసై వ్యాఖ్యానించారు. ఈ మేరకు గవర్నర్ ట్వీట్ చేశారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తమ సమస్యలు విని... సానుకూలంగా స్పందించారని సమావేశం అనంతరం టిఎంయు ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసి బిల్లును ఆమోదించాలని గవర్నర్‌ను కోరామని చెప్పారు. కార్మికుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని... తమిళిసై చెప్పారని వివరించారు. త్వరలోనే బిల్లు ఆమోదం పొందుతుందని ఆశాభావంతో ఉన్నామని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ వివరణ తనకు అందలేదని గవర్నర్ తమిళిసై చెప్పారని థామస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ వివరణ తర్వాత బిల్లు ఆమోదిస్తానని ఆమె చెప్పారని వివరించారు. కార్మికులను ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని. కార్మికులకు గతంలోనూ అండగా ఉన్నానని గవర్నర్ గుర్తు చేశారని వెల్లడించారు. ఈ క్రమంలోనే తమిళిసైకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని థామస్‌రెడ్డి తెలిపారు.

కొమురం భీం జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసి డ్రైవర్ బూసి బాబు(52) గుండె పోటుతో మృతి చెందారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుపై గవర్నర్ తాత్సారం చేయడాన్ని నిరసిస్తూ ఉదయం ఆర్టీసి గేటు వద్ద బాబు ధర్నాలో పాల్గొన్నారు. ఇంటి దగ్గర ఛాతీలో నొప్పి రావడంతో కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు.


శనివారం అసోంలోని కోక్రాఝర్‌లో 132వ డ్యూరాండ్ కప్ పోటీలు ప్రారంభం సందర్భంగా క్రీడాకారులతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# పర్యాటక ధగధగలు

>> చేసిన తరహాలోనే గోల్కొండలో కూడ లైటింగ్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. భారత దేశం చారిత్రక కట్టడాలు, కళాఖండాలకు నిలయమని, మన దేశంలో ఉన్న కట్టడాలు, కళాఖండాలు ప్రపంచంలోని ఏ దేశంలో కూడ లేవని ఆయన తెలిపారు. భారత దేశంలో లక్షలాది కళాఖండాలు ఉండటం మన అదృష్టమని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో 3600 చారిత్రక కట్టడాలు, రాష్ట్రాల ఆధీనంలో ఉన్న కట్టడాలు కలిపితే భారత దేశంలో లక్షలాది చారిత్రక కట్టడాలు ఉన్నాయని, భావి తరాల వారికి అందించటానికి దేశంలోని చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. కాకతీయ కాలం నాటి వరంగల్‌లోని వెయ్యి స్తంభాల గుడిలోని కొన్ని స్తంభాలు విరిగి పోయాయని, వాటిని అతి సుందరంగా ఆధునీకరిస్తున్నామని ఆయన తెలియజేశారు. అదే విధంగా మండపాన్ని కూడ అధునీకరించనున్నామని ఆయన తెలిపారు. సాలార్‌జంగ్ మ్యూజియంలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్యాలరీలను త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్రజీ, ఫత్తర్‌గట్టి డివిజన్ కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణ జరగనివ్వం

>> గుర్తు చేశారు. 1974లో ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఎస్‌సిసిఎల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కుదుర్చుకున్న ఆ ప్రాంతంపై సింగరేణికి మాత్రమే హక్కులు ఉన్నాయన్నారు. 1957 17(ఎ) రిజర్వేషన్ ప్రకారం ఓపెన్ యాక్షన్ జరిగినా స్థానికులకే హక్కులుంటాయన్నారు. 11(ఎ) ప్రకారము కేటాయింపు కూడా జరుపుకోవచ్చునన్న నిబంధన ఉందన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్న ప్రైవేటు సంస్థలలో పనిచేసే వారిని క్రమబద్ధీకరణ సాధ్యం కాదన్నారు. అయితే భూములు కోల్పోయిన వారికి ఉపాధి కల్పించడం కోసం వారి అర్హతలకు తగిన ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు. యావత్ భారతదేశానికే సింగరేణి తన మానికంగా నిలిచిందన్నారు. ఉద్యోగస్తులకు లాభంతో వాటా ఇచ్చి నడుపుతున్న ఏకైక సంస్థ అన్నారు. అటువంటి సంస్థను ప్రైవేటీకరించేందుకు 2005లో నాటి కాంగ్రెస్ బీజం వేస్తే 2015లో మోడి సర్కార్ అందుకు కొనసాగింపుగా చట్టాలు తీసుకుని వచ్చిందన్నారు. విద్యుత్ చట్టాలు, మినరల్ డెవలప్‌మెంట్ చట్టాలు, కోల్ ఇండియా చట్టాలు అందులో భాగమే అన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై ఎటువంటి అపోహలు వలదన్నారు. ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్ల వద్దకు ఆ నిధులు చేరుకున్నాయన్నారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నందుకే కొంత జాప్యం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నంత కాలం సింగరేణి ప్రైవేటీకరణ జరగనివ్వబోమన్నారు.

# అయోమయంలో '36'

>> ఇతరపార్టీల నుంచి దిగితే కానీ ఇక్కడ బలం పుంజుకోవడం కష్టం అనే రీతిలో సర్వేఫలితాలు వున్నాయి. బి కేటగిరిలో బలం పెంచుకొనేందుకు పార్టీ నేతలకు సునీల్ టీమ్ దిశా నిర్దేశనం చేసింది. శంషాబాద్ ఏయిర్‌పోర్టులో శనివారం కెసివేణుగోపాల్‌ను టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అక్కడనుంచిగాంధీ భవన్ చేరుకొని సునీల్ టీమ్ అందజేసిన రిపోర్టుపై మేదోమథనం చేశారు. శాసనసభకు పోటీచేసే ఔత్సాహికుల వడబోత జాబితా మొదటిది ఈనెల చివరిలో కాంగ్రెస్ వెలువరించే అవకాశం వుందని ప్రచారం జరుగుతోన్నది. బిఆర్ఎస్ కంటే ఒక అడుగు ముంద వరసలో ఉండి మానసిక యుద్ధంలో గెలుపొందేందుకు కాంగ్రెస్ వ్యూహం చేస్తున్నది. బిఆర్ఎస్ జాబితాను ముఖ్యమంత్రి త్వరలో ప్రకటిస్తారనివదంతులు రావడంతో కాంగ్రెస్ కూడా నేసైతం అంటూ జాబితా సన్నాహక చర్యలు చేపట్టింది.

## వారం - వర్జ్యం

**6-8-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
పంచమి మ.12-45;
ఉత్తరాభాద్ర ఉ.09-01
వర్జ్యం రా.08-27 ల 09-58
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** వ్యాపారులకు లాభాలు బాగుంటాయి. శుభవార్తలు వింటారు.

**కర్కాటకం:** స్త్రీల వల్ల సమస్యలు. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**సింహం:** అధిక ధన లాభం. వ్యాపారులకు సమస్యలు. స్త్రీలకు శుభ యోగం.

**కన్య:** కుటుంబ సమస్యలు. స్త్రీలకు శుభ యోగం. విద్యార్థులకు విజయం.

**తుల:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. ఖర్చులు అధికం. స్త్రీల వల్ల సమస్యలు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** వ్యతిరేకతలు ఎదురైనా పనులు పూర్తి. వివాదాలకు దూరంగా ఉండండి.

**మకరం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## 'కాల్ డ్రాప్స్'తో బెంబేలు

>> వున్నట్లుండి కట్ అయిపోవడం జరిగింది. ఒకటి రెండు కంపెనీలు మినహా దాదాపు అన్ని కంపెనీల సెల్‌ఫోన్ సిగ్నళ్లు ఇదే విధంగా వుండడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురయ్యారు. కొందరు వినియోగదారులు ఎన్నిసార్లు ఫోన్‌చేసినా రింగ్ కాక పోవడం, కనీసం కనక్ట్ అయినట్లుగా కూడా లేకపోవడం కాల్ డ్రాప్స్‌లోభాగమేనని నిపుణులు చెబుతున్నారు. సెల్ టవర్లలో సమస్యలు తలెత్తడం లేదా అంతర్జాతీయ స్థాయిలోసిగ్నలింగ్ సమస్య రావడం వల్ల ఈ తరహా ఇబ్బందులు ఎదురవుతాయని వారంటున్నారు. కనెక్షన్లకు తగినంతగా నెట్ వర్క్‌ను విస్తరించక పోవడం, కొత్త టవర్లను ఏర్పాటు చేయకపోవడం కూడా ఇందుకు ఒక కారణంగా నిపుణులు చెబుతున్నారు. కాగా కాల్ డ్రాప్స్‌తో సర్కారీ అధికారులు కూడా ఇబ్బందులు పడడం గమనార్హం.

## జాబిలి కక్ష్యలోకి

>> రైజింగ్ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలు శనివారం సాయంత్రం వరకు దాన్ని సక్రమమైన మార్గంలోనే మళ్లించారు. ఈ నెల 1న తెల్లవారుజామున భూమి చుట్టూ ప్రదక్షణలు పూర్తి చేసుకొని చంద్రుని వైపు మళ్లిన చంద్రయాన్-3 మూడు లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించింది. ట్రాన్స్ లూనార్ ఇంజక్షన్ (టిఎల్ఐ) అనే ప్రక్రియ ద్వారా చంద్రయాన్-3ని జాబిలికి చేరుకునే మార్గం (లూనార్ ట్రాన్స్ ఫర్ ప్రాజెక్టరీ) లోకి ఐదురోజుల క్రితం ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి అది జాబిలి దిశగా పయనించి శనివారం సాయంత్రానికి శాస్త్రవేత్తల నమ్మకానికి అనుగుణంగా చంద్రుని కక్ష్యలో చేరింది. లూనార్ ఆర్బిట్ ఇంజక్షన్ (ఎల్ఓఐ) అనే ప్రక్రియతో ఇస్రో చంద్రయాన్-3ని జాబిలి కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. చంద్రయాన్-3 ఇక జాబిలి దక్షిణ ధ్రువంపైకి దిగి పరిశోధనలు చేయడమే మిగిలింది. ప్రస్తుతం చంద్ర కక్ష్యలో చేరిన చంద్రయాన్-3 చంద్రునికి దూరం నుంచి ప్రదక్షణలు ప్రారంభించి క్రమేణా దగ్గరగా ప్రదక్షణలు చేసి స్థాయికి చేరుతుంది. ఈ నెల 17న చంద్రునికి అత్యంత సమీప కక్ష్యలో అంటే కేవలం 100 కిలోమీటర్ల సర్కిల్‌లో పరిభ్రమిస్తుంది. అనంతరం ఈ నెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయితే అమెరికా, రష్యా, చైనాల తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగవ దేశంగా భారత్ అవతరిస్తుంది.

## 24 మంది జడ్జిల బదలీ

>> న్యాయశాఖకు సిఫారసులు పంపించింది. కొల్లీజియం ప్రతిపాదిత అంశాల్లో ఒకటిగా న్యాయమూర్తుల బదలీ అంశంకూడా ఉంది. బదలీకి సంబంధించినలేఖలు కూడా న్యాయమూర్తులకు ఇప్పటికే పంపించారని తెలుస్తోంది. బదలీ అంశాన్ని ఏ న్యాయమూర్తి అయినా పునః పరిశీలించాలనికోరితే తుదినిర్ణయం కొల్లీజియందే ఉంటుంది. సిజెఐ ప్రతిపాదించిన బదలీ పత్రాలను సంబంధిత కేంద్ర మంత్రిప్రధాన మంత్రికి సమర్పిస్తారు. ప్రధాని ఆయా ప్రతిపాదనలను రాష్ట్రపతికి అందచేస్తారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:05/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 516479
2nd Prize Rs.7000/- 11842
3rd Prize Rs.3500/-
05549 06295 23241 28274 40883
51059 52758 56326 74250 90617
4th Prize Rs.200/-
0701 1496 1614 2447 3352 3636 5602
6407 7520 9516
5th Prize Rs.100/-
1419 1590 1749 2620 3816 5783 7766
9189 9230 9458
6th Prize Rs.50/-
0345 1701 2850 4201 6089 7711 9193
0395 1751 2878 4229 6106 7735 9217
0663 1762 2905 4347 6316 8024 9414
0758 1840 2976 4353 6396 8077 9490
0774 1959 2998 4401 6460 8129 9491
0834 2018 3078 4518 6496 8201 9545
1267 2172 3415 4587 6497 8292 9560
1358 2446 3626 4682 6580 8348 9773
1452 2583 3693 5006 6706 8516 9810
1480 2648 3720 5094 6751 8705 9991
1529 2677 3741 5278 6773 8865
1565 2720 3993 5385 7111 8942
1578 2739 4076 5466 7293 8974
1606 2795 4079 5561 7411 9007
1659 2822 4128 5857 7542 9106

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 391991
2nd Prize Rs.7000/- 40364
3rd Prize Rs.3500/-
16849 19873 32364 45536 57367
60358 67643 80400 90404 90493
4th Prize Rs.200/-
1598 2187 2595 2761 3909 6637 6977
7175 7666 7793
5th Prize Rs.100/-
0819 1146 2417 2480 4793 7342 7360
7839 8813 8975
6th Prize Rs.50/-
0092 1228 3531 5149 6404 7966 9225
0162 1419 3612 5163 6503 7993 9232
0352 2072 3633 5210 6518 8023 9440
0361 2108 3646 5342 6554 8253 9506
0474 2190 4031 5430 7007 8282 9624
0519 2492 4490 5538 7064 8314 9635
0716 2602 4783 5598 7125 8348 9691
0757 2787 4784 5818 7191 8401 9774
0824 2823 4807 5895 7199 8505 9779
0890 3101 4832 5908 7379 8796 9918
0980 3133 4891 5927 7472 8829
1085 3225 4902 6041 7520 8899
1109 3360 4987 6124 7683 8978
1122 3411 5099 6182 7706 9057
1213 3472 5120 6372 7958 9146

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:05/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 437576
2nd Prize Rs.7000/- 17199
3rd Prize Rs.3500/-
00232 31908 35581 40055 61207
65397 68402 70299 77855 86520
4th Prize Rs.200/-
3076 3173 3646 5812 6062 6626 7627
8463 9395 9812
5th Prize Rs.100/-
0771 0926 1178 2437 2891 3139 7531
7666 8180 8398
6th Prize Rs.50/-
0093 1720 3430 4339 5853 7643 9236
0110 1733 3438 4452 5904 7656 9262
0198 1883 3546 4702 6145 7710 9275
0264 1994 3553 4743 6205 7768 9324
0274 2017 3605 4767 6215 7912 9394
0474 2064 3717 4806 6244 8077 9410
0595 2465 3750 4837 6317 8110 9413
0606 2529 3816 4917 6632 8164 9455
0692 2621 3949 5374 7153 8192 9547
0910 2764 3969 5562 7427 8446 9628
0914 2858 4146 5588 7434 8578
0961 2888 4193 5720 7521 9058
1200 2909 4200 5764 7523 9064
1496 3036 4245 5813 7566 9095
1706 3352 4282 5840 7641 9101

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 947382
2nd Prize Rs.7000/- 44219
3rd Prize Rs.3500/-
02926 10888 29871 32842 36238
56960 73409 75713 78598 80000
4th Prize Rs.200/-
0194 0967 1279 1683 2050 2543 3061
3398 5995 7429
5th Prize Rs.100/-
0682 1766 2669 3894 4462 5001 5670
7145 8362 8534
6th Prize Rs.50/-
0118 1391 3600 5164 6284 7724 8737
0477 1543 3745 5322 6352 7733 8803
0579 1700 3794 5549 6371 7783 8839
0695 1712 4030 5554 6555 7854 9179
0745 2005 4084 5648 6595 7858 9595
0784 2009 4323 5813 6672 7868 9598
0821 2139 4600 5860 6810 7919 9609
0852 2438 4615 5891 7003 7939 9746
0928 2439 4653 5909 7014 8142 9839
0959 2552 4779 6007 7242 8207 9879
0988 2823 4925 6017 7302 8209
1057 3078 4928 6107 7337 8356
1198 3115 5047 6109 7368 8372
1232 3209 5065 6241 7369 8566
1259 3281 5126 6258 7647 8692

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:05/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 796458
2nd Prize Rs.7000/- 28013
3rd Prize Rs.3500/-
08014 18448 25314 25800 51694
56217 88356 90561 91766 93580
4th Prize Rs.200/-
2690 3201 3346 3879 4405 5098 5774
6945 7453 7511
5th Prize Rs.100/-
1178 2590 2635 4190 4780 5581 5878
5962 6592 7502
6th Prize Rs.50/-
0020 1525 3302 5523 6826 7697 9392
0021 1571 3434 5576 7018 7860 9425
0216 1759 3593 5625 7033 7862 9440
0304 1786 3817 5641 7063 8001 9471
0335 1822 3865 5690 7090 8249 9633
0357 1877 4064 5796 7128 8299 9648
0360 1945 4090 5917 7144 8338 9682
0483 2234 4121 6106 7170 8536 9778
0491 2591 4346 6265 7172 8626 9861
0709 2629 4490 6412 7304 8637 9906
0819 2733 4885 6433 7311 8710
1002 2776 4939 6541 7317 8733
1074 2960 4998 6564 7355 8925
1100 3265 5023 6641 7529 9062
1469 3294 5399 6684 7539 9165

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 598274
2nd Prize Rs.7000/- 68824
3rd Prize Rs.3500/-
09305 47367 61310 69642 73582
73778 74840 78256 84157 86259
4th Prize Rs.200/-
0179 0236 1721 2873 4783 5378 6148
8396 8686 9689
5th Prize Rs.100/-
0588 2836 3255 4440 5105 5703 6620
7656 7941 9411
6th Prize Rs.50/-
0048 1519 2484 3858 5218 7172 8404
0134 1588 2637 3879 5430 7461 8502
0253 1591 2690 3988 5469 7497 8708
0421 1633 2759 4060 5614 7536 8727
0734 1708 2799 4151 5784 7578 9097
0750 1717 2939 4294 5853 7617 9202
0767 1877 2997 4335 5958 7692 9214
0787 1878 3271 4408 6064 7813 9249
0879 1970 3282 4464 6241 7816 9668
0914 2066 3486 4585 6349 7844 9884
0939 2086 3506 4688 6584 7932
1044 2139 3545 4844 6646 7979
1085 2203 3546 5015 6712 8048
1115 2266 3556 5024 6956 8170
1392 2336 3658 5080 6997 8308

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:05/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 468612
2nd Prize Rs.7000/- 67463
3rd Prize Rs.3500/-
07438 14968 21080 23596 40606
66511 82791 83499 86202 94776
4th Prize Rs.200/-
1221 1424 3687 6195 6479 6807 9044
9176 9393 9410
5th Prize Rs.100/-
2017 2089 2327 2805 4262 5993 8282
9161 9554 9958
6th Prize Rs.50/-
0054 1529 3307 4324 5348 7684 9020
0169 1541 3325 4393 5912 7768 9357
0209 1782 3341 4429 5943 7836 9376
0270 2037 3614 4436 6286 7862 9507
0342 2119 3643 4473 6868 7921 9542
0403 2158 3730 4542 6877 7975 9644
0420 2225 3745 4665 7118 8037 9726
0423 2406 3766 4669 7250 8299 9743
0485 2555 3873 4704 7272 8459 9798
0498 2607 3926 4738 7344 8535 9944
0517 2760 4036 4750 7458 8651
0531 2807 4182 4761 7515 8669
0976 3041 4248 5022 7544 8887
1037 3200 4255 5025 7596 9003
1088 3263 4304 5055 7631 9007

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 546562
2nd Prize Rs.7000/- 47079
3rd Prize Rs.3500/-
12675 13591 17951 26245 26630
31311 50461 57578 60934 63032
4th Prize Rs.200/-
0620 2174 2246 4374 7275 7584 7640
8931 9138 9323
5th Prize Rs.100/-
0629 0757 1435 1874 5265 6216 6376
8197 8331 9141
6th Prize Rs.50/-
0024 0897 1659 2951 4956 6726 8392
0082 0898 1765 3081 5111 6749 9273
0244 0904 1905 3349 5129 6762 9286
0313 0997 2050 3380 5425 6848 9305
0390 1033 2083 3597 5449 7238 9472
0527 1163 2191 3739 5533 7478 9732
0612 1178 2247 3760 5604 7554 9767
0623 1310 2401 3778 5877 7669 9829
0643 1323 2426 3798 6029 7753 9935
0646 1415 2504 3853 6039 7856 9990
0676 1424 2562 3883 6071 8088
0765 1485 2693 3958 6522 8229
0775 1521 2776 4425 6574 8280
0862 1529 2888 4511 6694 8311
0892 1584 2904 4825 6721 8357

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:05/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 126730
2nd Prize Rs.7000/- 24112
3rd Prize Rs.3500/-
09547 11485 23085 29408 52008
53895 54850 61790 63118 98949
4th Prize Rs.200/-
0347 1129 1573 2971 3538 4905 4913
4998 5077 6208
5th Prize Rs.100/-
0945 3169 3623 5619 6856 7173 7202
7504 7571 7667
6th Prize Rs.50/-
0101 1134 2238 3363 5356 6389 8677
0142 1146 2319 3622 5533 6594 8744
0209 1331 2348 3701 5560 6848 8745
0226 1349 2544 3773 5595 7195 8752
0412 1424 2612 3878 5676 7234 9169
0421 1475 2620 3998 5788 7494 9501
0474 1508 2635 4161 5853 7715 9517
0550 1514 2705 4207 5901 7766 9692
0569 1555 2886 4390 6041 7778 9873
0575 1710 2911 4408 6042 7858 9988
0615 1764 2935 4799 6131 8064
0674 1828 3121 4906 6136 8068
0781 1875 3124 4924 6225 8101
0823 2047 3184 5057 6293 8474
0841 2054 3362 5349 6354 8620

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 937331
2nd Prize Rs.7000/- 68483
3rd Prize Rs.3500/-
09244 13618 19300 23796 58770
60164 60561 81574 83146 92517
4th Prize Rs.200/-
1822 4179 4610 4734 5648 6616 7340
8255 8363 9615
5th Prize Rs.100/-
0732 5129 5437 6094 8462 8922 9066
9235 9571 9770
6th Prize Rs.50/-
0128 1711 3331 4301 5460 7608 9197
0147 1820 3366 4364 5640 7796 9207
0165 2137 3437 4433 5647 7892 9290
0383 2280 3725 4481 6058 8243 9315
0497 2369 3735 4556 6158 8298 9316
0504 2488 3766 4605 6301 8352 9343
0694 2613 3821 4618 6543 8357 9659
0846 2620 3877 4644 6602 8371 9795
0894 2621 3897 4838 6620 8499 9840
0923 2742 4007 4879 6817 8547 9922
1004 2751 4058 5142 6835 8586
1107 2941 4198 5160 7065 8755
1183 2962 4228 5166 7128 8918
1567 2969 4255 5221 7250 8955
1662 3202 4298 5268 7280 8969

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:05/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 192817
2nd Prize Rs.7000/- 46216
3rd Prize Rs.3500/-
13292 24636 35722 46932 57808
68242 79818 81334 81535 92434
4th Prize Rs.200/-
0266 0271 0391 0477 2519 2876 4230
7083 7098 8059
5th Prize Rs.100/-
0417 1887 4046 4205 4595 6095 6655
7698 9112 9611
6th Prize Rs.50/-
0022 1512 3017 4068 5587 7522 9086
0095 1564 3075 4177 5612 7553 9149
0138 1758 3299 4200 5635 7617 9359
0245 1896 3303 4292 6238 7969 9659
0333 2017 3367 4293 6348 8133 9774
0368 2133 3424 4332 6382 8144 9787
0373 2157 3462 4463 6644 8309 9800
0682 2306 3631 4906 6699 8549 9821
0798 2328 3679 4980 6707 8583 9847
0954 2537 3742 5065 6740 8654 9936
0955 2615 3927 5164 6852 8786
0966 2680 3938 5384 7124 8827
1062 2758 3970 5452 7258 8933
1095 2818 3983 5461 7316 9016
1340 2935 4047 5562 7474 9045

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 523426
2nd Prize Rs.7000/- 67331
3rd Prize Rs.3500/-
12223 12853 23743 34366 45880
56923 67652 78698 89625 91593
4th Prize Rs.200/-
0375 0444 3273 4631 5749 6629 7573
7675 8771 9629
5th Prize Rs.100/-
0880 1450 3171 5113 5475 5507 6596
7966 8492 8545
6th Prize Rs.50/-
0032 1571 3652 4716 6475 7722 9390
0088 1692 3714 4873 6493 7785 9451
0189 1785 3725 4876 6565 8038 9496
0598 1893 3813 4915 6670 8152 9604
0614 2189 4014 4928 6677 8181 9750
0634 2294 4018 5251 6735 8216 9764
0688 2313 4064 5317 6746 8277 9832
0697 2438 4090 5658 6820 8390 9887
0813 2448 4133 5690 6852 8414 9926
0860 2655 4164 5878 6857 8415 9988
1171 2709 4377 5905 6934 8879
1235 3064 4382 6142 7176 9109
1344 3290 4385 6225 7267 9161
1529 3388 4434 6231 7431 9278
1542 3494 4539 6431 7471 9294

# నాలుగు 'తిరస్కృతి' బిల్లులను మళ్లీ ఆమోదించిన మండలి

## ● రాష్ట్రంలో ఐదంచెల ఆరోగ్య వ్యవస్థ : ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఐదంచెల ఆరోగ్య వ్యవస్థను రూపొందించడానికి తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ బిల్లు-2022ను తీసుకొచ్చామని, అయితే గవర్నర్‌చే తిరస్కరించబడిన ఈ బిల్లు పునః పరిశీలన చేయాలని కోరుతూ శాసమండలిలో మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన తీర్మానానికి పెద్దలసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేసుకున్న మెడికల్ కళాశాలలో నాణ్యత కలిగిన బోధన సిబ్బంది సేవలు ఉపయోగించడానికి ప్రొఫెసర్, ఆసుపత్రి సూపరింటెండెంట్, డిఎంఇ, డిసిహెచ్‌ఓ, పరిపాలన అధికారుల పదవీ విరమణ వయస్సు 65 యేళ్లకు పెంచుతూ గతంలో రాష్ట్ర చట్టసభలు తీర్మానంచేసి గవర్నర్‌కు నివేదించాయని ఆయన గర్తుచేశారు. గవర్నర్ ఈ బిల్లు వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం పెరుగుతుందని, రిటైర్డు అయిన ఉద్యోగులకు జీతాలు ఇచ్చి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారనే



ఆలోచనతో ఈ బిల్లును వెనక్కి పంపారని, ఐతే ఎవరూ రిటైరు కాలేదని కేవలం పదవీవిరమణ సంవత్సరాలు మాత్రమే పొడిగిస్తున్నామని ఆయన తెలిపారు.

తెలంగాణలో మొదటి అంచెలో బస్తీ, పల్లె దవఖానాలు, రెండో అంచెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మూడో అంచెలో వైద్య విధాన పరిషత్ ఆసు పత్రులు, నాల్గో అంచెలో వైద్యకళాశాలు, నిమ్స్, టిమ్స్, వరంగల్‌లో నిర్మించే 2000వేల పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉంటాయని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వైద్యవిధాన పరిషత్ డాక్టర్లను ప్రభుత్వ పరిధిలోకి తీసుకొని రావాలని కోరగా టిడిపి ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సూచనల మేరకు అసెంబ్లీలో తీర్మానంతో చేశారని మంత్రిమండలికి నివేదించి నిర్ణయం తీసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు.

మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన మునిసిపల్ చట్టసవరణ బిల్లు, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు, పిఆర్ మంత్రి దయాకర్‌రావు ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ బిల్లు సభ ఆమోదించి తిరిగి గవర్నర్‌కు పంపి ది. స్థానిక సంస్థలలో ఏ ఒక్క ఖాళీ వున్న మునిసిపల్ చైర్మన్, మండల పరిషత్ అధ్యక్షుడి ఎన్నికలు జరగడానికి ఆటంకం కలుగుతుందని, దీనిపై కూడా చట్టసవరణ చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరగా దయాకర్‌రావు స్పందిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సూచనలు చేస్తామని తెలిపారు. జీవన్‌రెడ్డి మహిళా యూనివర్సిటీకి వంద కోట్లు కేటాయించారా అని ప్రశ్నించారు.

ప్రైవేట్ యూనివర్సిటీలో సామాజిక రిజర్వేషన్లు స్థానిక అభ్యర్థులకు అధిక అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎవిఎన్‌రెడ్డి పాలమూరు యూనివర్సిటీ సమస్యలు ప్రస్తా వించగా మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి తిరస్కరించారు.



రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు గోవిందరావు బీమా సొమ్ము కింద రూ. 30 లక్షల చెక్కును ఆయన భార్య ఉమాదేవికి అందజేస్తున్న డిజిపి అంజనీకుమార్

# హోంగార్డు కుటుంబానికి రూ.30 లక్షల చెక్కు అందజేత

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** గత మే నెల నాలుగవ తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు గోవిందరావుకు బీమా సొమ్ము కింద వచ్చిన 30 లక్షల రూపాయల చెక్కును ఆయన భార్య ఉమాదేవికి డిజిపి అంజనీ కుమార్ శనివారం అందజేశారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో డిజిపి మొదట హోం గార్డు గోవిందరావు భార్య ఉమాదేవి, వారి పిల్లలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు బీమా పథకంలో భాగంగా అందిన 30 లక్షల రూపాయల బీమా సొమ్ము తాలూకు డబ్బులను ఉమాదేవికి డిజిపి అంజనీ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సంక్షేమ విభాగం అద నపు డిజి అభిలాష్ భిస్త్, హోంగార్డు విభాగం డిఐజి అంబర్ కిశోర్ ఝా, హెచ్‌డిఎఫ్‌సి అధికారులు తరుణ్ చౌదరి, జోస్ స్టీపెన్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

# ప్రభుత్వానికి ఆ రెండే ఆదాయ మార్గాలుగా కనిపిస్తున్నాయి!

### కాంగ్రెస్ ఎమెల్సీ జీవన్‌రెడ్డి




**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయ మార్గాలు రెండే కనిపిస్తున్నాయని.. అవి ఒకటి ప్రభుత్వ భూములు అమ్మకం.. రెండు మద్యం వ్యాపారం అంటూ కాంగ్రేస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శనివారం అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఐటి ఎగుమతుల్లో తెలంగాణ వాటా 44శాతం అని చెబుతున్నారని ..కానీ తెలంగాణ ఉద్యోగుల వాటా ఎంత అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పాలకులు మారారు తప్ప..ప్రజల జీవన స్థితిగతుల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటు చేస్తే స్థానికులకు అవకాశాలు కల్పిస్తున్నారని ..తెలంగాణలో మాత్రం అలాంటి పరిస్థితి లేదని జీవన్‌రెడ్డి మండిపడ్డారు.

**ఆర్టీసి ఉద్యోగులకు రెండు పిఆర్సీలు బకాయి**

**బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వం విలీనం చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని బిజెపి ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. ఈమేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఆర్టీసిని బ్రహ్మదేవుడు కూడా కాపాడలేరని గతంలో సిఎం కెసిఆరే వ్యాఖ్యానించారన్నారు. ఆర్టీసి విలీనం బిజెపికి ఇష్టం లేదని ప్రచారం జరుగుతుందని అందులో వాస్తవం లేదన్నారు. కావాలనే గవర్నర్‌పై విమర్శలు చేస్తున్నారని చెప్పారు. ఆర్టీసి ఉద్యోగులను బలవంతంగా రాజ్‌భవన్‌కు పంపి వారిని తప్పుదోవ పట్టిస్తున్నా రన్నారు. అయితే ఆర్టీసి కార్మికులు ఎంతో చైతన్యవంతులని ..వారిన ఎవరు తప్పుదోవపట్టిస్తున్నారో వారికి తెలుసునని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకు పీఆర్సీలు బకాయి ఉందని ఈసందర్భంగా ఈటెల గుర్తుచేశారు.

## ద మ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులకు

# నేడు ప్రధాని మోడీ శంకుస్థాపనలు

### జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్

**హైదరాబాద్ (మెట్టుగూడ), ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దక్షిణ మధ్యరైల్వే పరిధిలోని 50 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులకు ఆదివారం (6న) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపనలు చేయనున్నారని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన వివిధ విభాగాల అధికా రులతో కలిసి సికింద్రాబాద్ రైల్ నిలయంలో వివరాలను వెల్లడించారు. జిఎం అరుణ్‌కుమార్‌జైన్ మాట్లాడుతూ ఆయా రైల్వే స్టేషన్లను ప్రపంచ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందన్నారు. అందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 508 స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపనలు చేయనున్నట్లు చెప్పారు. ఇందులో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 50 స్టేషన్లు 4 రాష్ట్రాల్లో విస్తరించిందన్నారు. ఈ పథకంలో భాగంగా మొదటి దశలో తెలంగాణలో 21 స్టేషన్లు, ఎపిలో 15 స్టేషన్లు, మహారాష్ట్రలో 13, కర్ణాటకలో 1 స్టేషన్‌కు సుమారు రూ.2.079.29 కోట్ల వ్యయంతో రైల్వే మంత్రిత్వ శాఖ రూపొం దించిన ఎబిఎస్ఎస్ విధానంలో భాగంగా రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో అభివృద్ధి పనులకు ప్రభుత్వం స్వీకారం చుట్టనుం దన్నారు. స్టేషన్లలో సాఫీగా యాక్సెస్, మెరుగైన లైటింగ్, ఎస్కలేటర్ల ఏర్పాటు, పార్కింగ్ సౌకర్యంతోపాటు వివిద రకాలుగా స్టేషన్లను ఆధునికరించబోతున్నట్లు జిఎం అరుణ్‌కుమార్ వెల్లడించారు.

**జరుగనున్న అభివృద్ధి పనులు..**

స్టేషన్లను సిటీ సెంటర్స్‌గా అభివృద్ధి, నగరం రెండు వైపుల ఏకీకరణ, స్టేషన్ భవనాల అభివృద్ధి, ఇంటర్ మోడల్ ఇంటిగ్రేషన్, ప్రయాణికుల మార్గదర్శకత్వం కోసం ఏకరీతి, సంకేతాలు మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి ల్యాండ్ స్కేపింగ్, స్థానిక కళలు సంస్కృతి వంటి అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపనలు చేయనున్నట్లు జిఎం వెల్లడించారు.




అధికారులతో కలిసి వివరాలను వెల్లడిస్తున్న జిఎం అరుణ్‌కుమార్ జైన్

# కేంద్ర నిధులు పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వం

## ● బిజెపి సభ్యుడు రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆరోపించారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను కూడా పంచాయితీలకు విడుదల చేయడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. శాసనసభలో పట్టణ, పల్లె ప్రగతిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పంచాయితీల్లో పనులు చేసి ఏడాది కాలం అవుతున్నా బిల్లులు రాక సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని పలు పంచాయితీలకు జనవరి నెల నుండి నిధులు రావడం లేదని చెప్పారు. అప్పులు చేసి పంచాయితీల్లో పనులు చేస్తే వాటి తాలూకా బిల్లులు చెల్లించకపోవడంతో పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల్లో కూరుకుపోయి ఆర్థిక సమస్యలతో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, అది వాస్తవం కానప్పుడు వాటిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కొన్ని పంచాయితీలకు నెలకు 20 వేల రూపాయలు చొప్పున కూడా ఆదాయం రాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సర్పంచ్‌లు సొంత సొమ్మును ఖర్చు చేస్తున్నారని వెల్లడించారు. కాగా ఏకగ్రీవ పంచాయితీలకు ప్రోత్సాహకాలు ప్రకటించిన ప్రభుత్వం వాటిని ఇప్పటికీ ఇవ్వకపోవడం సరికాదన్నారు. వాటిని విడుదల చేసి పంచాయితీలను ఆర్థిక సమస్యల నుండి ఆదుకోవాలని సూచించారు. మరోపక్క గ్రామ పంచాయితీల్లో మల్టీ పర్పస్ వర్కర్లు సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే వారికి సంబంధించి విడుదల చేసిన జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణ ప్రగతిలో భాగంగా కొత్తగా ఏర్పడిన మున్సిపాల్టిలలో కొత్త పోస్టులు లేక సిబ్బంది తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. అంతేకాకుండా తగినంత సిబ్బంది లేకపోవడంతో పర్యవేక్షణ కరువై పనుల్లో నాణ్యత లోపం ఏర్పడుతోందిని వెల్లడించారు. తక్షణం కొత్తగా పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



# ప్రమాదంలో పడిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

### హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆహ్వానసంఘం అధ్యక్షుడు జి.విద్యాసాగర్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేలా పరిస్థితులు మారిపోతున్నాయని, న్యాయవాదులు మరింత పట్టుదలతో కృషి చేయాలని కోరారు. జాతీయస్థాయిలో నిర్వహించతలపెట్టిన సెమినార్‌లో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయరంగ ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొంటారని, ఈ సెమినార్‌లో పెద్దసంఖ్యలో న్యాయవాదులు, వివిధ రంగాలకు చెందిన ప్రజలను పాల్గొనేలా చేసి రాజ్యాంగ రక్షణకు పూనుకోవాలని సూచించారు. అక్టో బరు ఒకటిన నిర్వ హించే జాతీయ సెమి నార్ నిర్వహణ కోసం ఏర్పా టు చేసిన ఆహ్వాన సంఘం చీఫ్ ప్యాట్రన్‌లుగా అడ్వకేట్ జనరల్ బిఎస్.ప్రసాద్, అధ్యక్షులుగా కె.పార్థసారథి, కోశాధికారిగా వేణుగోపాల్‌తో పాటు పూర్వ కేంద్ర సమాచార కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్, బార్‌కౌన్సిల్ అధ్య క్షుడు ఎ.నరసింహారెడ్డి, సభ్యులు కొల్లి సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది ఎ.సత్య ప్రసాద్, ప్యాట్రన్‌లుగా పల్లె నాగేశ్వరరావు, గంగుల గోవర్దన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఒక సావనీర్‌ను ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ ప్రతినిధులు రామచంద్రారెడ్డి, నాగారం అంజయ్య, బీసీ.ఆజాద్, శైలజ, జలసుత్రం ప్రసాద్, శివరామకృష్ణ, గణేష్‌లతోపాటు, హైకోర్టు న్యాయవాదులు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్

# భారత్‌తో చర్చలకు పాక్ సిద్ధమే!

### మెత్తబడిన పాకిస్థాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ భారత్‌పైప్రతిసారీ అంతర్జాతీయ వంఏదికలపై అక్కసు వెళ్లగక్కేపాకిస్థాన్ మెత్తబడింది. దేశంలో రాజకీయ అస్థిరత సైన్యంతో ఆధిపత్యపోరుపెరిగిపోతున్న నిత్యావసరాల ధరలు, వరదలతో భారీగా ఆస్తినష్టం, ప్రాణనష్టం,పంటనష్టం వంటివి చవిచూసింది. పాక్ విదేశీ మారకనిల్వలు ఎప్పుడూలేని స్థాయిలోపాతాళానికి పడిపోయాయి. ఈ నేపథ్యంలోనే భారత్‌తో శతృత్వం వద్దని భావిస్తోంది. అందులో భాగంగానే భారత్‌తో చర్చలకు సిద్ధమేనని ఆదేశప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. దీనిపై భారత్‌కూడా స్పందించింది. పాకిస్థాన్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్‌చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగప్రతినిధి అరిందమ్ బాగ్చి స్పందించారు. పాక్‌తో భారత్ పొరుగుదేశాలతో ఉండే సంబంధాలు కోరుతున్నదని, ఉగ్రవాదరహిత వాతావరణం ఉండాలనిపాక్‌కు సూచించారు.



ఓవైపు ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొలుపుతూనే మరోవైపు భారత్‌తోచర్చలకు సిద్ధం అని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇరుదేశాలమధ్య సఖ్యత ఉన్నపుడే మంచి సంబంధాలునెలకొంటాయని తెలిపారు. భారత్‌పాక్ దేశాల సంబంధాలపరంగా పాక్ ప్రధాని షరీఫ్‌చేసిన వ్యాఖ్యలు మంచి పరిణామమేనని ఆయన అన్నారు. ఈనెల రెండున ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ మినరల్స్ సదస్సు ప్రారంభ కార్యక్రమంలోప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడారు. భారత్‌తో చర్చల గురించి స్పందించారు. పొరుగుదేశంతో సహా అందరితో చర్చలు నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. యుద్ధమనేది ఎప్పటికీ పరిష్కారం కాదని భారత్‌ను ఉద్దేశిస్తూ పాక్ పిఎం షెహబాజ్‌షరీఫ్ వ్యాఖ్యానించారు.

# భువనగిరిలో మానవత్వం మంటకలిసిన వేళ..

### చెట్ల పొదల్లో విసిరేసిన ఆడశిశువుపై కుక్కల దాడి

### మృతశిశువుకు పోస్ట్‌మార్టం.. కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆసుపత్రులపై నిఘా

**భువనగిరి, ప్రభాతవార్త:** మొన్న ఏరియా ఆసుపత్రిలోని మార్చురీలో శవాన్ని కొరుక్కతిన్న పందికొక్కులు, ఎలుకలు, సంఘటన మరువక ముందే.. నేడు చెట్ల పొదల్లో విసిరివేసిన అప్పుడే పుట్టిన నవజాత శిశువును కుక్కలు పీక్క తింటూ రక్తపు మరకలతో సంచరిస్తున్న ఘటన



యాదాద్రి జిల్లా భువనగిరిలో జరిగింది. ఈ ఘటన జిల్లాలో సంచలనమైంది. జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణ ఏరియా ఆసుపత్రి సమీపంలోని తాతానగర్ రోడ్డు దగ్గరలోని బాబు జగ్జీవన్‌రామ్ భవనం పరిసరాల్లోని చెట్ల మధ్య అప్పుడే పుట్టిన నవజాత ఆడ శిశువును విసిరి వేశారు. ఆ పసికందును కుక్కలు పీక్కు తింటూ వాటి మూతులకు రక్తం కారుతుండగా తిరుగుతున్నాయి. జగ్జీవన్‌రామ్ భవనంలో సమావేశమైన బిఎస్పీ కార్యకర్తలు ఆ దారుణ దృశ్యం చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ సుధీర్‌కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు, ఏరియా ఆసు పత్రి నర్సులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన శిశువును ఏరి యా ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. శిశువు మృతికి కారణం ఎవరు అనేది దర్యాప్తు చేస్తా మని సిఐ తెలిపారు. సంఘటన జరిగిన ప్రాంతం నలువైపులా ఆసుపత్రులు ఉన్నందున అక్కడ ప్రసవించిన వారు ఎవరైనా ఆడశిశువు అని చెట్ల పొద లలో విసిరివేశారా లేక మరెక్కడైన డెలివరీ అయితే ఇక్కడకు వచ్చి ఈ ప్రాంతంలో పసికందును కుక్కల పాలుచేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మత్స్యశాఖ ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** మత్స్యశాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఫిషరీస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఫిషర్మెన్, ఫిష్‌ఫార్మర్స్‌కు ఉపయోగపడే విధంగా క్రింది స్థాయిలో విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. తెలంగాణ ఫిషరీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రమేష్ మాట్లాడుతూ 2017లో మెరిట్ ఆధారంగా మత్స్యశాఖలో ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్, ఫిషరీస్ ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ఫిర్మెన్‌లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో 189 మంది నియమించబడ్డామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేపల పంపిణీ, రొయ్య పిల్లల పంపిణీ, సమీకృత మత్స్య అభివృద్ధి పథకము (ఐఎఫ్‌డిఎస్) వంటి అనేక సంక్షేమ పథకాలను మత్స్యకారులకు అందచేయటంలో, చేపలు, రొయ్యల ఉత్పత్తిని పెంచటంలో, మన మత్స్య సంసదను ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు ఎగుమతి చేయటంలో కీలక పాత్ర పోషిస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి, క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యశాఖ కమీషనర్‌కు కూడా పలుమార్లు వినతిపత్రాలు అందచేశామని, అయినా ప్రభుత్వం నుండి స్పందన లేనందున నిరసన చేపట్టామని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు డి.జి.నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు మెట్టు సాయికుమార్, రైతు సంఘం అధ్యక్షురాలు పశ్యపద్మ, ఫిషర్‌మెన్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గోరెంకల నరసింహ, ఓయూ జేఏసీ నాయకులు దత్తాత్రేయ, అసోసియేషన్ నాయకులు ఎన్.కిరణ్, బి.ఏసుదాస్, కే.శ్రీకాంత్, సతీష్, మదన్‌మోహన్‌రెడ్డి, భవ్యశ్రీ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
1. Lr.No. E1/TPQC/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 05.08.2023
2. పనుల సంఖ్య: (1) పని: బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్‌లో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు నాణ్యతా పరీక్ష నివేదికలు జారీ చేయుట మరియు వివిధ పనుల తనిఖీ నిమిత్తం థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ నియామకం. 3. బిడ్ దాఖలు ప్రారంభ తేది: 07.08.2023 సా.4.00గం.వద్ద. 4. బిడ్ దాఖలుకు చివరి తేది: 13.08.2023 సా.4.00గం. వరకు. 5. బిడ్ తెరచుట : 13.08.2023 సా.4.30గం. వద్ద. 6. తదుపరి వివరాలకు 7337557261 సంప్రదించండి.
సం/-. కమిషనర్, బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్.
DIPR.No.5058-PP/CL/Advt/1/2023-24 తేది: 05.08.2023

# టి.నాబ్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు



టి.నాబ్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టినాబ్)కు ఇద్దరు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు పట్టుబడ్డారు. పట్టుబడ్డ స్మగ్లర్లు ఎపిలోని అరకు లోయ నుంచి మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు కారులో గంజాయి తరలిస్తుండడం గమనార్హం. ఈ సందర్భంగా వీరి వద్ద

## ● అరకు టు ఔరంగాబాద్ లాంగ్ జర్నీ

నుంచి 22 కిలోల గంజాయితో పాటు ఒక కారు, రెండు సెలఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ ఎస్‌పి సునీతా రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించారు.

బిహార్‌కు చెందిన జలాలుద్దీన్ సిద్ధిఖీ అలియాస్ అహ్మద్ హుసేన్ సిద్ధిఖీ (45) చాలా కాలం క్రితం బతుకు దెరువుకోసం మహారాష్ట్రలోని ఔరంగాబాద్ పండర్‌పూర్‌కు వలసవచ్చాడు. అక్కడ ఓ కంపెనీలో నెలకు 15 వేల రూపాయల వేతనంపై కార్మికుడిగా పనిచేయసాగాడు. తన సంపాదన అంతంతమాత్రంగానే వుండడంతో ఇతను దారితప్పి ఏదైనా గోల్‌మాల్ పనులు చేయాలని నిర్ణయించుకున్న తరుణంలో అదే ప్రాంతానికి చెందిన నయీం అనే గంజాయి స్మగ్లర్ తారసపడ్డాడు. ఎపిలోని అరకు నుంచి గంజాయి స్మగ్లింగ్ చేస్తే దండిగా లాభాలు ఆర్జించవచ్చని నయీం చెప్పడంతో జలాలుద్దీన్ సిద్ధిఖీ అంగీకరించాడు. అనంతరం నయీం ఇచ్చిన సలహాతో అరకులో ని గంజాయి సరఫరాదారుడితో మాట్లాడి గం జాయిని ఔరంగాబాద్‌కు తరలించేందుకు రెడీ అయ్యాడు. అనంతరం ఇతను ఇందుకోసం ఒక టాటా ఇండికా కారును ఖ రీదు చేశాడు. దీని తరువాత తన సోదరికి మామ అయిన ఔరంగాబాద్‌కు చెందిన జమీల్ అక్తర్ (63)ను తనతో రమ్మని జలాలుద్దీన్ సిద్ధిఖీ కోరాడు. తనతో వస్తే ప్రతీ ట్రిప్‌కు కొంత కమీషన్ ఇస్తానని చెప్పగా అందుకు జమీల్ అక్తర్ అంగీకరించాడు. ఇలా ఇద్దరు కలిసి కారులో ప్రతీనెల రెండుసార్లు ఔరంగాబాద్ నుంచి అరకులోయకు వచ్చి కిలో గంజాయి పది వేల రూపాయలకు కొని, దానిని ఔరంగాబాద్‌లో 20 వేల రూపా యలకు అమ్మేవారు. ప్రతీ ట్రిప్‌లో 20 నుంచి 50 కిలోల గంజాయిని వీరు తరలించే వారు. కాగా జలాలుద్దీన్ సిద్ధిఖీ, జమీల్ అక్తర్‌ల వ్యవహారం గురించి పక్కా సమాచారం అందుకున్న టి.నాబ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ తన బృందంతో శనివా రం ఉదయం శివార్లలోని అబ్దుల్లాపూర్‌మెట్‌లో కాపుకాశారు. ఇదే సమయంలో జలాలుద్దీన్ సిద్ధిఖీ, జమీల్ అక్తర్‌లు 22 కిలోల గంజాయితో రాగా పట్టుకున్నారు. అనం తరం ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయిని, కారును, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ఈ దాడిలో అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు కూడా పాల్గొన్నారు. ప ట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు అప్పగించారు.

డెంగ్యూ ఫీవర్‌పై ప్రజలు అవగాహన కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డెంగ్యూ ఫీవర్ ప్రధానంగా దోమల వలన వస్తుండటంతో.. దోమలు లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. అలాగే దోమలు నిల్వ ఉండే ప్రాంతాలు.. బస్తీల్లో ఫాగింగ్‌ను చేపడుతున్నారు. గ్రామాల్లోనూ ఫాగింగ్ చేయడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా పంచాయతీ రాజ్ శాఖ వారితో వైద్య, ఆరోగ్యశాఖ సమన్వయం తో పనిచేస్తుంది. అలాగేనీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని ప్రచారం చేయడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో దోమ తెరల పంపిణీ కూడా చేపడుతున్నారు. అలాగే డెంగ్యూ ఫీవర్‌పై పరీక్షలను నిర్వహించడంతో పాటు.. ప్రతి గ్రామంలోనూ జ్వర పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలను తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని.. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి.. వెంటనే చికిత్స అందించాలన్నారు. డెంగ్యూపై అవగాహన పెంచుతూ సత్వర చికిత్సను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా చికిత్సకు ఆలస్యం కాకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలు అవసరం ఉన్నచోట వైద్య సిబ్బందికి సెలవులను సైతం రద్దు చేశారు.

# పెరుగుతున్న సీజనల్ వ్యాధులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వరదలు తోడవడంతో సీజనల్ అంటు వ్యాధులు మరింత పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది ఉండే డెంగ్యూ, మలేరియాతో పాటు ఈ సారి కొత్తగా కండ్లకలక కూడా రాష్ట్రంలో తోడైంది. కండ్ల కలక కూడా అంటు వ్యాధి కావడం.. సీజనల్ వ్యాధిగా ఉండటంతో ఇంట్లో ఒకరికి రాగానే.. త్వరగా అందరికీ అంటుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళ్ల కలక కేసులు కలవర పెడుతున్నాయి. రోజు రోజుకు కళ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. హైరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రితోపాటు ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలోనూ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఒక్క సరోజిని ఆసుపత్రిలోనే రోజుకు 70 నుంచి 100 కేసులు నమోదవుతున్నట్లు తెలుస్తోంది. కళ్ల కలక కేసులు తెలంగాణలోనే కాకుండా అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిశాలోనూ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. నెల రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లో 1300కి పైగా కేసులు నమోదైనట్లు తెలిసింది. వర్షాకాలంలో వైరస్‌తో వచ్చే వ్యాధుల సంఖ్య పెరుగుతుంటుంది. అందులో భాగంగా వర్షాకాలంలో వైరస్ ఇన్ఫెక్షన్స్‌లలో కళ్లకలక కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. వర్షాల వల్ల గాలిలో తేమ, చెమ్మ కారణంగా వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం కళ్ల కలకతో హాస్పిటల్‌కి వస్తున్న బాధితుల్లో ఎక్కువ మందికి అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ కారణమని పరీక్షల్లో తేలినట్లు కంటివైద్యులు చెబుతున్నారు. వైరస్ వల్ల వచ్చే ఫోలిక్యులర్ కళ్లకలకతో కంటి చూపునకు ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు. అలాగని నిర్లక్ష్యం చేయకూడదని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో కళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. బయట నుంచి వచ్చాక గోరువెచ్చని నీటితో కళ్లు, ముఖం కడుక్కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన కళ్ల కలక విషయంలో అప్రమత్తత అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు చూపిస్తున్నారు. కళ్ల కలకకు సంబంధించిన లక్షణాల్లో కళ్లు ఎరుపెక్కడం, దురద రావడం, కాంతిని చూడలేకపోవడం.. జ్వరం గొంతునొప్పి తదితర లక్షణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. కళ్ల కలక అంటువ్యాధని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఇంట్లో ఒకరికి వస్తే వెంటనే మిగతా వారికి అంటుకుంటుందని హెచ్చరిస్తున్నారు. దురదగా ఉందని కళ్లను నలపడం సొంత




వైద్యం చేసుకోవడం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన చికిత్సను తీసుకోవాలని కంటి వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు గత కొద్ది రోజులుగా స్థిరంగా ఉండంతోపాటు.. రాష్ట్రంలోనూ ఒకటి, రెండు తప్ప నమోదు కావడం లేదు. కానీ కరోనా కేసులు పెరగకపోయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్, కండ్లకలక కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు.. అన్ని జిల్లాల్లోనూ డెంగ్యూ కేసులు నమోదవడంతోపాటు.. విష జ్వరాలు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న ఔట్ పేషంట్లలో ఎక్కువ కేసులు డెంగ్యూవే ఉంటున్నాయి. ఆ తరువాత వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయి.

ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చేరుతున్న వారిలో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో భారీవర్షాలు కురిసి ఆగిపోయినప్పటికీ రాష్ట్రంలోని ఎక్కువ జిల్లాల్లో ఇప్పటికీ వరద నీరునిలిచి ఉండటంతో వాటిలో పుట్టే దోమల కారణంగా డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే చెప్పాల్సిన అవసరమేలేదు. వీటితోపాటు హైదరాబాద్‌లోని బస్తీల్లోనూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు డెంగ్యూ కేసులు 10వేల నుంచి 12వేలవరకు నమోదవుతున్నట్టు వైద్యశాఖ గణాంకాలద్వారా తెలుస్తోంది. నమోదైన కేసుల్లో డెంగ్యూ చికిత్స అందించాల్సిన కేసులు 40 శాతానికిపైగా ఉంటున్నాయి. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరగడానికి ప్రధాన కారణం గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలే. రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలు, వరదల కారణంగా చాలా చోట్ల నీరునిల్వ ఉంది. నీరు నిల్వ ఉండటంతో ఆ నీటిలో పుట్టేదోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ప్రబలు తుంది. డెంగ్యూ వ్యాధిపగలుకుట్టే దోమల వల్లనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నిల్వఉన్న నీటిలో లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటే డెంగ్యూను నివారించడానికి అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా పరిస్థితుల్లో డెంగ్యూ జ్వరం వస్తే వెంటనే చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేసినా చికిత్సలో అలసత్వం ప్రదర్శించినా డెంగ్యూ ఫీవర్ సీరియస్ అయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగ్యూ లక్షణాల్లో ప్రధానంగా విపరీతమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, కనుగుడ్లలో నొప్పులు ఉంటాయని అలాగే చర్మంపై దద్దుర్లు వస్తుంటాయని వైద్యులు చెబు తున్నారు. డెంగ్యూగా గుర్తించిన వెంటనేచికిత్సను తీసుకోవల్సి ఉంటుంది. డెంగ్యూ ఫీవర్‌కు సాధారణ జ్వరం చికిత్స తీసుకుంటే సరిపోదని వైద్యులంటున్నారు. సాధారణ జ్వరం ఒకటి, రెండు రోజుల్లో తగ్గిపోతుందని.. కానీ డెంగ్యూ ఫీవర్ మాత్రం 3,4 రోజుల తరువాత పెరిగేఅవకాశం ఉంటుందని.. ఇంకా సిరియస్ అయితే బ్లడ్ ప్లేట్‌లెట్స్‌ను ఇవ్వాల్సివస్తుందని డాక్టర్లుచెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌ను వెంటనే గుర్తిం చకపోతే శరీరంలోని ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై ప్రభా వంపడే అవకాశం ఉంటుందని.. ఇంకా ఎక్కువైతే మెదడుపై కూడా ఎఫెక్ట్‌పడే ప్రమాదం ఉంది. ఇది మరీ ఎక్కువైతేమృత్యువాతపడే అవకాశం కూడా ఉంటుందని వైద్యులంటున్నారు. డెంగ్యూ లక్షణాలను గుర్తించడంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నట్టు చెబుతున్నారు. జ్వరం వస్తే సాధారణ జ్వరంగానే ప్రజలు భావిస్తున్నారని డాక్టర్లు అంటున్నారు. జ్వరం లక్షణాలు ఉంటేవారికి రాపిడ్ టెస్ట్ చేస్తే అందులో పాజిటివ్‌వస్తే వారికి డెంగ్యూ చికిత్స అందిస్తున్నారు. ఈ రాపిడ్‌టెస్టు ఇటుప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ అందుబాటులో ఉంది. ఇది కాకుండా సిరాలజీ టెస్టును చేస్తే కరెక్ట్‌గా ఉంటుందని.. కానీ సిరాలజీ టెస్ట్‌ఫలితాలు రావడానికి 24 గంటలు పడుతుందని ఈ సిరాలజీ టెస్ట్ కేవలం ప్రభుత్వఆసుపత్రుల్లోనే ఉంటుంది. సిరాలజీ టెస్ట్ చేయించుకోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఈపరీక్షను ఉచితంగా చేస్తారని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ జ్వరంరావడం ప్రధాన కారణం ఎడిస్ దోమ కాటు. పగటి పూట ఉండే ఏడిస్ దోమ కాటు మూలంగా డెంగ్యూఫీవర్ వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ ఎడిస్ దోమను టైగర్ మస్కీటో అంటారు. టైగర్ మస్కీటో కుట్టడంవలన డెంగ్యూ ఫీవర్‌వస్తుంది. సాధారణంగా ఈ ఎడిస్ దోమలునిల్వ ఉన్ననీటిలో లార్వా పెరగడంతోవృద్ధి చెందుతాయి. డెంగ్యూ ఫీవర్ అనేది ఎక్కువ మంది ఒకే ప్రాంతంలో ఉన్న వారిలో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. ప్రధానంగా హాస్టల్స్‌లో ఉండే వారికి ఈ దోమలు కుట్టడంతో డెంగ్యూ ఫీవర్ వచ్చే అవకాశం ఉంటుంది. ●



# ఆరని మంటలు!

హర్యానా

**ఎ.వి.వి ప్రసాద్**

మణిపూర్‌లో మంటలు ఇంకా చల్లారనే లేదు.. హర్యానాలో అంటుకున్నాయి. గత వారమంతా హర్యానాలోని పలు ప్రాంతాలు అట్టుడుకుతూనే ఉన్నాయి. తొలుత అతి సాధారణమైన సంఘటనగానే మొదలైనా చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. ఖట్టర్ ప్రభుత్వానికి కంటిపై కునుకు రాకుండా చేస్తున్నాయి. ఎక్కడ మొదలైందో, ఎందుకు మొదలైందో తెలియకుండానే పలు ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. గత సోమవారం (31,జులై) నుహ్‌జిల్లాలోని నంద్ గ్రామంలో హఠాత్తుగా అల్లర్లు మొదలయ్యాయి. కొద్ది గంటల్లోనే అవి జిల్లా అంతటా వ్యాపించాయి. మర్నాడు గురుగావ్‌ను తాకాయి. ఆ తర్వాత ఢిల్లీ సరిహద్దుల దాకా వెళ్లాయి. ఈ లోగా ఆరుగురు మరణించారు, కొన్ని వందల మంది గాయపడ్డారు. అక్కడితో ఆగకుండా, దగ్ధకాండ కూడా పెద్ద ఎత్తునే చెలరేగింది. ఇళ్లు బూడిదయ్యాయి. ఆ సెగలు ఇంకా తగులుతూనే ఉన్నాయి. విశ్వహిందూపరిషత్ (విహెచ్‌పి) ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిజ్‌మండల్ జలాభిషేక యాత్ర గురుగావ్ అల్వార్ జాతీయ రహదారి మీదుగా నుహ్‌జిల్లా నంద్ గ్రామానికి చేరుకోగానే ఓ వర్గానికి చెందిన యువకులు అడ్డుకొన్నారట. దానితో ఇరువర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. బజరంగ్‌దళ్‌కు చెందిన మెనూ మనేసర్ అనే కార్యకర్త ఆ సమయంలోనే ఓ విడియో విడుదల చేస్తూ, శోభయాత్రలో అందరూ పాల్గొనాలనీ, ఎవరు ఆపగలరో చూస్తాననీ అంటూ పిలుపు నిచ్చాడట. అతడిని 'గో రక్షక్'గా కూడా అంటారు. అతడు మరో వర్గానికి చెందిన జంటహత్యల కేసులో నిందితుడుగా కూడా ఉన్నాడు. ఆ ఊరేగింపు సందర్భంగా అతడు విడుదల చేసిన ఆ విడియో వల్లనే అల్లర్లు చెలరేగాయని కూడా అందరూ భావిస్తున్నారు. అతడు యాత్రలో పాల్గొన్నాడో లేదో తెలియదుగాని అతడి విడియో మాత్రం పెద్ద ప్రభావాన్నే చూపింది. అల్లర్లు ఢిల్లీ సరిహద్దుల దాకా వ్యాపించే సరికి కేంద్రం వెంటనే 15 కంపెనీల పారామిలటరీ బలగాలను కూడా పంపించింది. అయినా ఫలితం స్వల్పమే. అల్లర్లు వ్యాపిస్తూనే ఉన్నాయి. ఘటనలు పెరుగుతూనే ఉన్నాయి. ఘటన చిన్నదిగానే కనిపించినా, దాని నేపథ్యం మాత్రం పెద్దదే. సాధారణంగా అంత చిన్నకారణానికే ఇంత భారీ ఘర్షణలు జరగాలా? అనే ప్రశ్నకూడా తలెత్తుతుంది. ఆ హింసాకాండ వెనుక పెద్దకుట్రే ఉన్నదని చాలా మంది అనుమానం. కొద్ది కాలం నుండి ఎటువంటి ప్రదర్శనలు, యాత్రలు జరగకుండా నిషేధం విధించినప్పుడు పోలీసు యంత్రాంగం ఈ ఊరేగింపునకు మాత్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో తెలియవలసి ఉంది. పైగా ఊరేగింపులోకత్తులు, కటారాలతో కనిపించారు. కొంత మంది వద్ద నాటుబాంబులు ఉన్నట్లు భోగట్టా. ఈ విషయం ముందుగా పోలీసు యంత్రాంగానికి తెలియదా? లేక కావాలనే అనుమతించిందా? ఇది మరో సందేహం.



దగ్ధకాండ

అధికారంలో ఉన్నదిబిజెపి ప్రభుత్వం గనుక విహెచ్‌పి తలపెట్టిన యాత్రకు తేలికగానే అనుమతి లభిస్తుందని అనుకోవచ్చు. కానీ ఊరేగింపులో పాల్గొన్నవారు 'సాయుధులు' కావలసిన అవ సరం ఏముంది? ఆవుల అక్రమ రవాణా నుహ్, గురుగావ్, తదితర ప్రాంతాల్లో ఎక్కువైనట్లుగా ఇటీవల వార్తలు వస్తున్నాయి. గోవులను అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యాపారులు హత్యకు గురైన సంఘటన నాలుగైదు నెలలక్రితమే జరిగింది. ఆ ఘటన తర్వాత రెండు వర్గాల మధ్య తరచుగా ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. అవి జోరందుకుంటుండగా, విహెచ్‌పి నిర్వ హించిన ఈఊరేగింపు సహజంగానే మరోవర్గాన్ని రెచ్చగొట్టినట్లయింది. మనేసర్ విడియో కూడా మరి కొంత రెచ్చగొట్టింది. అన్నీ కలిపి భారీ ఘర్షణలు వ్యాపించడానికి కారణమయ్యాయి. ఇక్కడ అనుమానించవలసిన విషయం మరొకటి కూడా ఉంది. సాధారణంగా ఎలాంటి ఉద్రిక్తతనైనా ముందే పసిగట్టగలిగిన నిఘా యంత్రాంగం కాని, పోలీసులు కాని నుహ్‌లో జరగబోయే ఘటనలను ఎందుకు తెలుసుకోలేకపోయారు? లేక కావాలనే వదిలేశారా? ఒక ప్రార్థనా మందిరంతో పాటు, పెద్ద సంఖ్యలో దుకాణాలు దగ్ధమయ్యాక ఏమీఎరుగనట్లు పోలీసులు రంగప్రవేశం చేశారు. భివానీలో ఇద్దరు యువకుల మృతికి కారణమైన మనేసర్ ఆయాత్రలో పాల్గొంటాడని ముందు ప్రచారమైంది. అయినా పోలీసులు ప్రత్యేక భద్రత ఏదీ కల్పించలేకపోయారు. అంటే పోలీసు వర్గాల కనుసన్నల్లోనే ఈ యాత్ర జరిగి ఉండవచ్చని కూడా అనుకోవచ్చు. సాఫ్ట్‌వేర్, ఎన్నో బహుళజాతి సంస్థలు కొలువై ఉన్న హర్యానాలో ఇలాంటి అల్లర్లు చెలరేగితే నష్టం భారీగానే ఉంటుంది గనుక, కొన్ని విషయాలు పైకిరాకుండా పోలీసులు ప్రయత్నించారు గాని, ఒక ఇమామ్ కూడా హత్యకు గురయ్యారనే సమాచారం తెలియగానే సరిహద్దులు సైతం కంపించాయి. ఆ ప్రాంతాలలో 144 సెక్షన్ విధించినా ఫలితం లేకపోయింది. దుకాణాల దహనం, లూటీలు పోలీసుల కళ్లముందే జరిగిపోయాయి. నుహ్ సమీపంలోని ఒక ఆలయంలో అనేకమంది యాత్రికులను నిర్బంధించారని హర్యానా హోంమంత్రి అనిల్‌విజ్ చేసిన ఓ ప్రకటన కూడా ఒక వర్గం వారిలో ఉద్రిక్తతలను పెంచింది. ఈ ఉద్రిక్తతలు రకరకాలుగా ఉన్నా, ఒక వర్గం మరో వర్గాన్ని అణచివేయడమే లక్ష్యంగా సాగాయి. ఫరీదాబాద్ రేవారి ప్రాంతాలుకూడా గత రెండు రోజులుగా అట్టుడికిపోతున్నాయి. చివరికి నుహ్‌లో కర్ఫ్యూ కూడా పెట్టవలసి వచ్చింది. ఉద్రిక్తతలు పెరుగుతాయనే సమాచారం ముందుగానే పోలీసు యంత్రాంగానికి తప్పక తెలుస్తుంది. అటువంటప్పుడు ఆ యాత్రలను కొంతకాలం వాయిదావేసి ఉంటే పరిస్థితి ఇంతలా క్షీణించి ఉండేదికాదు. అంతా పోలీసుల చేతుల్లోనే ఉంది. సమస్య మూలాన్ని పక్కనపెడితే, ఏ సమాజమైనా కృశించిపోతుంది. అధికార యంత్రాంగం దానికి తగినట్లుగా వ్యవహరించడం చాలాఅవసరం. ●

# ఐసిస్‌చీఫ్‌గా ఐదో అధినేత!

సిరియా

**గన్ని మోహన్**

ఉగ్రవాద సంస్థల్లో అత్యంతప్రమాదకరమైన సంస్థగాను, అత్యంత క్రూరత్వం నిండిన సంస్థగా ఐసిస్‌కు ప్రపంచదేశాల్లో పేరుంది. ఐక్యరాజ్య సమితి నిషేధిత జాబితాలో ఐసిస్ ఉగ్రవాదసంస్థపేరు ముందుంటుంది. ఇస్లామ్ రాజ్యస్థాపన కోసమే జీహాది పేరిట నిర్వహిస్తున్న మారణహోమంలో ప్రజలు శలభాల్లా నలిగిపోయారు. సిరియాను కేంద్రంగా చేసుకుని కొనసాగిన ఈ సంస్థకు దేశవిదేశాల్లోసైతం సానుభూతిపరులు, మద్దతుదారులు నిండి ఉండటంతో సంస్థ కార్యకలాపాలు యధేచ్ఛగాసాగాయి. సంస్థకు మొట్టమొదటి వ్యవస్థాపకుడుగా అబూబాకర్ బాగ్దాది వచ్చినప్పటినుంచి ఇస్లామ్ వ్యతిరేక సంస్థలు, దేశాలనే లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపారు. ప్రత్యేకించి శ్వేతజాతి ప్రభుత్వాలు పాలకులపైనే దృష్టిపెట్టి పాశ్చాత్య దేశాలవల్లనే తమ సామ్రాజ్యస్థాపనకు గండిపడుతున్నదని చెపుతూ బాగ్దాది ఆనాడు యుద్ధంచేసాడు. చివరకు అమెరికా సేనల చేతిలోనే హతుడయ్యాడు. విచిత్రం ఏమిటంటే 2014నుంచి ఉనికిలోనికి వచ్చిన ఇస్లామిక్‌స్టేట్‌ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐసిస్) స్వల్ప వ్యవధిలోనే అధిపతులను కోల్పోయింది. ఉగ్రవాద కార్యకలాపాలను ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనన్న సంకీర్ణ సేనల శపథంతో ఐసిస్ నిర్మూలన లక్ష్యంగా కొనసాగింది. ఈ సంస్థకు నియమితుడయిన నాలుగో అధిపతి అబూ అల్‌హుసేన్ ఆల్‌హుస్సేని అల్‌ఖురాషి వాయవ్య సిరియాలో హతుడయినట్లు ఇటలీ అధ్యక్షుడు తయ్యిబ్ ఎర్డొగాన్ ప్రకటించారు. ఈ జీహాది నేత మరో జీహాదిగ్రూపు హయత్ తహ్రీర్ అల్ షామ్‌తో జరుగుతున్న యుద్ధంలో ఇడ్లిబ్‌ప్రావిన్స్‌లోనే హతుడయినట్లు తేలింది. ఇందుకు తగినట్లే ఐఎస్ ప్రతినిధికూడా ముందుగా రికార్డుచేసిన సందేశాన్ని టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌లలో విడుదలచేసారు. అయితే ఎప్పుడు చనిపోయాడన్న అంశాన్ని మాత్రం స్పష్టం చేయలేకపోయారు. దానితో వెంటనే ఆ గ్రూప్‌నకు ఒక అధినేత అత్యవసరం అయింది. అందువల్లనే అప్పటికప్పుడు అబూ హఫ్స్ అల్‌హాషిమి అల్‌ఖురాషిని ఐసిస్ అధినేతగా ప్రకటించారు. తుర్కియేకు చెందిన ఎంఐటి ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కొనసాగించిన ఆపరేషన్‌లోనే వాయవ్య సిరియాలో అంతమొందినట్లు వెల్లడించారు. అల్ ఖురాషిని తమ సేనలే సిరియాలో మట్టుబెట్టాయని చెప్పిన ఎర్డొగాన్ ఈసందర్భంగా ఐఎస్‌కు ఉన్న అరబిక్‌పేరు దాయెష్ పదం వినియోగించడంతో ఐసిస్ అధినేత హతుడయ్యాడని బాహ్యాప్రపంచం విశ్వసించింది. నిర్ధారణకోసం ఒక కంచెవేసి ఉన్న భవనం దృశ్యాలు టర్కీ మీడియా విడుదలచేసింది. వ్యవసాయ క్షేత్రం మధ్యలో ఉన్న భవనంలోనే ఐసిస్ అధినేత తలదాచుకుంటూ ఆపరేషన్ కొనసాగించారని ప్రకటించింది. విచిత్రం ఏమిటంటే ఐసిస్ అధినేతలందరూ కూడా ఇంచుమించుగా ఇడ్లిబ్‌ప్రావిన్స్‌లోనే హతమయ్యారు. ఈప్రాంతం టర్కీ మద్దతున్న రెబెల్స్‌పర్యవేక్షణలో ఉంటుంది. గ్రూప్‌చీఫ్ నుంచి ఇప్పటివరకూ కూడా ఇక్కడే ఈప్రాంతంలోనే హతులయ్యారు. ఐసిస్ తన ప్రత్యర్థి హెచ్‌డిఎస్‌నే ఈ ఆపరేషన్ నిర్వహించిందని ప్రకటించింది. అయితే ఆ సంస్థపరంగా ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. అమెరికా, ఇతర పాశ్చాత్య ప్రభుత్వాలు హెచ్‌టిఎస్‌ను కూడా బ్లాక్‌లిస్ట్‌లోనే ఉంచాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ప్రస్తుత ఐసిస్ అధినేతను మట్టుబెట్టేందుకు టర్కీ ఎంఐటి ఏజెన్సీ నాలుగు గంటలపాటు ఆపరేషన్ నిర్వహించిందని వెల్లడించింది. టర్కీ దళాలు తనను మట్టుబెడతాయని గ్రహించినవెంటనే ఐసిస్ అధినేత తాను ధరించిన స్యూసైడ్‌కోట్‌ను కూడా తొలగించేసాడని ఈఆపరేషన్‌లో టర్కీ దళాలకు ఎలాంటి నష్టం జరగలేదని కూడా ఎర్డొగాన్ ప్రభుత్వం ప్రకటించింది. 2014నుంచి ఉనికిలోకి వచ్చిన ఇరాక్ అండ్ సిరియాల్లో ఐసిస్ అనేక లోయప్రాంతాలను స్వాధీనంచేసుకుంది. తనకు తానుగా ఒక మతసామ్రాజ్యాన్ని ప్రకటించుకుంది. అప్పటినుంచి వరుసగా ఐసిస్ కార్యకలాపాలు నిర్విఘ్నంగా కొనసాగించింది. 2017లో ఇరాక్‌లో ఈ సంస్థకు గడ్డుకాలం ఏర్పడింది. ఈ రెండేళ్ల తర్వాత సిరియాలోకూడా సంస్థ మనుగడ కష్టంగా మారింది. అయితే ఇప్పటికీ స్లీపర్‌సెల్స్ ఈరెండు దేశాల్లోను దాడులు నిర్వహిస్తున్నాయి. గత ఏడాది నవంబరులోనే ఐఎస్ తమ నేత అబుహసన్ అల్‌హాషిమి అల్‌ఖురేషిని పాశ్చాత్య మద్దతున్న దళాలు హతమార్చాయని ప్రకటించింది. ఒకప్పుడు అబూబాకర్ బాగ్దాదిని అంతంచేయడంలో అతడు తలదాచుకున్న స్థావరంలోనికి అమెరికా జాగిలాలను ముందు పంపించి ఆపై దాడులు నిర్వహించి మట్టుబెట్టిన సంగతి తెలిసిందే. ఇపుడు అల్‌ఖురాషికి ముందున్న అధినేత అబు ఇబ్రహీమ్ ఆల్‌ఖురాషిని కూడా ఇడ్లిబ్‌ప్రాంతంలోనే అమెరికా దళాల దాడుల్లో హతుడయ్యాడు. అలాగే ఈ సంస్థ వ్యవస్థాపక చీఫ్ అబూబాకర్ ఆల్ బాగ్దాదిని కూడా 2019లో టర్కీ మద్దతున్న ఇడ్లిబ్‌ప్రాంతంలోనే అంతమొందించారు. ఇపుడు కొత్తగా వచ్చిన ఐదో అధినేత అబూ హఫ్స్ అల్‌హష్మి, అల్‌ఖురాషి సంస్థ విస్తరణలో పాలుపంచుకుంటారని కూడా ఐసిస్ ప్రకటించుకుంది. ఈక్రమంలో ఐసిస్‌ను మట్టుబెట్టాలన్న పాశ్చాత్యదేశాల వ్యూహం ఎంతమేర సత్ఫలితాలిస్తుందనేది చెప్పడం కష్టమే. ఇప్పటికీ స్లీపర్ సెల్స్ ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తూనే ఉన్నాయి. అత్యంత ఉగ్రవాద సంస్థలుగా ప్రపంచంలో ఇపుడు అల్‌ఖైదా, ఐసిస్‌లనే ప్రపంచదేశాలు పేర్కొంటున్నాయి. వీటిలో అల్‌ఖైదా నుంచి కూడా అధిపతులను అమెరికా సేనలు ఇదే విధంగా మట్టుబెట్టాయి. ఇపుడు ఐసిస్‌ను కూడా కట్టడిచేసేందుకుపోరుగుననే ఉన్న దేశాల మద్దతును తీసుకుంటున్న అగ్రరాజ్యాలు కొత్తఅధినేతపైనా ఫోకస్ పెంచుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●




ఐసిస్

# కొత్త ఓటు బ్యాంకుతో గెలిచే వ్యూహం!



డాక్టర్ తిరుణహరి శేషు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మూడోసారి జరగబోతున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలవడానికి అధికార భారత రాష్ట్ర సమితి ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ బిజెపిలు గెలుపు వ్యూహాలను సిద్ధం చేసుకున్నట్లుగా కనిపిస్తుంది. గతరెండు శాసనసభ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించాలనే వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంటే గత రెండు పర్యాయాలు ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకునే విధంగా మూడోసారి అయినా గెలవాలనే పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుంది. పెరిగిన బలంతో ఎలాగైనా గెలిచి తన సత్తా చాటి దక్షిణాదిలో కూడా బలమైన పార్టీగా ఎదగాలని బిజెపి తన వ్యూహాలకు పదును పెడుతున్నట్లుగా కనిపిస్తుంది. గత రెండు శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ముఖాముఖిపోరు జరిగింది. కానీ రాబోయే శాసనసభ ఎన్నికలలో తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై మొదటిసారిగా టిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యత్రిముఖ పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత శాసనసభ ఎన్నికలలో 6.9 శాతం ఓట్లు సాధించి ఒకే ఒక శాసనసభ స్థానంలో గెలిచిన బిజెపి లోక్‌సభ ఎన్నికల నాటికి బలపడి నాలుగు లోక్‌సభ స్థానాలు గెలవడంతో బలం పెంచుకున్న బిజెపి ఈసారి జరిగే శాసనసభ ఎన్నికలలో బలమైన పోటీదారుగా రాజకీయ క్షేత్రంలో నిలబడటంతో మూడు పార్టీల మధ్య త్రిముఖ పోటీ అనివార్యంగా కనిపిస్తుంది. మూడోసారి అధికారం నిలబెట్టుకుని దేశవ్యాప్తంగా జాతీయ పార్టీగా విస్తరించి లోక్‌సభ ఎన్నికల నాటికి జాతీయ రాజకీయాలలో కీలకం కావాలని బిఆర్ఎస్ తెలంగాణలో గెలవటం ద్వారా బలం పెంచుకొని రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలలో కూడా సానుకూలమైన ఫలితాలు సాధించాలని కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఎన్నికలలో ఓటమి తర్వాత వస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తన అదృష్టాన్ని పరీక్షించుకుని దక్షిణాదిలో తమబలం పెంచుకోవడం ద్వారా మరొకసారి కేంద్రంలో అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు మూడు పార్టీలకు కీలకంగా మారింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీకి జాతీయ రాజకీయాలలో పట్టు చిక్కటమే కాదు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపుమూడు పార్టీలకు కీలకంగా మారింది. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రరాజకీయాలలో చాలా స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఒక విధంగా కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోశాయనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సద్దుమనగటం బలమైన వ్యక్తిగత చరిష్మా కలిగిన నేతలు కాంగ్రెస్‌పార్టీలో చేరటం కాంగ్రెస్ పార్టీ పట్ల వివిధ వర్గాల ప్రజలలో సానుకూలమైన దృక్పథం ఏర్పడటంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ని ఎదుర్కొనే బలమైన పార్టీగా కనపడుతుంది. కర్ణాటక ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ బలాన్ని తక్కువగా అంచనా వేసిన కెసిఆర్ గెలుపుపై ధీమాగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్కసారిగా రాష్ట్రంలో బలపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడానికి వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన సహజంగా ఏర్పడే ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత నుండి బయటపడి హ్యాట్రిక్ విజయం సాధించడానికి టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ వేస్తున్న కొత్త ఎత్తుగడ కొత్త ఓటు బ్యాంకుని తయారు చేసుకోవడం. తమ పార్టీకి ఉన్న నాయకులు కార్యకర్తల బలంతోపాటు పాత ఓటు బ్యాంకుని సానుభూతి పరులను కాపాడుకోవడంతోపాటు కొత్త పథకాల ద్వారా కొత్త ఓటు బ్యాంకుని తయారు చేసుకుని ఎన్నికలలో గెలవాలనేది కెసిఆర్ కొత్త ఎత్తుగడగా కనిపిస్తుంది. గత కొన్నిరోజులుగా కెసిఆర్ ప్రకటిస్తున్న కొత్త పథకాలు కొత్త ఓటు బ్యాంకుని తయారుచేసుకోవడంలో భాగమే అని విశ్లేషకులు భావిస్తున్నారు.



**వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడే సహజ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటుకాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల మధ్య చీలిపోవడం ద్వారా వచ్చే అనుకూల తతో గతంలో పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకుని కొత్త ఓటు బ్యాంకుని సృష్టించి ఎన్నికలలో గట్టెక్కాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కొత్త పథకాల ద్వారా ఏర్పాటయ్యే కొత్త ఓటు బ్యాంకుతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని అధిగమించి గెలుపు తీరాలకు చేరాలని కెసిఆర్ వేస్తున్న ఎన్నికల ఎత్తుగడగా చూడాలి. బిఆర్ఎస్ పార్టీ సంస్థగతంగా బలంగా ఉండటం అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంతోపాటు మహాభారత యుద్ధంలో పాండవులు బలహీనంగా ఉన్నా శ్రీ కృష్ణుడి ఎత్తుగడలతో విజయం సాధించిన విధంగానే రాజకీయ ఎత్తుగడలతో కెసిఆర్ ఎలాగైనా విజయం సాధించి పెడతారని బిఆర్ఎస్ పార్టీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు.**

పోడు పట్టాల పంపిణీ, గృహలక్ష్మి బిసి వృత్తిదారులకు మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం, విఆర్ఏలను ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా అవకాశం కల్పించడం, బిడి టేకిదారులకు పెన్షన్ అవకాశంకల్పించడం, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం లాంటి కార్యక్రమాల ద్వారా 20 నుండి 25 లక్షల కొత్త ఓటు బ్యాంకుని తయారుచేసుకోవడం, రైతు రుణమాఫీ వికలాంగులకి పెన్షన్‌పెంపు, సామాజిక పెన్షన్ల పెంపు దళిత బంధు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి రెండో విడత, గొర్రెల పంపిణీ లాంటి పథకాల లబ్ధిదారుల ద్వారా తన ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకోవడం, ఉద్యోగులకు రెండవ పిఆర్‌సికి కమిటీ మధ్యంతర భృతి బదలీలు చేపట్టడం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు ద్వారా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తగ్గించుకొని మరికొన్ని కొత్త పథకాల ద్వారా హామీల ద్వారా మూడోసారి గెలుపు గుర్రం ఎక్కాలనేది కెసిఆర్ వ్యూహంగా కనిపిస్తుంది. రైతు రుణమాఫీ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించడం, పోడు భూములకు పట్టాలివ్వడం ద్వారా ప్రతిపక్షాలకు నోట మాట రావడం లేదని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. మరో మంత్రి ఎన్నికల కోసమే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తున్నామన్నారు. దీనిబట్టి కొత్త ఓటు బ్యాంకు ద్వారా మరొకసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారనేది తేటతెల్లమవుతుంది. వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడే సహజ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటుకాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల మధ్య చీలిపోవడం ద్వారా వచ్చే అనుకూలతతో గతంలో పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకుని కొత్త ఓటు బ్యాంకుని సృష్టించి ఎన్నికలలో గట్టెక్కాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కొత్త పథకాల ద్వారా ఏర్పాటయ్యే కొత్త ఓటు బ్యాంకుతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని అధిగమించి గెలుపు తీరాలకు చేరాలని కెసిఆర్ వేస్తున్న ఎన్నికల ఎత్తుగడగా చూడాలి. బిఆర్ఎస్ పార్టీ సంస్థగతంగా బలంగా ఉండటం అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంతోపాటు మహాభారత యుద్ధంలో పాండవులు బలహీనంగా ఉన్నా శ్రీ కృష్ణుడి ఎత్తుగడలతో విజయం సాధించిన విధంగానే రాజకీయ ఎత్తుగడలతో కెసిఆర్ ఎలాగైనా విజయం సాధించి పెడతారని బిఆర్ఎస్ పార్టీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని పెరిగిన ప్రతిపక్షాల బలాన్ని ఎదుర్కొని గత రెండు ఎన్నికలలో విజయం సాధించినంత సులువుగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించలేదనే అభిప్రాయం క్షేత్రస్థాయిలో వ్యక్తమవుతుంది. త్రిముఖ పోటీలో భాగంగా రాబోయే శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీకి కావలసిన 60 శాసనసభ స్థానాలు గెలవలేని పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని కూడగట్టడానికి కెసిఆర్ ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందిస్తున్నారనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. మొదటి శాసనసభ ఎన్నికలలో తెలంగాణ అంశం రెండవ శాసనసభ ఎన్నికలలో ఆంధ్రపార్టీలు తెలంగాణలో దొడ్డిదారిన అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాయనే అంశం ఓటర్లను ప్రభావితం చేసింది. మూడోసారి జరగబోయే ఎన్నికలలో ఆ విధమైన భావోద్వేగమైన ప్రభావిత అంశాలు లేకపోవడం వల్ల అన్ని రాజకీయపార్టీలు గెలుపుపై అపనమ్మకంతో కనిపించడం కొసమెరుపు. ●

# నుహ్ అల్లర్లలో 202 మంది అరెస్టు, 102 ఎఫ్ఐఆర్‌ల నమోదు: హోంమంత్రి అనిల్‌విజ్



**ఛండీగర్, ఆగస్టు 5:** హర్యానాలోని నుహ్‌లో జరిగిన అల్లర్లకు సంబంధించి ఇప్పటివరకూ 202 మందిని అరెస్టు చేసామని, మరో 80 మందిని ముందస్తు జాగ్రత్తగా అదుపులోనికి తీసుకున్నట్లు హోంమంత్రి అనిల్‌విజ్ తెలిపారు. ఇళ్లపైనుంచి బుల్లెట్ కాల్పులు కూడా వచ్చాయని, భవనాల పైకప్పులనుంచి రాళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి వివరించారు. మొత్తంగా నుహ్ అల్లర్లకు సంబమంధించి 102 ఎఫ్ఐఆర్‌లు వెల్లడించారు. ఈ సంఘటనలో బాధ్యులైన ఏ ఒక్కరినీ ఉపేక్షించేదిలేదని అంబాలాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఇదొక పెద్ద కుట్ర అని ప్రతి ఒక్కరిచేతిలో లాఠీతో ఉన్నారని, వాటిని ఎవరు ఉచితంగా ఇచ్చారని, ఎవరో ఒకరు ఇచ్చి ఉండాలిగా అని హోంమంత్రి పేర్కొన్నారు. కొన్ని చోట్ల తుపాకీ బుల్లెట్లు కాల్చారని, ఈ ఆయుధాలు ఎక్కడివని, మరింత లోతుగా విచారణ చేస్తామని ఆయన అన్నారు. నుహ్ ఎస్‌పి మాట్లాడుతూ ఈ సఘటనల్లో ఆధారాలకోసం అన్వేషిస్తున్నామని, మాస్టర్‌మైండ్‌ను పట్టుకుంటామని అన్నారు. ఎక్కవ అవసరం అయినా ఎప్పుడు అవసరం అయినా బుల్‌డోజర్లు వినియోగిస్తామని అన్నారు. వీటికి చికిత్సల్లో బుల్‌డోజర్లు కూడా ఒక భాగమేనని అన్నారు. గడచిన రెండురోజులుగా ఈఅల్లర్ల నిందితుల ఇళ్లను కూల్చివేసేందుకు హర్యానా ప్రభుత్వం బుల్‌డోజర్లను వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. పోలీస్ స్టేషన్‌పై దాడిచేసినవారిని ఉపేక్షించేది లేదని అనిల్‌విజ్ పేర్కొన్నారు. ఇపుడు నుహ్ ప్రాంతం కొత్త జంతారాగా మారుతోందని, జార్ఖండ్ జిల్లాగా ఉన్న జంతారా భారత్‌లో సైబర్ నేరాలకు హబ్‌గా నిలిచిందని మంత్రి వ్యాఖ్యానించారు. ఏప్రిల్‌లో నిర్వహించిన ఇంటింటా సర్వేలో 5వేల మందిని ప్రశ్నించారు. ల్యాప్‌టాప్‌లు, కొన్ని వేల సిమ్‌కార్డులు, ఎటిఎం కార్డులను గుర్తించామని అన్నారు. అందుకే ఇపుడు సైబర్‌క్రైమ్ స్టేషన్‌పై దాడిచేసారని, ఫైళ్లను తారుమారు చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని, అయినా మొత్తం అణిచివేసినట్లు మంత్రి వివ రించారు. అందువల్లనే ఇపుడు కంప్యూటర్ సిస్టమ్స్, పోలీస్‌స్టేషన్‌ను దగ్ధం ఏసారన్నారు. ఆరురురు వ్యక్తులు, ఇద్దరు హోంగార్డులు, ఒక మతపెద్ద వంటి వారు ఈ ఘర్షణల్లో చనిపోయారన్నారు. ముస్లిం ప్రాబల్యంఅధికంగా ఉన్న ఈప్రాంతంలో విశ్వహిందూపరిషత్ ర్యాలీ వెళుతుండటంతో అల్లర్లు చెలరేగాయి. రాజస్థాన్ సీఎం అశోక్‌గెహ్లోత్ చేసిన వ్యాఖ్యలపైనా అనిల్‌విజ్ స్పందించారు. మనుమనేసర్‌ను అరెస్టుచేసేందుకు హర్యానా సర్కారు సహకరించడంలేదన్న విమర్శలపై విజ్ తీవ్రంగా స్పందించారు. దేశంలోని కాంగ్రెస్‌నేతలందరూ ఇదే విధమైన వ్యాఖ్యలు చేయడం పరిపాటి అని బాధ్యతారాహిత్యంగా ఉంటారని అన్నారు. మనూ మనేసర్‌ను అరెస్టుకు ఎప్పుడూ అడ్డంకిలేదని, వారు వచ్చిఅరెస్టుచేయ వచ్చని, ఎప్పుడూ తాము నిలువరించలేదన్నారు. హర్యానాపోలీసులు కూడా ఇతర ప్రాంతాలకువెళ్లి అరెస్టులు చేయడంలేదా అని ఎదురు ప్రశ్నలు వేసారు.

# ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష



**ఇస్లామాబాద్, ఆగస్టు 5:** పాకిస్తాన్ మాజీ ప్రధాని, పాక్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ ఛైర్మన్ ఇమ్రాన్ ఖాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తోషాఖానా అవినీతి కేసులో ఆయనను దోషిగా తేలుస్తూ ఇస్లామాబాద్‌లోని జిల్లా, సెషన్స్ కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఆయనకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా ఐదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై అనర్హత వేటు వేసింది. శిక్షతో పాటు లక్ష పాకిస్తాన్ రూపాయల జరిమానా కూడా విధించింది. ఈ జరిమానా కట్టకపోతే ఇమ్రాన్ మరో ఆరు నెలల పాటు జైల్లో ఉండాల్సివస్తుందని హెచ్చరించింది. మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించిన కోర్టు అరెస్టు వారెంట్ కూడా జారీచేసింది. దీంతో క్షణాల వ్యవధిలోనే ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లాహోర్‌లోని తన నివాసం నుంచి ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇమ్రాన్‌ఖాన్‌పై అనర్హత వేటువేయడంతో ఈ యేడాది జరగబోయే ఎన్నికల్లో ఆయన పోటీ చేసేందుకు వీల్లేకుండా పోయింది. ఈ నెల 9న జాతీయ అసెంబ్లీని రద్దు చేయనున్నట్లు దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఆ తర్వాత 90 రోజుల్లో ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఇమ్రాన్‌పై అనర్హత వేటుపడడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వచ్చే ఎన్నికల్లో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పోటీ చేస్తారని పిఎం షెహబాజ్ ఇప్పటికే ప్రకటించారు. గతేడాది ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం కారణంగా ఇమ్రాన్ ఖాన్ పదవీచ్యుతుడైన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి ఆయన్ను కేసులు చుట్టుముట్టాయి. ఇమ్రాన్ ఖాన్ ప్రధాన మంత్రి పదవిలో ఉండగా, విదేశీ పర్యటనల్లో ఆయనకు వచ్చిన బహుమతులను విక్రయించారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై కేసు నమోదైంది. ఇమ్రాన్ తన హయాంలో దాదాపు 58 ఖరీదైన బహుమతులు అందుకున్నారు. వాస్తవానికి వీటిని తోషాఖానాలో జమచేయాలి. అయితే వాటిని సొంతం చేసుకోవాలనుకుంటే నిబంధనల ప్రకారం సగం ధర చెల్లించి తీసుకోవాలి. కాని ఇందులో రూ.38 లక్షల రోలెక్స్ గడియారాన్ని కేవలం రూ.7,54,000 చెల్లించి సొంతం చేసుకున్నారు. రూ.15 లక్షల విలువ చేసే మరో రోలెక్స్ గడియారానికి రూ.2,94,000 మాత్రమే చెల్లించారు. ఇలా మూడోవంతు కంటే తక్కువగా కట్టి, పలుకానుకలను ఇంటికి చేర్చుకొన్న ఇమ్రాన్, రూ.8లక్షల కానుకలను రూపాయి కూడా ఖజానాకు జమ చేయకుండానే తీసుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఆ తర్వాత వాటిని దుబాయిలో అమ్ముకొన్నారని మాజీ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆరోపించారు.

# బిజెపి గుజరాత్ ప్రధాన కార్యదర్శి వాఘేలా రాజీనామా



**అహ్మదాబాద్, ఆగస్టు 5:** ఎన్నికలకు ముందు గుజరాత్ బిజెపిలో రాజీనామాలు ప్రకంపనలు సృష్టించాయి. గుజరాత్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి పదవికి బిజెపినేత ప్రదీప్‌సింగ్ వాఘేలా రాజీనామాచేసారు. శనివారం పార్టీ ఈ విషయాన్ని వెల్లడించింది. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలోప్రదీప్‌సింగ్ పదవిని వదులుకోవడం గమనార్హం. రాజీనామా అనంతరం ఆయన కొన్ని రోజుల్లో అంతా సర్దుకుంటుందన్నారు. దక్షిణగుజరాత్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిఆర్‌పాటిల్‌పై తిరుగు బాటుచేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న తరుణంలో ఈపరిణామం చోటుచేసుకుంది. కొన్ని రోజులక్రితమే ఆయన తన రాజీనామాను అందించారు. అయితే రాజీనామాచేయడానికి గల కారణాలను ఆయన వెల్లడించలేదు. 2016 ఆగస్టు 10న ప్రదీప్‌సింగ్ రాష్ట్రప్రధాన కార్య దర్శిగా నియమితులయ్యారు. గతంలోనూ భారతీయ జనతా యువమోర్చాకు కూడా అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వర్తించారు. 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి ఈ ఏడాది కేంద్ర నిర్వహణలో అనేకమార్పులు చేసింది.

# గుజరాత్ అల్లర్లకేసులో మాజీ డిజిపికి రెగ్యులర్ బెయిల్



**అహ్మదాబాద్, ఆగస్టు 5:** గుజరాత్ హైకోర్టు మాజీ డిజిపి ఆర్‌బి శ్రీకుమార్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరుచేసింది. 2002 దాడులకు సంబంధించి అవాస్తవ సాక్ష్యాలతో ప్రజలను ఇరికించేందుకు యత్నించారన్న అభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. మాజీ డిజిపికి బెయిల్‌ను సామాజిక హక్కులకార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరుచేసిన రెండు వారాలకు గుజరాత్ హైకోర్టు శ్రీకుమార్‌కు బెయిల్ ఇవ్వడం ఇపుడు గమనార్హం. ఇదే అల్లర్లకేసులో తీస్తా సెతల్వాద్ సుదీర్ఘకాలంగా న్యాయపోరాటంచేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ ఐలేష్ వోరా పిటిషన్‌ను విచారణచేస్తూ మాజీ డిజిపి శ్రీకుమార్ ప్రస్తుతం తాత్కాలిక బెయిల్‌పై ఉన్నారని, 25 వేల పూచీకత్తుపై రెగ్యులర్ బెయిల్ మంజూరుచేస్తూ ఆయన పాస్‌పోర్టును అప్పగించాలని ఆదేశించారు. అహ్మదాబాద్ సిటీక్రైమ్‌బ్రాంచ్ నమోదుచేసిన కేసులో సెతల్వాద్‌తోపాటు మరో ముగ్గురు నిందితులుగా ఉన్నారు. ఇదేకేసులో శ్రీకుమార్ బెయిల్ దరఖాస్తును పరిశీలించిన కోర్టు మొత్తం కేసు డాక్యుమెంట్ల ఆధారంగా మాత్రమే నమోదయిందని, దర్యాప్తు ఏజెన్సీ కేస్‌స్టడీమొత్తం డాక్యుమెంట్లేనని తేల్చింది. దరఖాస్తుదారుకి 75 ఏళ్ల వయసు ఉన్నందున వయోరీత్యా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తనకు లభించిన స్వేచ్ఛను కూడా దుర్వినియోగంచేసినట్లు ఆధారాలు లేవన్నారు. అయితే రాష్ట్రప్రభుత్వం మాత్రం ఆయన బెయిల్‌ను తిరస్కరించింది. ఈనేరం ఎంతో హేయకరమైనదని వాదించింది. శ్రీకుమార్‌తోపాటు సెతల్వాద్, మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్‌లు ఈకేసులో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. మాజీ కాంగ్రెస్ ఎంపి ఎహసాన్ జాఫ్రి భార్య జకియా జాఫ్రి గత ఏడాది జూన్‌లో నమోదు చేసిన కేసును అభ్యర్థనను కొట్టివేసింది. 2002 అల్లర్లలో తన భర్త ఎంపి ఎహసాన్ జాఫ్రిని చంపివేసారని ఆమె ఆరోపించిన సంగతి తెలిసిందే.

# 'ఆర్టికల్ 370' రద్దుకు నాలుగేళ్లు

## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత!

**శ్రీనగర్, ఆగస్టు 5:** జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తోన్న ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన విషయం విదితమే. అనంతరం



జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించింది. 2019 ఆగస్టు 5న ఈ అధికరణను రద్దుచేయగా, ఇప్పటికి నాలుగేళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో జమ్మూ-కశ్మీర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలోనే తనతో పాటు పలువురు నేతలను గృహనిర్బంధం చేశారని మాజీముఖ్యమంత్రి, పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చేస్తోన్న తప్పుడు వాదనలు మరోసారి నిరూపితమయ్యాయని విమర్శించారు. ఆర్టికల్ 370పై విచారణ చేపడుతోన్న వేళ, సుప్రీంకోర్టు ఈ పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటుం దని ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రధాన కార్యా లయానికీ తాళం వేశారని, ఎవరినీ అనుమ తించడం లేదని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ తెలి పింది. ఆర్టికల్ 370 రద్దుకు 4 యేళ్లు పూర్తయిన వేళ, స్థానికంగా భారీ బందోబస్తు చేపట్టారు. ఈ క్రమంలోనే శనివారానికి జమ్మూ బేస్ క్యాంప్ నుంచి అమర్‌నాథ్ యాత్రను నిలిపివేశారు. ఇక్కడి నుంచి ఎవరినీ యాత్రకు అనుమతిం చలేదు. దీంతో వందలాది యాత్రికులు క్యాంపులకే పరిమితమయ్యారు. మరోవైపు ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానంలో ఇటీవలే వాదనలు మొదలయ్యాయి. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. ఒడిశా పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగిస్తూ, 'ఒడిశా మాదిరే గుజరాత్ ప్రజలు కూడా జగన్నాథుడిని పూజిస్తారు. నాలుగేల్ల క్రితం ఇదే రోజు 'ఆర్టికల్ 370'ను రద్దు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

# అల్లరిమూకలను టైట్లర్ రెచ్చగొట్టారు!

## ఛార్జిషీట్‌లో సిబిఐ ఆరోపణలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశరాజధాని న్యూఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు అల్లర్లకేసులో కాంగ్రెస్ నేత జగదీశ్‌టైట్లర్‌పై సిబిఐ తీవ్ర ఆరోపణలు చేసింది. పల్ బంగశ్ గురుద్వారా సిక్కులను హత్యచేసేలా అల్లరిమూకలను ఆయన రెచ్చగొట్టారని సిబిఐ తమ ఛార్జిషీటులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు టైట్లర్‌పై హత్య అభియోగాలు నమోదు చేసామని ప్రకటించింది. సిక్కు వ్యతిరేక అల్లర్లకేసులో కాంగ్రెస్‌నేతపై సిబిఐ దాఖలుచేసిన ఛార్జిసీట్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. 1984 నవంబరు ఒకటవతేదీ టైట్లర్ తన కారునుంచి దిగి అల్లరిమూకలను రెచ్చగొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిని చంపేసి తర్వాత వారి దుకాణాలను లూటీ చేయండి అని ఆయన ప్రేరేపించినట్లు చెప్పారని సిబిఐ వెల్లడించింది. ఫలితంగా అల్లరిమూకలు పుల్‌బంగశ్ గురుద్వారాకు నిప్పుపెట్టారు. ఆ తర్వాత ముగ్గురు సిక్కులను చంపేశారని సిబిఐ ఛార్జిషీట్‌లో వివరించింది. అయితే ఈకేసులో టైట్లర్‌కు ఢిల్లీకోర్టు బెయిల్‌మంజూరు చేసింది. లక్ష విలుగల వ్యక్తిగత పూచీకత్తు అంతే విలతువకు సరిపడే హామీతో ఈ బెయిల్‌మంజూరుచేసారు. సాక్ష్యాధారాలను మార్చేందుకు ప్రయత్నించ కూడదని, అనుమతిలేకుండా దేశం విడిచి వెళ్లరాదని టైట్లర్‌పై కొన్నిఆంక్షలు విధించారు. ఈక్రమంలోనే భారీ భద్రత నడుమ టైట్లర్ శనివారం కోర్టుకు వచ్చారు. బెయిల్‌పూచీకత్తును అందించారు. టైట్లర్ సతీమణి జెన్నిఫర్ ఆయనకు ష్యూరిటీగా ఉన్నారు. ఈ పూచీకత్తును హామీని అంగీకరించిన న్యాయస్థానం ఛార్జిషీట్‌కాపీని టైట్లర్‌కు ఇవ్వాలని సిబిఐనిఆదేశించింది. తర్వాత విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.

# మీరు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోండి: సౌదీ అరేబియా



**బీరుట్, ఆగస్టు 5:** లెబనాన్‌లోని శరణార్థుల శిబిరంలో అల్లర్లు చెలరేగుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న కువైటీలు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది సౌదీ ఎంబసీ. సౌదీ అరేబియా తన పౌరులను త్వరగా లెబనాన్ విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరింది. ఘర్షణలు జరుగుతున్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు లెబనాన్‌లోని సౌదీ రాయబార కార్యాలయం ట్విట్టర్‌లో పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సౌదీకి లెబనాన్‌కు మధ్య రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. సౌదీ ఎంబసీ తమ దేశస్తులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది కానీ ఎక్కడ సురక్షితమో చెప్పలేదు. ఇదిలా ఉండగా, ఇదే నెల మొదట్లో ఇంగ్లాండ్ మాత్రం లెబనాన్ రాకపోకలపై ఆంక్షలు విధించింది. జులై 29న లెబనాన్ రక్షణ బలగాలకు కరుడుగట్టిన ఇస్లామిస్టులకు మధ్య జరిగిన ఘర్షణలో 13 మంది మృతి చెందగా వారంతా మిలిటెంట్లేనని ధృవీకరించా శిబిరం లోని భద్రతా వర్గాలు. ఈ శిబిరం అన్నింటిలోకి పెద్దదని ఇక్కడ సుమారు 80వేలనుంచి 2,50,000 మంది పాలస్తీనా శరణార్థులు ఆశ్ర యంపొందు తున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది.

# నుహ్‌లో కొనసాగుతున్న బుల్డోజర్ యాక్షన్..


## మెడికల్ స్టోర్లు, దుకాణాలు కూల్చివేత



**గురుగావ్, ఆగస్టు 5:** హరియాణాలోని నూహ్ జిల్లాలో వరుసగా మూడో రోజు బుల్డోజర్లతో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. తావ్‌డూ పట్టణంలో శుక్రవారం అక్రమంగా ఏర్పాటు చేసుకున్న 250 గుడిసెలను అధికారులు తొలగించిన విషయం విదితమే. తాజాగా శనివారం ఉదయం నల్హార్ ప్రాంతంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద ఉన్న అక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్లను పంపించారు. ఆసుపత్రి వద్ద ఉన్న మెడికల్ షాపులు, ఇతర దుకాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. దీంతో పాటు ఇతరప్రాంతాల్లోనూ అక్రమ కట్టడాలను బుల్డోజర్ల సాయంతో తొలగిస్తున్నారు. ఈ ఒక్కరోజు 50 నుంచి 60 నిర్మాణాలను పడగొట్టినట్లు అధికారులు తెలిపారు. అరెస్టులకు భయపడి ఈ దుకాణాదారులు పారిపోయినట్లు చెప్పారు. నూహ్‌లో ఇటీవల చోటు చేసుకున్న అల్లర్లు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజాగా అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియను అధికారులు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల అల్లర్లకు పాల్పడిన నిందితులను సిసిటివి దృశ్యాల ఆధారంగా పోలీసులు గుర్తించారని, వారు అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లనే ఇప్పుడు నేలమట్టం చేశారని వార్తలొచ్చాయి. అయితే ఈ వార్తలను పోలీసులు తోసిపుచ్చారు. ఇవన్నీ అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలనేనని, వీటిని తొలగించాలని ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్లు చెబుతున్నారు. అల్లర్లకు ఈ కూల్చివేతలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఆదేశాలతో ఈ కూల్చివేతలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అల్లర్లలో పాల్గొన్న వారిని గుర్తించామని, వారి అక్రమ కట్టడాలనే తొలగిస్తున్నామని అధికారులు ధ్రువీకరించినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.

సిఎం ఆదేశాలతోనే అధి కారులు ఈ కూల్చివేతలు చేపట్టినట్లు తెలిపాయి. నూహ్ అల్లర్లు ముందస్తు కుట్రేనని హర్యానా హోం మంత్రి అనిల్ విజ్ ఆరోపించారు. ఈ విధ్వంసంలో పాల్గొన్న నిందితులు కొండలపై నుంచి కాల్పులు జరిపారని తెలిపారు.

# మళ్లీ మహమ్మారి కొత్త వేరియంట్ కలకలం..



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఇంతవరకు కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ గురించి, దాని తాలుకా కేసులు చూశాం. ఇప్పుడు అది ఒమిక్రాన్ నుంచి మరో కొత్త వేరియంట్‌తో ఈజీ.5.1'గా రూపాంతరం చెంది యూకేలో వేగంగా విజృంభించడం ప్రారంభించింది. యూకేలో కరోనా కొత్త వేరియంట్‌తో ఎరిస్' అనే పేరుతో రూపాంతరం చెంది వేగంగా వ్యాపిస్తోందని ఇంగ్లాండ్‌లోని హెల్త్ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించి దేశంలో దాదాపు 14.6శాతం కేసులు ఉన్నాయని వెల్లడించింది. ఈ మహమ్మారికి సంబంధించి, ఇప్పటి వరకు గుర్తించిన ఏడు కొత్త వేరియంట్‌లలో ఇది ఒకటని యూకే ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. ఈ వారంలో ఆ కొత్త వేరియంట్‌కి సంబంధించి సుమారు నాలుగు వేల కేసులొచ్చాయని చెప్పారు. ఈ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే ఈ కొత్త వేరియంట్‌కి జులై 31 ఎరిస్ అనే పేరుతో వేరియంట్‌గా వర్గీకరించారు. తొలిసారిగా జులై 3, 2023న దీని తాలుకా కేసులను గుర్తించారు. అది కాస్త నెమ్మదిగా పెరగడంతో ఆరోగ్య అధికారులు తీవ్ర భయాందోళనలు వ్యక్తంచేశారు. ముఖ్యంగా వృద్ధులు ఆసుపత్రిలో చేరే రేటు పెరుగుతున్నట్లు తెలిపారు. మొత్తంగా చూస్తే ఆసుపత్రిలో చేరే పరిస్థితులు తక్కువగానే ఉన్నాయని, అలాగే ఐసియూలో అడ్మిట్ అవుతున్న కేసులు పెద్దగా పెరగలేదని యూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ (యుకేహెచ్ఎస్ఎ) పేర్కొంది. ఏదిఏమైనా ఈ మహమ్మారి కేసులు పెరగక ముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. ఇయూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ హెడ్ డాక్టర్ మేరీ రామ్‌సే ప్రజలంతా ఈ వైరస్‌ల బారినపడకుండా ఉండేందుకు క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవాలని, అలానే శ్వాసకోశ సం బంధ సమస్యలు ఉన్నవారికి దూరంగా ఉండాలని సూచించారు. ఇదిలా ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కూడా ఈ కొత్త వేరియంట్ కేసులను ట్రాక్ చేయడం ప్రారంభించింది. ఈ మేరకు డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ మాట్లాడుతూ, ప్రజలంతా ముందస్తు జాగ్రత్తగా వ్యాక్సిన్‌లు, సంరక్షణ పద్ధతులను అవలంబించాలని సూచించారు. అలాగే అన్ని దేశాలు అప్రమత్తంగా ఉండడమే కాకుండా తమ రక్షణను వదులుకోవద్దని చెప్పారు.

# మణిపూర్‌లో ఆగని హింస..

## అర్ధరాత్రి గ్రామంలోకి చొరబడి దుండగుల కాల్పులు, ముగ్గురు మృతి




**ఇంఫాల్, ఆగస్టు 5:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతోన్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బిష్ణుపుర్ జిల్లాలో దుండగులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి మళ్లీ హింస చెలరేగింది. మృతి చెందిన వారు క్వాక్టా ప్రాంతంలోని మైతేయి వర్గానికి చెందిన వారిని తెలుస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి వీరు తమ ఇళ్లకు కాపాలా కాస్తుండగా గుర్తుతెలియని దుండగులు వీరిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తండ్రీకుమారుడితో పాటు మరో వ్యక్తి మరణించారు. నిందితులను మిలిటెంట్లుగా అనుమానిస్తున్నారరు. కేంద్ర భద్రతా దళాల బఫర్‌జోన్‌ను దాటుకుని దుండగులు గ్రామంలోకి చొరబడి కాల్పులు జరపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో క్వాక్టాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఈ ఘటన జరిగిన కాసేపటికే ఈ ప్రాంతంలో కుకీ వర్గానికి చెందిన ఇళ్లకు ఆందోళనకారులు నిప్పంటించారు. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది వారిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో భీకర కాల్పులు చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. క్వాక్టా ప్రాంతంలో భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయని అధికారిక వర్గాల సమాచారం. ఈ కాల్పుల్లో మణిపూర్ కమాండో ఒకరు గాయపడినట్లు తెలుస్తోంది. దీంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. అటు పారామిలిటరీ బలగాలు భారీగా మోహరించాయి. ప్రస్తుతం బిష్ణుపూర్‌లో పరిస్థితులు క్లిష్టంగానే ఉన్నాయని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఇథియోపియాలో ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రభుత్వం..

**అడిస్ అబాబా, ఆగస్టు 5:** ఇథియోపియాలో ఆ దేశ ప్రభుత్వం ఎమర్జెన్సీని ప్రకటించింది. గత కొంతకాలంగా ఉత్తర అమ్హారా ప్రాంతంలో ఫెడరల్ భద్రతా దళాలకు స్థానిక మిలీషియాలకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. ఇదే వారంలో ఇథియోపియన్ నేషనల్ డిఫెన్స్ ఫోర్స్, ఫానో మిలీషియా గ్రూప్ మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగినట్లు తెలిపింది. పొరుగున ఉన్న టైగ్రేప్రాంతంలో రెండుసంవత్సరాల పాటు జరిగిన అంతర్యుద్ధం కారణంగానే ఈ ఘర్షణలు చెలరేగినట్లు చెబుతోంది ఇథియోపియా ప్రభుత్వం. సాధారణ న్యాయ వ్యవస్థ ఆధారంగా ఈ దారుణాలను నియంత్రించడం కష్టతరంగా మారినందుకే అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సిన అవసరం ఏర్పడిందని ప్రధాన మంత్రి అబీ అహ్మద్ కార్యాలయం ఒకప్రకటనలో తెలిపింది. మొదటగా ప్రభుత్వం తరపున ఆర్డర్‌ను తిరిగి అమలుచేయాల్సిందిగా ఫెడరల్ అధికారుల సాయంకోరామని అయినా ఘర్షణలను నియంత్రించడం కష్టతరం కావడంతో ప్రత్యామ్నాయంలేని పరిస్థితుల్లో ఎమర్జెన్సీని ప్రకటించాల్సి వచ్చిందని పిఎం అబీఅహ్మద్ కార్యాలయం ప్రకటించింది.

# 12న పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీ రద్దు

## ఎన్నికలప్రక్రియ వేగవంతం: ప్రధాని షెహబాజ్ షరీఫ్



**ఇస్లామాబాద్, ఆగస్టు 5:** పాకిస్థాన్‌నేషనల్ అసెంబ్లీని ఈనెల 9వ తేదీ రద్దుచేస్తున్నట్లు ఆదేశ ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్ ప్రకటించారు. పార్లమెంటరీ నాయకులతో జరిగిన విందు సమావేశంలోనే ఈనిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రాజకీయ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నందున పరిస్థితులను చక్కబరిచే ప్రణాళికలు మరింత కట్టుదిట్టంగా అమలుచేయాలని నిర్ణయించారు. ఈవిందు సమావేశంలోనే ప్రధాని షెహబాజ్ వివిధ నాయకులు, తన మిత్ర పార్టీలనుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులనుంచి అభిప్రాయలను కూడా సేకరించారు. అంతేకాకుండా రద్దు అయిన పక్షంలో కేర్‌టేకర్‌ప్రధానిగా చేసుకోవాల్సిన ఏర్పాట్లు, చేపట్టాల్సిన కార్యాచరణపైనా అందరితోనూ చర్చలు జరిపారు. 9వ తేదీ షరీఫ్ రాష్ట్రపతికి నేషనల్ అసెంబ్లీని రద్దుచేయాలని సిఫాంసులు పంపిస్తారు. రాజ్యాంగంలో ఉన్న అంశాల ఆధారంగా ఈ సిఫారసులకు 48 గంటల్లోపు సంతకం చేయాల్సి ఉంటుంది. రాష్ట్రపతి సంతకం అయిన వెంటనే జాతీయ అసెంబ్లీ రద్దవుతుంది. ఏకారణంచేతనయినా అధ్యక్షుడు సంతకం చేయకపోతే అసెంబ్లీ కూడా ఆటోమేటిక్‌గా రద్దవుతుందని రాజ్యాంగ నిపుణులు వెల్లడించారు. తమ హయాంలో ఐఎంఎఫ్‌తో బెయిలౌట్ ప్యాకేజికోసం జరిగిన చర్చలు విజయవంతం అయ్యాయని, ఆర్థిక సుస్థిరతకు బాటలువేసి దేశప్రగతికి చర్యలుచేపట్టినట్లు షెహబాజ్ ఈ సమావేశంలో పేర్కొన్నారు. కొత్తజనాభా లెక్కల్లో కరాచి జనాభాను తక్కువ లెక్కించారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. కరాచిలో ఇందుకు సంబంధించి నాయకులతో సమావేశం నిర్వహించామని, అందరి సలహాలు సూచనలు తీసుకున్నాకే జనాభా నివేదిక వెల్లడి అవుతుందన్నారు. ప్రస్తుత జాతీయ అసెంబ్లీ కాలపరిమితి ఈనెల 12తో ముగుస్తుందని, అందువల్లనే 9వతేదీనే రద్దుచేయాలని సిఫారసు చేస్తున్నట్లువివరించారు. ప్రతిపక్షనేతతో సంప్రదించిన తర్వాత ఆపద్ధర్మ ప్రధాని పేరును సిఫారసు చేస్తామని చెప్పారు.

# పదేళ్ల బాలికపై స్కూలు ప్రిన్సిపల్ అత్యాచారం

**బెంగళూరు, ఆగస్టు 5:** రాయడం, చదవడం అంతగా రాని ఒక పదేళ్ల బాలికపై ప్రైవేటు స్కూలు ప్రిన్సిపాల్ అత్యాచారం చేసినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు. ఈమేరకు ప్రిన్సిపాల్‌ను పోక్సో చట్టం కింద అరెస్టుచేసినట్లు వెల్లడించారు. స్కూలు ప్రాంగణంలోనే ఈ పదేళ్ల బాలికకు చదువుపేరుతో మాయమాటలు చెప్పి పక్కనే ఉన్న ఇంటికి తీసుకెళ్లి లైంగింకగా లోబరుచుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. వాస్తవానికి ఆబాలిక డిస్లెక్సియా అంటే రాయ డం, చదవడంలో అంత నేర్పరితనంలేని రుగ్మతతో బాధపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఉదయం 11నుంచి ఒంటిగంట మధ్యలో ఈ సంఘటన జరిగిందని, ఇంటికి వచ్చిన వెంటనే సాయంత్రం నాలుగుగంటలకు ఆమె తల్లి బాలిక ప్రైవేటు భాగాలనుంచి రక్తం వస్తుండటం గుర్తించి బెలినస్ ఛాంపియన్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలుచేయించింది. ఆసుపత్రి వైద్యులు అత్యాచారం జరిగినట్లు గుర్తించి వర్తూరుపోలీసులకు రాత్రి ఏడుగంటలకు సమాచారం ఇచ్చారని వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. స్కూలు పక్కనే ఉన్న తన ఇంటికి బాలికను తీసుకవెళ్లి లైంగిక దాడిచేసాడని, సంఘటన ప్రాంతంలోనే బాలిక నిందితుడిని గుర్తించిందని పోలీసులు తెలిపారు. గడచిన పదేళ్లుగా నిందితుడు ఇదేప్రాంతంలో స్కూలు నడుపుతున్నాడని, తన భార్యతో కలిసి 23 ఏళ్లుగా అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. ఆతనికి ముగ్గురు కుమార్తెలు కాగా అందరూ అమెరికాలో స్థిరపడ్డారని పోలీసులు తెలుసుకున్నారు.



శనివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

## ప్రభుత్వానికి ఉద్యోగులే గుండెకాయ

### స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఉద్యోగ సంఘాల నేతలు

**హైదరాబాద్, ఆగస్టు 5 , ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులు గుండెకాయ లాంటి వారని, ఉద్యోగులు క్షేత్రస్థాయిలో పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతోనే రాష్ట్రంలో మంచి ఫలితాలు వస్తున్నాయని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారులు(టీఎన్‌జీవో) ప్రతినిధులు శనివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో స్పీకర్‌తో మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో మర్యాద పూర్వకంగా కలిశారు. టీఎన్‌జీవో కేంద్రసంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌తోపాటు 33 జిల్లాల టీఎన్‌జీవో సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు స్పీకర్‌తో భేటీ అయ్యారు. ప్రజాస్వామ్యంలో పథకాలను తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే కార్యనిర్వాహక వ్యవస్థలోని వారే ఉద్యోగులని స్పీకర్ పోచారం గుర్తు చేశారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత మరువలేనిదని, ఉద్యోగులు తమ ఉద్యోగాలను ఫణంగా 42 రోజులు సమ్మె చేసినట్టు గుర్తు చేశారు. తాను కామారెడ్డిలోని టీఎన్‌జీవో భవనానికి రూ. 30 లక్షలు మంజూరు చేశానని ఈ భవనాన్ని త్వరలోనే ప్రారంభించుకుందామన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలను సమానంగా గౌరవిస్తూ మేలు చేస్తున్నారని, ఆర్‌టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడం గొప్ప విషయమన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 5:** తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా,స్వరాష్ట్ర సాధన కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్,తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగం,సేవలను సిఎం కెసిఆర్ గుర్తు చేసుకున్నారు. సకల జనుల సంక్షేమం, సబ్బండ వర్గాల సమానత్వం కోసమే తెలంగాణ స్వరాష్ట్రమని తెలిపిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేస్తున్నదని సిఎం కెసిఆర్ తెలిపారు. రాష్ట్రాన్ని సాధించిన తొమ్మిదేళ్ల కాలంలోనే సాగునీటి రంగం, వ్యవసాయం,విద్యా,వైద్యం వంటి పలు రంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ నేడు దేశానికే ఆదర్శంగా తెలంగాణ పాలన సాగుతోందని, అలాగే సామాజిక ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తోందని సిఎం తెలిపారు. వ్యవసాయ రంగం నుంచి ఐటీ టెక్నాలజీ రంగాల వరకు అన్ని రంగాల్లోనూ తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని చెప్పారు. ప్రపంచ దేశాలు కూడా ఇవాళ తెలంగాణ వైపు చూసేలా అభివృద్ధి సాక్షాత్కార్యమైందన్నారు. బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న సకల జనుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని సిఎం కెసిఆర్ తెలిపారు.

## మణిపూర్‌లో ప్రభుత్వ ప్రాయోజిత హింస

### బ్రిటిషర్లను అనుసరిస్తున్న బిజెపి

### విభజించి ఓట్లు దండుకోవడం వారి విధానం

### శాసనమండలిలో ఎంఎల్‌సి కవిత ధ్వజం



**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మణిపూర్‌లో రెండు గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి చలి కాచుకుంటున్నారని ఇది ముమ్మాటికి డబుల్‌ఇంజన్ ప్రభుత్వ ప్రాయోజిత హింసనే అని ఎమ్మెల్సీ కల్వకుంట కవిత మండిపడ్డారు. శనివారం శాసనమండలిలో లఘు చర్చ సందర్భంగా మహిళలపై జరిగిన లైంగిక దాడులను హత్యలను ఆమె తీవ్రంగా గర్హించారు. మణిపూర్ అల్లరులను కట్టడి చేయడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆక్షేపించారు. బిజెపి విభజించి ఓట్లుదండుకొని పాలించాలనే వైఖరితో భిన్నత్వంలో ఏకత్వం అనే బంధం ప్రమాదంలోకి నెట్టివేయబడుతుందని ఆమె ఆవేదన చెందారు. బ్రిటీషర్లను బిజెపి అనుసరిస్తూ గిరిజన జాతులపై దాడులు పెంచినదని ఆమె ఆరోపించారు. శాసనమండలి కాంగ్రెస్ నాయకుడు టి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మణిపూర్ గతంలో ఎన్నడూ లేని విధంగా రాజ్యాంగవిచ్ఛిన్నంకు పాలకులు పాల్పడ్డారని ఆవేదన చెందారు. ఇలాంటి రాజ్యహింసను భారత సమాజం ఎప్పుడు జరగలేదని దానికి చోటు కూడాలేదని ఆయన అన్నారు. శాసనమండలిలో మణిపూర్ అంశంఖండిస్తూ తీర్మాణం చేయాలని సానుభూతి తెలుపడంతో సరిపోదని ఆయన అభిప్రాయం వ్యక్తీకరణ చేశారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడి చోద్యం చూస్తున్నాడని అవహేళన చేశారు. తెలంగాణలో గిరిజన ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదని ఆమె వివరించారు. తెలంగాణలో ఇలాంటి విభజన తీసుకొని రావడానికి కొన్ని శక్తులు పొంచి వున్నాయని ప్రజలు అప్రమత్తంగా వుండాలని విచ్ఛిన్నరకరశక్తుల ఆటలు సాగనివ్వకుండా ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆమె కోరారు.

# నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్య

### శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 5 , ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పంచాయితీలో చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో శనివారం జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులను మళ్లిస్తోందని, అదే సమయంలో పంచాయితీల్లో చేసిన పనులకు బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. పంచాయితీల్లో చేపట్టిన పనులకు అప్పులు చేసి సర్పంచ్‌లు వాటిని పూర్తి చేస్తున్నారని చెప్పారు. అయితే వాటికి బిల్లులు విడుదల చేయకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక సమస్యలతో మానసిక వ్యధతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పలు సంఘటనలను గుర్చి సభ దృష్టికి తీసుకువచ్చారు. మరికొందరు ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన వాటిని ఉదహరించారు. అలాగే వివిధ పనులకు ప్రభుత్వం, భూస్వాముల భూములను తీసుకోకుండా బలహీనవర్గాల వారి భూములను లాక్కోవడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో పంచాయితీలకు కేంద్రం ఇస్తున్న నిధులను కరెంటు బిల్లులు తదితర వాటికి మళ్లిస్తున్నారని ఇది కరెక్ట్ కాదన్నారు. పంచాయితీలను ఇబ్బంది పెట్టకుండా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణ ప్రగతి అంటున్నారని, ట్రాక్టర్ డ్రైవర్లకు కూడా జీతాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. కేంద్ర నిధుల విడుదల విషయమై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని సూచించారు. పట్నాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరానికి ఇతర ప్రాంతాల నుండి ఉపాధికై వస్తుంటారని తెలిపారు. హైదరాబాద్‌ను డల్లాస్‌లా మారుస్తామని ప్రభుత్వం అంటోందని, ఉపాధి అవకాశాలపై దృష్టిసారించడం లేదని చెప్పారు. ఏం చేసినా కాంగ్రెస్ హయాంలోనే చేశామని తెలిపారు. తమ హయంలో ప్రధానంగా హైదరాబాద్‌లో వివిధ సంస్థలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించామని, అలాగే నగరానికి అభివృద్ధి చేశామని వివరించారు. కానీ హైదరాబాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకోవడం సరికాదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి మీ వల్ల కాదని, మా వల్ల అని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్‌ను 30 ఏళ్లకు ఒక ప్రైవేట కంపెనీకి దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తుకు ఉపయోగపడే పనులు చేయకుండా వచ్చే 30 ఏళ్ల ఆదాయాన్ని ఇప్పుడే వసూలు చేసే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే కాంగ్రెస్‌కు ఆదాయం ఎలా వస్తుందని నిలదీశారు. అంతేకాకుండా హైదరాబాద్ లో ఆదాయం పెరుగుతోందని, దాన్ని ప్రభుత్వానికి దక్కనీయకుండా ప్రైవేట సంస్థకు అప్పగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పల్లె, పట్టణ ప్రగతిపై వాడివేడి చర్చ

### పత్రికా కథనాలను ప్రస్తావించిన భట్టి

### క్షమాపణ చెప్పాలన్న మంత్రులు

**హైదరాబాద్, ఆగస్టు 5 , ప్రభాతవార్త:** పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో వాడీ వేడీగా చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య మాటల తూటాలు పేలాయి. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో శనివారం స్వల్పకాలిక చర్చ జరిగింది. ఇందులో కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క మాట్లాడుతుండగా పలుమార్లు మంత్రులు, అధికారపక్ష సభ్యులు అడ్డు తగలడంతో వారి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. భట్టి మాట్లాడుతూ పంచాయితీలకు నిధులు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి పెట్టిన సొమ్ము రాక పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రస్తావించారు. ఇందుకు రాష్ట్రంలో పలువురు సర్పంచ్‌లు మృతి చెందిన సంఘటనలను ఉదహరించారు. దీనిపై సభలో అధికార పార్టీ సభ్యులు నినాదాలు చేశారు. శాసనసభా వ్యవహార మంత్రి ప్రశాంతరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తమ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కొన్ని పేపర్లు రాసినవాటని తెచ్చి వాటిపై మాట్లాడటం బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకునికి సరికాదన్నారు. ప్రతిపక్ష నాయకుని పాత్రా అది అని నిలదీశారు. భట్టి మాట్లాడుతూ నిధులు విడుదల చేయకపోవడంతో సర్పంచ్‌ల మానసిక వ్యధను సభ దృష్టికి తీసుకువస్తుండగా అడ్డు తగలడన సరికాదన్నారు. దీనికి మరో మంత్రి దయాకర్‌రావు స్పందిస్తూ తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇతర రాష్ట్రాల్లో పంచాయితీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, తెలంగాణలో నెంబవర్ వన్‌గా అభివృద్ధి జరిగిందని చెప్పారు. తాము ఇచ్చిన ట్రాక్టర్ల ద్వారా ఒక్కో సర్పంచ్ 25 లక్షల రూపాయల వరకూ సంపాదించి వాటితో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. పంచాయితీలను నాశనం చేసింది కాంగ్రెస్ కదా అని నిలదీశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల బాలకృష్ణ మాట్లాడుతూ శవాలను రాజకీయం చేస్తూ నీచ చరిత్ర కాంగ్రెస్‌దన్నారు. తమ పరిధిలోని సర్పంచ్ అనారోగ్య పరంగా మృతి చెందారని, వైద్యానికి తాను లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం చేశానని చెప్పారు. దాన్ని పంచాయితీలకు నిధులు విడుదల చేయకపోవడంతోనే ఆత్మహత్య చేసుకున్నారని చెప్పడం శవాలను కూడా రాజకీయం చేయడమేనని, ఇది సంస్కారం అనిపించుకోదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో పల్లె కన్నీరు పెట్టిందని చెప్పారు. మరోసారి మంత్రి ప్రశాంతరెడ్డి మాట్లాడుతూ సభను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. భట్టి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శవాల మీద రాజకీయం చేయడం కాంగ్రెస్‌కు ఎంత మాత్రం మంచిదికాని తెలిపారు. నిధులు లేక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, సభకు క్షమాపణ చెప్పాల్సిందేనని పట్టుపట్టారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లేని వాటిని, సత్యదూరమైన అంశాలను ప్రస్తావించడం సరికాదని మందలించారు. సర్పంచ్లపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. భట్టి మళ్లీ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మృతి చెందారని అంగీకరించడాన్ని తాను స్వాగతిస్తున్నానని, తాను కూడా అదే విషయాన్ని చెప్పానని అన్నారు. పత్రికల్లో వచ్చిన సమాచారం ఆధారంగా తాను సభ దృష్టికి తీసుకువచ్చానని, అవి తప్పయితే వాటిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారనో చెప్పితే తన వ్యాఖ్యలను వెనుక్కి తీసుకుంటానని సవాల్ చేశారు. మరో మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జోక్యం చేసుకుని పాదయాత్ర చేసి అలసిపోయిన భట్టి ఏదో ఏదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య క్లారిటీ లేదని, నిధులు ఇవ్వడం లేదంటారు, మళ్లీ పనుల కోసం భూములు తీసుకుంటున్నారని మీరే అంటున్నారని నిలదీశారు. గాంధీ భవన్‌లో మీమీద గోతులు తవ్వుతున్నారు చూసుకోండని అన్నారు.

## హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించనున్న కెసిఆర్

### అబద్ధపు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే వివేకానంద్



**హైదరాబాద్ (దుండిగల్), ఆగస్టు 5, ప్రభాతవార్త :** ప్రజాశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కెసిఆర్ చరిత్ర సృష్టించబోతున్నారని ఎమ్మెల్యే వివేకానంద్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మౌళిక సదుపాయాల కల్పన, పల్లెప్రగతి, పట్టణప్రగతి ఫలితా లపైన చర్చలో భాగంగా ఆయన అసెంబ్లీలో ప్రసంగించారు. ఉద్యమ నాయ కుడు, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలో నిరంతరంగా విద్యుత్ సరఫరా, ఇంటింటికి మంచినీరు, గ్లోబల్‌సిటీ అయిన హైదరాబాద్ నగరంలో 10 లక్షల సిసి కెమెరాలు, రూ,3866 కోట్లతో సివరేజ్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ నగరం దేశం లోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. మంత్రి కెటిఆర్ నాయకత్వంలో పెట్టుబడుల విషయంలో హైదరాబాద్ గ్లోబల్‌సిటీగా రూపాంతరం చెంది ప్రపం చంతో పోటీపడే స్థాయికి చేరిందన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ నుండి జెఎన్‌టియు వరకు ఫ్లైఓవర్ నిర్మాణాం చేసి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని ప్రతిపక్షపార్టీలు రాజకీయ మనుగడ కోసం చేసే అబద్ధపు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# 'గిరిజన బంధు' అమలు చేస్తాం

### పోడు వ్యవసాయ భూములకు

### రూ. 714 కోట్లు 'రైతుబంధు' మంజూరు

### ఎమ్మెల్సీ కవిత లఘుచర్చపై మంత్రి సత్యవతిరాథోడ్



**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** గిరిజన సామాజిక ఆర్థిక అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కట్టుబడి వున్నారని గిరిజనబంధు' పథకంను అమలు చేస్తామని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రకటించారు. శనివారం శాసనమండలిలో గిరిజన సంక్షేమం, పోడుభూములపై అధికారపార్టీకి చెందిన సభ్యురాలు కల్వకుంట్ల కవిత లఘు చర్చను లేవనెత్తగా గిరిజన శాఖ మంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రంలో గిరిజనులు పోడు సాగు చేసుకుంటున్న నాలుగు లక్షల ఎకరాలకు పైగా భూమికి యాజమాన్యం హక్కులు కలిపించామని, అంతే కాదు 714 కోట్ల రైతు బంధు కూడా విడుదల చేశామని సత్యవతి రాథోడ్ తెలిపారు.ఆయా భూములకు త్రీఫేజ్ కరెంటు ఇవ్వడానికి వీలుగా 123 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేశామని మంత్రి చెప్పారు గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కలిపిస్తూ జివో 33 ను ముఖ్యమంత్రి జారీ చేశారని ఆమె తెలిపారు. పోడుభూముల ఉద్యమంలో 11902 కేసులు నమోదైనాయని డిఎఫ్ఓ పరిధిలో వున్నవి ఎత్తివేశామని 5399 గిరిజనులపై ఉన్న కేసులు కోర్టులో ఉన్నందున ఇపుడే వాటిని ఎత్తివేయడం సాధ్యంకాదని కేసులు దశలవారిగా విరమించుకుంటామని ఆమె తెలిపారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ 2017లో తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలనేచట్టంచేసి ఆచరణలో పెట్టిందని, ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా న్యాయం పొందుతున్నారని పోడుభూములపై యాజమాన్య హక్కు కలిపించడమే దీనికి ప్రబల ఉదాహరణగా పేర్కొన్నారు.రూ. 22 కోట్లతో సేవాలాల్ భవనం హైదరాబాద్‌లో కట్టారని, కొమురంభీం పేరుతో జోడోఘాట్ అభివృద్ది చేశారని స్తోత్కర్షలు చెప్పుకున్నారు. గిరిజన యువతులకు కళ్యాణలక్ష్మీ పథకం కింద 1336 కోట్ల రూపాయలు పంపిణీ చేసింది కెసిఆర్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరాకు 341 కోట్లు ఖర్చు చేసినట్లు ఆమె తెలిపారు. మీర్జా రియాజుల్‌హసన్ ఎఫెండీ మాట్లాడుతూ 3146 గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా వ్యవస్థీకరణచేసి వారి గ్రామాల్లో వారే పాలన చేసుకొనే అవకాశం కల్పించారని తెలిపారు.

# హరితహారానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నార. హరితవనాల పెంపుపై శాసనసభలో ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, కోరుకంటి చందర్, సైదిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రిస సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం విజవంతంగా కొనసాగుతుందన్నారు. ఎనిమిది సంవత్సరాలలో రాష్ట్రంలో అటవీ విస్తీర్ణంలో గణనీయంగా పెరిగిందన్నారు. 2015 నుంచి 2021 వరకు తెలంగాణ రాష్ట్రంలో 7.7శాతం పచ్చదనం పెరిగినట్లు ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించిందన్నారు. 1721 చదరపు కిలోమీటర్ల 4,25,259 ఎకరాలు, పచ్చదనంలో సంచిత పెరుగుదల ఉందన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా 284 కోట్ల మొక్కలను నాటామని 13.44 లక్షల ఎకరాలలో అంతరించిపోయిన అడవులను పునరుజ్జీవింప చేశామన్నారు.

పచ్చదనం పెంపులో భాగంగా హరిత బడ్జెట్, హరిత నిధిలాంటి అనేక వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 283.82కోట్లు ఖర్చు చేయగా, హరితహారం నిర్వహణ కోసం ఇప్పటి వరకు రూ.11,095కోట్లు, బ్లాంక్ ప్లాంటేషన్ 2.03లక్షల ఎకరాలు పూర్తిచేసామన్నారు. క్షీణించిన అటవీ ప్రాంతాల చుట్టు కందకాలను 10,980 కిలో మీటర్లు తవ్వకాలు చేసినట్లు, రహదారి వనాలు 8206 కిలోమీటర్లు, పట్టణ ప్రాంత అటవీ ఉద్యానవనాలు అర్బన్ ఫారెస్టు పార్కులు 109, ప్రజలకు 73 పార్కులు అందుబాటులో వచ్చాయన్నారు. రాష్ట్రంలో 164 హరితవనాలు ఉండగా, 1.71లక్షల ఎకరాలు పురోగతి సాధించాయని, 1.16కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 14,864 నర్సరీలు ఏర్పాటు చేయగా, వాటిలో 30.29కోట్ల మొక్కలను పెంచగా, 2023 సీజన్‌లో 11.29కోట్ల మొక్కలను నాటే లక్ష్యంగా ఉండే 9.02కోట్లు నాటినట్లు, 2024లో 20.02 మొక్కలను నాటే లక్ష్యాన్ని విధించుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

## 12న సిపిఎస్ చలో హైదరాబాద్

### ఒపిఎస్ అమలు కోసం కొనసాగుతున్న ఉద్యమం

**హైదరాబాద్, ఆగస్టు 5 , ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంట్రీబ్యూటరీ పెన్షనన స్కీమ్(సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ చేపట్టిన చలో హైదరాబాద్‌కు హైకోర్టు ఉద్యోగులు తమ సంపూర్ణ మద్ధతును ప్రకటించారని సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఇటీవల 16 రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రతో రాష్ట్రంలోని సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులు ఏకమై ఒకే అంశం సీపీఎస్‌ను రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ కల్పించాలని, అభీ నహితో కభీ నహి నినాదంతో ఏకమయ్యారని తెలిపారు.




ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



యుక్తా సత్యప్రసాద్‌కు సంస్కృతి పురస్కారమందిస్తున్న సుప్రీంకోర్టు మాజీ సిజె ఎన్వీరమణ, కిషన్‌రావు, బుద్ధప్రసాద్ తదితరులు

# తెలుగు భాష, సంస్కృతి విస్తృతికి జాతీయస్థాయి విశ్వవిద్యాలయం అవసరం

- సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి ఎన్‌వి రమణ
- లండన్ యుక్తా వ్యవస్థాపక ఛైర్మన్ కిల్లి సత్యప్రసాద్‌కు తెలుగు విశ్వవిద్యాలయ సంస్కృతి పురస్కార ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 5, ప్రభాతవార్త :** దేశంలో సంస్కృతం, హిందీ, పాశ్చాత్య భాషలకు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పడినట్లుగా తెలుగుభాష, సంస్కృతిని విస్తృతస్థాయిలో భవిష్యత్ తరాలకు అందించడానికి జాతీయస్థాయిలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతదేశ సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ఎన్వీ రమణ అన్నారు. ప్రస్తుత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆశించిన స్థాయిలో లేదని, త్వరలో బాచుపల్లిలో వందెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కాబోతున్న తెలుగు విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా మార్చాల్సి ఉందని, తెలుగుభాషపై మక్కువ కలిగి భాషకు ఎనలేని కృషిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన మండలి వెంకట కృష్ణారావు పేరున మండలి బుద్ధప్రసాద్ విశ్వవిద్యాలయంలో నెలకొల్పిన సంస్కృతి పురస్కార ప్రదానోత్సవం 2023 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ డా. నూతనపాటి వెంకటరమణ విశిష్ట అతిథులు బి.వినోద్‌కుమార్, డా. మండలి బుద్ధప్రసాద్, డా. గుజ్జుల రవీంద్ర తదితరులతో కలిసి యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసోసియేషన్ (యుక్తా) లండన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిల్లి సత్యప్రసాద్‌ను ఘనంగా సత్కరించి తెలుగు విశ్వవిద్యాలయ సంస్కృతి పురస్కారం ప్రదానం చేసి ప్రసంగించారు. మనిషికి భాష, సంస్కృతి మూలమని, అవిలేనిదే మనుగడలేదని, భాష, చరిత్ర, సంస్కృతి కోసం కృషిచేసిన పాలకులను జాతి ఎన్నడూ మరువరాదని, వృత్తిధర్మంలో తనకురాని గుర్తింపు వివిధ వేదికలపై తెలుగుభాష పరిరక్షణకు మాట్లాడిన సందర్భంలో విశేషంగా వచ్చిందంటూ విదేశాలలోని తెలుగువారికి వివిధ సాంకేతిక మాధ్యమాల ద్వారా తెలుగుభాషను నేర్పించాల్సిన అవసరం ఉందని జస్టిస్ రమణ స్పష్టం చేశారు.

ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో రాష్ట్రేతర తెలుగు సంస్థలకు తెలుగు విశ్వవిద్యాలయం తెలుగుభాషా, సంస్కృతి ఔన్నత్యాన్ని పెంచే సాహిత్యాన్ని అందించడమే కాకుండా ఆయా సంస్థలతో ఒప్పందం చేసుకుని తెలుగుభాష, బోధన పరివ్యాప్తికి కృషిచేస్తుందని తెలిపారు. బి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానాన్ని విద్యార్థులకు మాతృభాషల్లో అందుబాటులో ఉంచితే దేశం మరింతగా అభివృద్ధిపథంలో పయనిస్తుందని, భవిష్యత్‌రంలో అన్నిరంగాలలో భారత్ నిర్మాణాత్మక భూమికను పోషిస్తుందని, ప్రాంతీయ భాషలపట్ల భారత ప్రభుత్వం శ్రద్ధపెట్టడంలేదని అభిప్రాయపడ్డారు. సంస్కృతి పురస్కారాన్ని ఏర్పాటు చేసిన మండలి బుద్ధప్రసాద్ ఉభయ తెలుగురాష్ట్రాల్లోని తెలుగువారికన్నా ప్రవాశాంధ్రులకే తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాలపై మక్కువ ఎక్కువగా కనిపిస్తోందని, భాషా సంస్కృతి పునరుజ్జీవం కోసం పాటుపడుతున్న అంతర్జాతీయ తెలుగు సంఘాలను అభినందించారు. ఈ కార్యక్రమానికి మండలి వెంకటకృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం సంచాలకురాలు ఆచార్య వై.రెడ్డి శ్యామల సమన్వకర్తగా వ్యవహరించగా, సంస్థ కోఆర్డినేటర్ డా. విజయపాల్ వందన సమర్పణ కావించారు.

## అన్ని గురుకులాల్లో ఏకరూప పాలన అమలు చేయాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** అన్ని గురుకులాల్లో ఏకరూప పాలన అమలుచేయాలని, గురుకులాలలో నెలకొన్న సమస్యలు పరిష్క రించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇంది రాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో అత్యున్నత ఫలితాలు సాధిస్తున్న గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులపై మానసిక వత్తిడి తగ్గించాలన్నారు. మూడు రోజులుగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, కానీ సమావేశాల్లో విద్యారంగంపై ఇంత వరకు చర్చ జరగలేదని తెలిపారు. కాంట్రాక్ట్ ఉపాధ్యా యులను రెగ్యులర్ చేయాలని, తాత్కాలిక ఉపాధ్యాయులకు బేసిక్‌పే చెల్లిం చాలని, బిసి గురుకుల పాఠశాలల సమయాలను ఇతర సొసైటీలతో సమా నంగా మార్చాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ధర్నాకు హాజరై సంఘీభావం తెలిపారు. గురుకుల ఉపాధ్యాయుల సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ అన్ని గురుకులాలకు కామన్ డైరెక్టరేట్ ఏర్పాటుచేయాలన్నారు. ఈ మహాధర్నాలో సీఐటియూ నాయకులు డి.జి.నరసింహారావు, టీఎస్ యూటీఎఫ్ నాయకులు టి.లక్ష్మారెడ్డి, సింహాచలం, పి.మాణిక్‌రెడ్డి, గురుకులాల ప్రతినిధులు ఎస్. శ్రీజన, ఎన్.రజశ్రీ వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన గురుకుల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# 'వర్క్‌ఫ్రం హోం' తెస్తా

## ఏపిలో వచ్చేది టిడిపి ప్రభుత్వమే..

## హైటెక్ సాంకేతికతను అందరికి అందుబాటులోకి తెస్తా

## శ్రీకాళహస్తి బహిరంగ సభలో చంద్రబాబు



శనివారం శ్రీకాళహస్తి బహిరంగసభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే. నాడు హైదరాబాదును హైటెక్‌గా మార్చాను. అలాగే ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చి దిద్దాలనుకున్నా.కానీ అమ్మ చెల్లెల్లు,తమ్ముళ్లు గుర్తించలేదు.రాబోవు రోజుల్లో ప్రపంచ దేశాలను ఆకర్షిస్తాం. 'ఆంధ్ర ప్రదేశ్‌'లోని విజ్ఞానాన్ని సద్వినియోగం చేయడానికి 'వర్క్ ఫ్రం హోం' వ్యవస్థను తెస్తామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అశేష జనవాహిని ఉద్దేశించి సుమారు గంటన్నర సేపు చంద్రబాబునాయుడు అనర్గళంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభను ఏర్పాటు చేశారు.

**యువకులకు 20లక్షల ఉద్యోగాలు:**

రాబోవు రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికా రంలోకి వస్తుందని వచ్చిన తరువాత చదువుకున్న పిల్లలకు 20లక్షల ఉద్యోగాలు అందిస్తాం. మన పిల్లలు అమెరికా వెళ్లి అక్కడ అమెరికన్ల కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. మన సంపదను మన ప్రాంతం నుండే ఉండి ప్రపంచ దేశాల్లో పేరు ప్రఖ్యాతుల్ని చాటుతాం. అందుకే రాబోవు రోజుల్లో 'వర్క్ ఫ్రం హోం' వ్యవస్థను అమలుచేస్తామని చంద్రబాబునాయుడు వివరించారు. 2047లో భారతదేశం నెంబర్ వన్ అవుతుందని, ప్రపంచం లోనే భారతీయులు ఉంటారని తెలిపారు.అందులో 30శాతం తెలుగు జాతి ఉంటుందన్నారు.పిల్లల భవిష్యత్తు నా బాధ్యత. జాబ్ రావాలంటే బాబు రావాలి. నాడు నేను టెక్నాలజిని తీసుకొస్తే నేడు పరిపాలిస్తున్న దుర్మార్గుడు దానిని దుర్వినియోగం చేస్తున్నాడు.ముఖ్యమంత్రి సంతకాలను డిజిటల్‌లో ఫోర్జరీ చేస్తే పట్టించుకోలేదంటే ఈ పరిపాలనలో అవినీతి ఎలా ఉందో గుర్తించుకోవాలన్నారు.

# తెలంగాణలో కర్ణాటక తరహా ఎన్నికల ప్రచారం

## కాంగ్రెస్ పొలిటికల్ ఆఫైర్స్ కమిటీ కన్వీనర్ షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ గెలవడానికి కర్నాటక తరహా ప్రచారం చేయాలని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఆదేశించారని కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పిఎసి) కన్వీనర్ షబ్బీర్ అలీ తెలిపారు. గాంధీ భవన్‌లో కెసి వేణుగోపాల్‌తో మంతనాలు జరిపిన అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు నాలుగు పార్లమెంటు పరిధిలో బహిరంగ సభలు నిర్వహించాలని కెసి వేణుగోపాల్ నిర్ణయించారని ఆయన చెప్పారు. జహిరాబాద్, మహబూబ్‌నగర్, నల్లగొండ పార్లమెంట్ పరిధిలో బహిరంగ సభలు నిర్వహిస్తామని షబ్బీర్ వివరించారు.ఒక్కొ సభకు ఒక్కో ముఖ్యనేతలు వస్తారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో భూముల స్కాంలు జరుగుతుందని దీనిపై చార్జ్‌షీట్ వేయడంతో ప్రజల దృష్టిని ఆకర్షించాలని వేణుగోపాల్ పార్టీ నాయకులకు దిశను నిర్ధేశించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి అపూర్వరావు

# మిర్యాలగూడలో వాహనాల దొంగల అరెస్ట్

## రూ.కోటి విలువైన ఏడు కార్లు, ఏడు ద్విచక్రవాహనాలు స్వాధీనం: ఎస్‌పి అపూర్వరావు

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 5, ప్రభాతవార్త:** ఇద్దరు వాహన దొంగలను అరెస్ట్‌చేసి రూ.కోటి విలువ గల ఏడుకార్లు, ఏడు ద్విచక్రవాహనాలను శనివారం మిర్యాలగూడ ఒన్,టూటౌన్ స్టేషన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్లో జిల్లా ఎస్‌పి అపూర్వరావు వెల్లడించిన వివరాల ప్రకారం..పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీకి చెందిన గుణగుంట్ల చరణ్ అలియాస్ చంటి బైక్ మెకానిక్. వ్యాసనాలకు అలవాటుపడి బైక్ దొంగతనాలు చేస్తున్నాడు. శనివారం ఈదులగూడెంలో పోలీసులకు పట్టుబడగా విచారణలో 7 బైక్‌లు దొంగిలించినట్లు తేలింది. అదే విధంగా పట్టణంలోని అశోక్‌నగర్‌కాలనీకి చెందిన షేక్ వాజిద్ తెలిసిన వారి వద్ద కిరాయికి కార్లు తీసుకొని ఇతరులకు విక్రయించే వాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి 7కార్లు రికవరీ చేసినట్లు వెల్లడించారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి సూచనల మేరకు సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావులు ప్రత్యేక బృందలుగా నిందితులను గుర్తించి వాహనాలను రికవరి చేశారు. కేసులను చేదించిన ఎస్ఐ శివతేజ, ఎఎస్ఐ వెంకటేశ్వర్లు(విటి), సిహెచ్ వెంకటేశ్వర్లు, నాగరాజు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణ, రవికుమార్, బుచ్చిరెడ్డి, అదేమ్మ, సర్ధార్, శిల్పలకు రివార్డు అందజేసి ప్రశంసించిన జిల్లా ఎస్‌పి అపూర్వరావు అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐ కృష్ణయ్య, ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడి విద్యార్థులు శాసన మండలి సందర్శన

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు శనివారం శాసనమండలిని సందర్శించారు. ఎమ్మెల్సీలు కవిత,వాణీ దేవి విద్యార్థులకు స్వాగతం పలికారు. మండలి పనితీరును కవిత వివరించారు. మండలి ఛైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి వారితో ముచ్చటించారు. నేటి బాలలు రేపటి పౌరులని వారికి చట్టసభలపై అవగాహన కలిపిస్తే రేపటి ప్రజాస్వామ్య సాధానికి పునాదులుగా ఎదిగి ప్రజలకు నాయకత్వం అందిస్తారని కవిత విశ్వాసం వ్యక్తీకరణ చేశారు.

# పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధులు ఇవ్వని కేంద్రప్రభుత్వం

- పూర్తిగా రాష్ట్రమే భరిస్తుంది
- శాసనమండలిలో ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు సంబంధించి కేంద్రం ఇవ్వాల్సిన నిధులను ఇవ్వడం లేదని.. వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాసనమండలిలో తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు శాసనమండలి ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలను చేపట్టనున్నట్లు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. కేంద్రం ఎస్సీలకు ఇచ్చే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌ను ఇస్తుందా? ఇస్తే? ఎంత ఇస్తుందని సభ్యులు ఎంఎస్ ప్రభాకర్‌రావు ప్రశ్నించారు. దీంతో రాష్ట్రంలో గత రెండేళ్లుగా 2021-22, 2022-23 విద్యా సంవత్సరంలో కేంద్రం ఇవ్వాల్సిన సుమారు రూ. 245 కోట్లను కేంద్రం ఇవ్వలేదని తెలిపారు. వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి సభకు తెలిపారు. రాష్ట్రంలో చేపల పంపకం, ఆక్వా ఉత్పత్తికి గత 5 సంవత్సరాలుగా ఎంత నిధులు కేటాయించారు.. వాటిలో ఎంత ఖర్చు చేశారని సభ్యులు శేరి సుభాష్‌రెడ్డి, ఎల్గందుల రమణ, తాతా మధుసూదన్‌లు ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమాధానమిస్తూ 2018-19 నుంచి 2022-23 వరకు చేపల ఉత్పత్తిని 2.94 లక్షల టన్నుల నుంచి 4.38 టన్నులకు పెంచిందని.. గత 5 ఏళ్లల్లో పెరుగుదల రేటు 5.5 శాతం నుంచి 12.4 శాతంకు పెరిగిందన్నారు. 2014 నుంచి 2022 వరకు 419.46 కోట్ల చేప పిల్లలు, 28.36 కోట్ల రొయ్య పిల్లలను నీల్ల చేసినట్టు తెలిపారు. 3,26,000 మంది మత్స్యకారులకు ప్రయోజనం చేకూర్చి రూ. 1000 కోట్ల ఖర్చుతో సమీకృత మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథకాన్ని ప్రారంభించిందన్నారు. 2014-15 సంవత్సరం నుంచి అత్యంత వెనుకబడిన తరగతుల వారికి ఎంత మందికి.. ఎంత నిధులను అందజేశారని సభ్యులు టి జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. ఇందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ సమాధానమిచ్చారు.

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన తరగతులకు 2018 నుంచి ఆర్థిక సాయాన్ని ప్రారంభించినట్టు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ సభకు తెలిపారు. 2018-19 సంవత్సరంలో 1419 మంది అర్హులైన లబ్దిదారులకు రూ. 7,09,50,000 సబ్సిడీని విడుదల చేసినట్టు తెలిపారు. 2017లో ఎంబీసీ సంస్థ కింద ఆర్థిక మద్దతు పథకాల కింద మొత్తం 13,367 దరఖాస్తులు నమోదు కాగా.. అందులో రూ. 7,09,50,000 మంజూరు చేస్తూ, 1419 మందికి రూ. 50,000 చొప్పున 100 సబ్సిడీతో విడుదల చేసినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కులవృత్తిదారులకు రూ. లక్ష ఆర్థికసాయం అందజేయడం ప్రారంభించామని.. ఇప్పటికే అర్హులైన ఎంబీసీలకు ఆర్థిక సాయాన్ని మంజూరు చేయడానికి గుర్తింపు ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి సభకు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీసీ కులవృత్తిదారులకు రూ. లక్ష ఆర్థికసాయం అందిస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం రూ. 400 కోట్లను కేటాయించినట్టు మంత్రి గంగుల తెలిపారు. ఇది నిరంతరం కొనసాగే కార్యక్రమం అని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో దళితబంధు పథకం ఎంత మందికి అమలు చేశారని.. ఎంత ఖర్చు చేశారని సభ్యుడు ఎంఎస్ ప్రభాకర్‌రావు ప్రశ్నించారు. ఇందుకు ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానమిస్తూ ఇప్పటి వరకు 38,323 మంది ఎస్సీ కుటుంబాలకు లబ్ధి పొందారని మంత్రి తెలిపారు. దళితబంధు పథకం కోసం రూ. 4441.80 కోట్లను కేటాయించగా.. వాటిలో రూ. 3870.623 కోట్లను ఖర్చు చేసినట్టు మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకు దళితబంధు పథకాన్ని అమలు చేయనున్నట్టు మంత్రి సభకు తెలిపారు.

# జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

**7న జరగనున్న ఉత్సవంలో నేతన్నల కోసం పలు కార్యక్రమాలు**

**ప్రజాప్రతినిధులకు లేఖ రాసిన మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో విప్లవాత్మకమైన కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి కె.తారకరామారావు అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనల మేరకు అన్ని వర్గాల సర్వతోముఖాభివృద్ధి కోసం అనేక అభివృద్ధి సంక్షేమం కోసం కార్యక్రమాలను ప్రారంభించుకున్నారు. ఈనెల 7వ తేదిన జరగనున్న చేనేత దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలను చేపడుతు న్నామని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు మంత్రి కెటిఆర్ లేఖ రాసారు. చేనేత, జౌళి రంగానికి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఏ ప్రభుత్వం కేటాయించని విధంగా 2016-2017 నుంచి ప్రతి సంవత్సరం ప్రత్యేక బడ్జెట్ రూ.1200 కోట్ల చొప్పున కేటాయిస్తు న్నామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శనంలో చేనేత కార్మికుల సంక్షేమం, ఉపాధి కోసం అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నామన్నారు. అప్పుల ఊబిలో చిక్కుకుని ఆత్మహత్యల పాలవతున్న చేనేత కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారికి రుణమాఫీ పథకాన్ని అమలుచేసిందన్నారు. 2010 నుంచి ఉన్న లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు 10,148 చేనేత కార్మికులకు రూ.28.97 కోట్లరుణాల నుంచి విముక్తి అయ్యారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చేనేత మిత్ర పథకం ద్వారా 50శాతం రాయితీ వస్త్రాలు, రసాయనాలు కొనుగోలుపై అందిస్తున్నాయన్నారు. చేనేత మిత్ర పథకం ద్వారా 20500 మంది నేతన్నలకు సుమారు 41.2 సబ్సిడీని నేరుగా ఖాతాలలోనే అందుకున్నారన్నారు.

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చేనేత అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాల పట్ల పలు రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయన్నారు. ఒడిశా,కర్ణాటక, మధ్యప్రదేశ్, తమిలనాడు నుంచి అధికారుల బృందాలు మన రాష్ట్రంలో పర్యటించి, మన చేనేత పథకాలను అధ్యయనం చేసి ప్రశంసించారు.

ప్రతి యేడాది జాతీయ చేనేత దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం కూడా రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో చేనేత వారోత్సవాలు జరగనున్నాయి. దీంతో పాటు ఈనెల 7 తేది నుంచి 14వ తేది వరకు పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. కేవలం సంబరాలే కాకుండా ఈ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని అనేక నేతన్న సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం ప్రకటించబోతున్నదన్నారు. చేనేత మిత్ర కార్యక్రమాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో నేతలను సమగ్ర ఆరోగ్య భీమా కార్యక్రమాన్ని చేపట్ట నున్నట్లు తెలిపారు. దీనిక ఇఅదనంగా నేతన్నకు భీమా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా కొన సాగించబోతు న్నామన్నారు. ప్రస్తుతం ఉన్న పిట్‌టూమ్స్‌ను ప్రేమ్ లూమ్స్‌గా అప్‌గ్రేడ్ చేసేందుకు తెలంగాణ చేనేత మగ్గం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించబోతు న్నామన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో చేనేత హాండ్‌క్రాఫ్ట్ మ్యూజియం, ఉప్పల్ బగాయిత్‌లో కన్వెన్షన్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. ఈ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వారితో పంచుకోవాలని ఈ సందర్భంగా మీకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందులో భాగంగా మీ పరిధిలో ఉన్న నేతన్నలతో జాతీయచేనేత దినోత్సవ సంబురాల్లో కలిసి పాల్గొని, వారి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజాప్రతినిధులకు రాసిన లేఖలో మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు.



# భాషా పండితులకు న్యాయం చేయండి

## మంత్రి కెటిఆర్‌కు ఆర్‌యుపిపి టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భాషా పండితులకు న్యాయం చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్(ఆర్‌యూపీపీ) తెలంగాణ స్టేట్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నర్సిములు శనివారం అసెంబ్లీ ఆవరణలో ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావుకి విజ్ఞప్తి చేశారు. భాషా పండితుల అప్‌గ్రేడేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, అందరికీ పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 2002 డీఎస్సీ ద్వారా ఎంపికైన హిందీ భాషా పండితులకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ వారికి పాత పెన్షన్ స్కీమ్ వర్తింప చేయాలని కోరారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో భాషా పండితులకు జరుగుతున్న నష్టాన్ని తెలియజేస్తూ అందులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కేటీఆర్‌కు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇవే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హారీష్ రావుకు విజ్ఞప్తి చేసినట్టు జగదీష్ తెలిపారు.

## నూతన విద్యావిధానం అమలు చేయమని

# అసెంబ్లీలో తీర్మానం చేయాలి

## విద్యారంగం సమస్యలపై చర్చించాలి

## నేడు చలో అసెంబ్లీ నిర్వహించనున్న ఎస్‌ఎఫ్ఐ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ కేంద్రం విద్యను కాషాయీకరణం చేయడంలో భాగంగా రూపొందించిన నూతన విద్యా విధానం-2020ని రాష్ట్రంలో అమలు చేయబోమని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే తెలంగాణలోని విద్యారంగంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేస్తూ నేడు(ఆదివారం) ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎస్‌ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. రాష్ట్రంలో గత మూడేళ్లుగా రూ. 5,177 కోట్లు పెండింగ్ స్కాలర్‌షిప్స్, మరియు పెండిగ్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదని.. మెస్ బిల్లులు విడుదల చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీల్లో ఫీజులు పెంచి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల వారిని ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు.

# ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ రద్దు చేయండి

## సిఎల్పీ నేత భట్టికి అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేయాలని, ప్రభుత్వం నేరుగా జీతాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ వెల్నెస్ సెంటర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ శాంతి కుమార్ శనివారం తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్షనేత మల్లు భట్టీ విక్రమార్కను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆరోగ్యశ్రీ మరియు ఈహెచ్ ఎస్ హెల్త్ కేర్ ట్రస్ట్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ వెంటనే పర్మినెంట్ చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని ఔట్స్‌రింగ్‌లో పనిచేస్తున్న డాక్టర్స్‌ను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అంతే కాకుండా జివో నెంబర్ 59 మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ లో డెంటల్ డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ కూడా ఇంక్లూడ్ చేయాలని అసెంబ్లీలో ఈ సమస్యలన్నింటిని ప్రస్తావించి న్యాయం జరిగేలా కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. తెలంగాణ వెల్నెస్ సెంటర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ సమీర, రిజ్వాన్ మొహమ్మద్, గొట్టిముక్కల విశ్వతేజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతివిభాగంలోనూ ఉన్నతంగా రాణించాలి

## మహీంద్ర వర్సిటీ స్నాతకోత్సవంలో

## జిఎంఆర్ గ్రూప్‌చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్న మహీంద్రయూనివర్సిటీ రెండో స్నాతకోత్సవంలో ముగ్గురు పిహెచ్‌డి విద్యార్థులకు డాక్టరేట్‌ప్రధానంతోపాటు 22 మంది ఎంటెక్, 262 మంది బిటెక్ విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలను అందించారు. స్నాతకోత్సవం సందర్భంగా ప్రముఖులు హాజరైన వేదికపై విద్యార్థులకు సర్టిఫికేట్లను పంపిణీచేసారు. ఇదే సందర్భంగా లైఫ్‌సైన్సెస్ కాంప్లెక్ ల్యాబ్, మహీంద్ర ఈ-హబ్‌ను జిఎంఆర్‌గ్రూప్ ఛైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు, శ్రీ రోణీ స్క్రూవాలాలు ప్రారంభించారు. వర్సిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రతోపాటు జిఎంఆర్ గ్రూప్ అధినేత, అప్‌గ్రాండ్ ఛైర్మన్ రోనీ స్క్రూవాలా, వినీత్ నాయర్, సిపి గుర్నాని, యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ యాజులు మేదూరి ఇతర పెద్దలు హాజరయ్యారు. విశిష్ట అతిథిగా వచ్చిన గ్రంధి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ చదువు అయిపోయిందని భావించవద్దని జీవితాంతం నేర్చుకోవాల్సిందేనని ఇదే వైఖరిని అలవరుచుకోవాలన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని నిశితంగా ఆకళింపుచేసుకోవాలని, వారికి ఇష్టమున్న విభాగాల్లోనే రాణించేందుకు తపనపడాలని సూచించారు. అప్‌గ్రాడ్ ఛైర్మన్ రోనీ స్క్రూవాలా మ ఆట్లాడుతూ తమకున్న ఇష్టమైన విభాగం ఎంపికచేసుకోవడం, స్పష్టతతో కొనసాగడం, అన్నింటినీ అనుసంధానం ప్రక్రియ అలవరుచుకోవడం, అంకితభావం, నిరంతర శ్రద్ధ, మార్పులకు అనుగుణంగా రూపాంతరం చెందాలని బోధించారు. తాను అమలుచేసిన ఆరు సూపర్‌స్కిల్స్‌ను విద్యార్థులకు వివరించారు. ఛాన్సలర్ ఆనంద్ మహీంద్ర ఈస్నాతకోత్సవాన్ని పర్యవేక్షించారు. మానవాళి వృద్ధికి టెక్నాలజీ ఎంతో కీలకమని, మానవవనరులను రీప్లేస్ చేసేందుకు టెక్నాలజీ ముఖ్యం కాదన్నారు. విద్యార్థులు తమకున్న సాంకేతికతతో కొత్త వాటిని అందిపుచ్చుకుని వారి భవిష్యత్తునునిర్దేశించుకోవాలనికోరారు.



# హైదరాబాద్ తరహాలో వరంగల్‌లో నాలా అభివృద్ధి పనులు

**రూ.250 కోట్ల ప్రత్యేక నిధులు**

**వరంగల్‌లో వరదలను అరికట్టేందుకు చర్యలు**

**నాలా కబ్జాలను తొలగించండి..**

**ఒత్తిడులకు తలొగ్గద్దు**

**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌పై మంత్రి కెటిఆర్ సమావేశం**

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నాలాలను కబ్జాల వెంటనే తలగించి కార్యక్రమాన్ని చేపట్టాలని, ఈ విషయంలో ఎలాంటి రాజకీయాలు ఒత్తిడిలకు తలగ్గొవద్దని మంత్రి కెటిఆర్ అధికారులను ఆదేశించారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్‌పైన శాసనసభ కాన్ఫరెన్సు హాల్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని మంత్రి కెటిఆర్ నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు ఎర్రబెల్లిదయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, మండలిడిప్యూటీ బండ ప్రకాష్ ముందిరాజ్, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నగర మేయర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ పనులు పురోగతి వివరాలను అధికారులు నుంచి అడిగి తెలుసుకున్నారు. వరంగల్ నగరానికి ఇప్పటికే ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇచ్చి నగర అభివృద్ధి కోసం మద్దతు అందిస్తుందన్నారు. వీటికి అదనంగా టియుఎఫ్ఐడిసి ద్వారా మరో రూ.250కోట్ల రూ॥యల ప్రత్యేక నిధులను వెంటనే విడుదల చేస్తామన్నారు. ఈ రూ.250 కోట్ల రూపాయలనిధులతో నగర ప్రజలకు తక్షణ ఉపశమనం లభించే అత్యంత కీలకమైన మౌలిక వసతులను కల్పించాలన్నారు. నగరంలో ఈ మధ్య వచ్చిన వరద సమస్యపైన ప్రత్యేకంగా సమావేశంలో చర్చించారు. భారీ వవరదల నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి వరదల రాకుండా తీసుకోవాల్సిన చర్యలపైన దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించాలని కెటిఆర్ ఆదేశించారు. వరద నివారణలో భాగంగా నాలాల అభివృద్ధి, నాలాలపైన ఉన్న అడ్డంకులను తొలగింపుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాలాలపై ఉన్న కబ్జాలను తొలగింపు విషయంలో పేద ప్రజలను ఒప్పించి, వేగంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలని ఆదేశించారు. భవిష్యత్తు వరదల్లో ప్రాణ నష్టం జరగకుండా ఉండటం కోసమే, ఈ కార్యక్రమం తీసుకుంటున్నట్లు వారికి తెలియజేయాలని సూచించారు. వరంగల్ వరదలను అరికట్టేందుకు హైదరాబాద్ నగరంలో ఏర్పాటుచేసిన ఎస్ఎన్‌డిపి కార్యక్రమం మాదిరి ఒక ప్రత్యేక కార్యక్రమం తీసుకోవాలని మంత్రిని ప్రజాప్రతినిధులు కోరారు. హైదరాబాద్‌లో చేపట్టిన నాలా డెవలప్‌మెంట్ కార్యక్రమం ద్వారా గతంలో మాదిరిగానే ఈ సారి కూడా అదే స్థాయిలో వర్షం పడినా హైదరాబాద్ ప్రజలకు వరదల నుంచి ఎంతో ఉపశమనం కలిగిందన్నారు. ఇదే తీరుగా వరంగల్ నగరానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈవిషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రి కెటిఆర్ ఇలాంటి ఒక ప్రత్యేక నాలా డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రాజెక్టు మేనేజ్‌మెంట్‌యూనిట్ ఒకదాన్ని ఏర్పాటుచేసి అవసరమైన కార్యాచరణ చేయాలన్నారు. వరంగల్ నగరంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాలోజీ ఆడిటోరియం లాంటి పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. ఎక్కువ సిబ్బందిని నియమించి, షిఫ్టులో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమాలను ఆర్థిక ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.

# ఉత్తరాఖండ్‌లో మోడీ, యోగి సోదరీమణుల పలకరింపులు

**డెహ్రాడూన్, ఆగస్టు 5:** దేశ రాజకీయాల్లోప్రస్తుతంప్రధాని నరేంద్రమోడీ సిఎం యోగి ఆదిత్యనాథ్ ద్వయం గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కుటుంబపరంగా ఎలాంటిర ఆజకీయ నేపథ్యం లేకున్నా బిజెపిలో అంచలంచెలుగా ఎదిగారు. మోడీయోగి ద్వయం గురించి ఏవిధంగా



చర్చించుకుంటామో ప్రస్తుతం వాసంతిబెన్, శశీదేవిలగురించి కూడా అలాగే మాట్లాడుకుంటున్నారు. తాజాగా ప్రధానిమోడీ సోదరి వాసంతిబెన్ ఉత్తరాఖండ్ వెళ్లిన సందర్భంగా సిఎం యోగి ఆదిత్యనాథ్‌సోదరి శశీదేవిని కలిసారు. వారిద్దరు కలిసిన విడియో తాజాగా నెట్టింట వైరల్ అవుతోంది. ఉత్తరాఖండ్‌లోని నీలకంఠ్ మహాదేవ్ ఆలయాన్ని సందర్శించేందుకు మోడీ సోదరి వచ్చారు. అక్కడే ఆమె కొఠార్ గ్రామంలో ఉంటున్న సిఎం యోగి సోదరిని కలిసారు. ఇద్దరూ అప్యాయంగా కలుసుకుని ఇద్దరూ అమ్మవారిని సందర్శించారు. బిజెపి నేత అజయ్‌నందా ఈ విడియోషేర్‌చేసారు. శశీదేవి ఓ చిన్న గ్రామంలో టీ దుకాణం నడుపుతూ నిరాడంబర జీవితం గడుపుతున్నసంగతి తెలిసిందే.

# నాగ్‌చే మిస్టర్ ప్రెగ్నెంట్... ట్రైలర్ రిలీజ్




యంగ్ హీరో సోహైల్, రూపా కొడవయూర్ హీరో, హీరోయిన్లుగా మైక్ మూవీస్ బ్యానర్‌పై అప్పిరెడ్డి, రవి రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మిస్తున్న చిత్రం మిస్టర్ ప్రెగ్నెంట్.. ఈసినిమాను దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి రూపొందిస్తున్నారు. ఈనెల 18న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ట్రైలర్‌ను కింగ్ నాగార్జున చేతుల మీదుగా ఆవిష్కరించారు.. నిర్మాత రవిరెడ్డి సజ్జల మాట్లాడారు. మా ట్రైలర రిలీజ్‌కు వచ్చిన అతిథులకుధన్యవాదాలు అన్నారు. కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయటంలో ఆయన ఎపుడూ ముందుంటారని అన్నారు. మా సినిమాకు పవన్‌కల్యాణ్ కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్ అన్నారు. కార్యక్రమంలో నిర్మాత వెంకట్ అన్నపరెడ్డి, నిర్మాత అప్పిరెడ్డి, నిర్మాత బెక్కెం వేణుగోపాల్, దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి, హీరోయిన్ రూపా కొడవయూర్, హీరో సోహైల్ మాట్లాడారు.కింగ్ నాగార్జున మాట్లాడుతూ బిగ్‌బాస్‌లో కప్పు గెలవకుండానే సోహైల్ విన్నర్ అయ్యాడని అన్నారు.. చాలా తెలివైన వాడు అన్నారు. మగవాళ్లు ప్రెగ్నెంట్ ఎలా అవుతారు. అదే సినిమాలో ఎలా చూపించారని అన్నారు. మైక్ మూవీస్‌లో ఇది నాల్గవ సినిమా.

# నిజంగా నా అదృష్టం:

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా హీరోయిన్‌గా మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం భోళాశంకర్.. ఈమూవీని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మించారు.



ఈచిత్రంలో మెగాస్టార్‌కు సోదరిగా కీర్తిసురేష్ నటించారు.. ఆగస్టు 11న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఇద్దరు స్టార్ హీరోలతో కలిసి నటించటం ఆనందంగా ఉంది.. నిజంగా గొప్ప అదృష్టం.. నాకు రజనీకాంత్ గారిసినిమా పూర్తి చేసిన తర్వాత భోళాశంకర్ నుంచి ఆఫర్ వచ్చింది. అయితే విశేషం ఏంటంటే చిరంజీవిగారితో కలిసి డ్యాన్స్ చేయటం ఎప్పటికి మర్చిపోలేని మధురానుభూతి.. అమ్మ ఆయనతో పున్నమినాగులో నటించారు. ఆసినిమా సమయంలో ఆమెకు సంబంధించి ప్రతి విషయంలో చిరంజీవిగారు పలు సలహాలు అందించారు.. అలాగే ఆయనకి కెరీర్ పట్ల ఉన్న డెడికేషన్, హార్డ్ వర్క్ గురించి అమ్మ ఎంతో చెప్పారు.. అయితే ఆ విషయాలు చిరంజీవిగారితో చెప్పినపుడు ఆమె నీకు ఇంతే చెప్పారా? అని అంటూ సరదాగా నవ్వేశారు.. ఇక నువ్వు మీ అమ్మలా కాదు. ఆమె అమాయకురాలు. అయితే నువ్వు చాలా స్మార్ట్ అంటూ సెట్స్‌లో సరదాగా మాట్లాడుతూ, చలాకీగా అందరినీ నవ్విస్తుంటారు. తమన్నాగారు ఈమూవీలో అద్భుతంగా నటించారు. ఆమె కామెడీ, అయితే సూపర్.. ముఖ్యంగా చిరంజీవిగారి కాంబినేషన్‌లో ఆమెకు వచ్చే సీన్స్ అద్భుతంగా ఉన్నాయి. అటు సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారితో జైలర్, ఇటు మెగాస్టార్‌తో భోళాశంకర్ మూవీస్ చేస్తూ హీరోయిన్‌గా మంచి పేరుతో కొనసాగుతున్నారు.

# 'చంద్రముఖి-2' టైటిల్ పాత్రలో కంగనా

టాలీవడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్‌టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ చిత్రం 'చంద్రముఖి-2.. స్టార్ కొరియోగ్రాఫర్,డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్నారు. భార బడ్జెట్ చిత్రాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను అందిస్తూ తనదైన గుర్తింపు తెచ్చుకున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్‌ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని అన్ కాంప్రమైజ్డ్‌గా సమయం ఉంటుంది. సీనియర్ ప్రొడ్యూసర్ పి.వాసు ఈచిత్రాన్ని తెరకెక్కి



స్తున్నారు. హారర్ జోనర్‌లో సరికొత్త సెన్సేనప్‌ను క్రియేట్ చేసిన చంద్రముఖి చిత్రానికి కొనసాగింపుగా ఇపుడు చంద్రముఖి-2 సినిమాను రూపొందిస్తున్న సంగతి తెలిసిందే.. బంగారు ఆభరణాలు , పలు వస్త్రాలతో చంద్రముఖీ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యిందో తెలిసిందే అన్నారు. ఈచిత్రాన్ని వినాయకచవితి సందర్భంగా విడుదల చేయనున్నామని తెలిపారు.




# పోస్ట్ ప్రొడక్షన్‌లో 'తికమక తాండ'

రామకృష్ణ, హరికృష్ణ హీరోలుగా నటిస్తున్న చిత్రం 'తికమక తాండ'.. టిఎస్ఆర్ గ్రూప్ అధినేత టిఎస్ఆర్ మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ తిరుపతి శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు.గౌతమ్‌మీనన్ , చేరన్ విక్రమ్ కె.కుమార్ వంటి దర్శకుల వద్ద కోడైరెక్టర్‌గా పనిచేసిన వెంకట్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్నో చిత్రాల్లో బాలనటిగా అలరించిన అని హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. రామకృష్ణ, హరికృష్ణ ఇద్దరు కవలలు హీరోలుగా నటించటం విశేషం... ఈసందర్భంగా నిర్మాత



తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడారు.. అర్ధవంతమైన చిత్రాలు చేయాలని సినిమాల్లోకి వచ్చానని తెలిపారు. తొలి చిత్రానికి మంచి కథ కుదిరిందని అన్నారు. నిరూప్‌కుమార్ ఇచ్చిన కథ , వెంకట్ ఎగ్జిక్యూషన్‌కు ఫిదా అయి ఈసినిమాను చేస్తున్నానని తెలిపారు.. మాటలు, సన్నివేశాలు ఎక్కడా అసభ్యత లేని కథ అన్నారు. కుటుంబ ప్రేక్షకులతోపాటు అన్నివర్గాల ప్రేక్షకులను ఈచిత్రం అలరిస్తుందని తెలిపారు. సురేష్ బొబ్బిలి సంగీతం ప్రత్యేకం అన్నారు. ఈచిత్రానికి సంబంధించి ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు .జరుగుతున్నాయని తెలిపారు. దర్శకుడు వెంకట్ మాట్లాడుతూ, 1990లో గ్రామీణ నేపథ్యంలో సాగే కథ అన్నారు. సమాజంలో ఎప్పటి నుంచో ఉన్న ఒక సమస్య , ఆ సమస్య వల్ల ఒక గ్రామం అంతా మతిమరుపు సమస్యతో బాధపడుతుంటారని, ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డారనే సామాజిక అంశంతో ఈచిత్రం తెరకెక్కుతోందని తెలిపారు. వరంగల్ జిల్లాలోని మార్మాల గ్రామంలో అందమైన లొకేషన్లలో చిత్రీకరణ చేశామన్నారు. రామకృష్ణ, హరకృష్ణ తమ పాత్రల్లో ఒదిగిపోయారని అన్నారు. వారి నటన ఈచిత్రానికి ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు.

# 'ప్రేమ్ కుమార్' అందరినీ నవ్విస్తుంది: సంతోష్ శోభన్

కెరీర్ ప్రారంభం నుంచి డిఫరెంట్ రోల్స్ చేస్తూ మరింత సమయం కేటాయిస్తానని, రైటర్ అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్‌ప్రై.లి. పతాకంపై శివప్రసాద్ ఈసనిమాను నిర్మిస్తున్నారు.. కాశీసింగ్, రుచిత సాదినేని హీరోయిన్లుగా నటిస్తున్నారు. కార్యకర్త చూపించటం రోల్ రైడా మాట్లాడుతూ, నాకు అడెక్షర్ అభిషేక్ అగవర్గాలతో .. నా




పాటకు కాకశ్య మరిపించారు. సంతోష్ శోభన్ , హీరోయిన్లు రుచిత ప్రసాద్, హీరోయిన్లు రుచితా ప్రసాద్ రాశీసింగ్,నిర్మాత సింగర్ సింగిల్ ధ్రువన్ తదితరులు పాల్గొన్నారు. రోల్ రైడా మాట్లాడుతూ, నాకు డైరెక్టు చేసిన అభిషేక్ హర్షితో సంగీత దర్శకుడు మ్యూజిక్ డైరెక్టర్ అభిషేక్ అన్నారు. గుంటూరు జిల్లా విజ్ఞానానికి నాకు డైరెక్టర్ అభిషేక్ కొంత సమయం పడుతుందని నమ్మారు. కార్యక్రమంలో రోల్ లైడా మన్నింటిపాక అభిషేక్ బచ్చన్‌మహర్షితో 2012 నుంచి పరిచయం ఉంది.. ఈసినిమాలో ప్రమోషనల్ ఖర్చుచేశారని అన్నారు. కార్యక్రమంలో రోల్‌రైడా, ఆర్ఆర్ ధ్రువన్, కాసర్ల శ్యామ్, సంగీత దర్శకుడు అనంత్ శ్రీకర్, రైటర్ అనిరుధ్ కృష్ణమూర్తి, రుచితా సాధినేని, నిర్మాత శివప్రసాద్, హీరోయిన్ రాశీ సింగ్, దర్శకుడు అభిషేక్ మహర్షి, హీరో సంతోష్ శోభన్ తదితరులు మాట్లాడారు.ఆగస్టు 19న వస్తున్న ప్రేమ్‌కుమార్ సినిమా విజయ వంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# 'దేవుడులాంటి మనిషి' పుస్తకావిష్కరణ

సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ , దేవుడి లాంటి మనిషి పుస్తకావిష్కరణ. సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం ఉదయం ఎపిలోని గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో జరిగింది. బుర్రిపాలెం గ్రామ ప్రజలు ఏర్పాటుచేసిన ఈ విగ్రహాన్ని ఆయన సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఆవిష్కరించారు.. హీరో సుధీర్‌బాబు, కృష్ణ కుమార్తెలు పద్మావతి, మంజుల, ప్రియదర్శిని, జయ, రమేష్‌బాబు భార్య మృదుల, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, నిర్మాతలు అచ్చిరెడ్డి, శాఖమూరి మల్లికార్జునరావు దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి తదితరుల పాల్గొన్నారు. ఈసందర్భంగా సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు వినాయకరావు రచించిన 'దేవుడి లాంటి మనిషి' పుస్తకాన్ని సుధీర్ బాబు ఆవిష్కరించి ఆదిశేషగిరిరావుకు తొలి కాపీని అందించారు. అనంతరం సుధీర్‌బాబు మాట్లాడారు. కృష్ణగారిలా నేను కూడ సినిమాను ఇష్టపడి, కష్టపడి ఈ రంగంలోకి వచ్చి మీ అందరి అభిమానాన్ని పొందానని అన్నారు. బుర్రిపాలెంలో జరిగిన కృష్ణ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అలాగే వినాయకరావు గారు రాసిన ఈ అద్భుతమైన పుస్తకం తన చేతులమీదుగా విడుదల కావటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రముఖ దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, కృష్ణగారు ఎప్పటికీ నెంబర్ వన్ అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి గురించి వినాయకరావుగారు ఈ పుస్తకం రాయటం అభినందనీయం అన్నారు. ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ, కృష్ణగారునిర్మాతల హీరో అర్నారు.. ఆయన నిజంగానే దేవుడులాంటి మనిషి అన్నారు. ఈ విషయాన్ని వినాయకరావు ఆ



పుస్తకంలో చక్కగా ఆవిష్కరించారిన అన్నారు.. నిర్మాత ఆదిశేష గిరిరావు మాట్లాడుతూ, బుర్రిపాలెం గ్రామంలో అన్నయ్య విగ్రహాన్ని ఆవిష్కరించటం ఆనందంగా ఉందన్నారు. అలాగే సీనియర్ జర్నలిస్టు వినాయకరావు గారు మూడేళ్లపాటు శ్రమించి అద్భుత సమాచారంతో 'దేవుడు లాంటి మనిషి' పుస్తకం రాశారన్నారు.. చరిత్రకు అద్దపటేటన ఇలాంటి పుస్తకాల అవసరం ఎంతైనా ఉందన్నారు. పుస్తక రచయిత వినాయకరావు మాట్లాడుతూ, కృష్ణగారి కోరిక మీదే ఈ పుస్తకాన్ని అదనపు హంగులతో రెండోసారి తీసుకొచ్చానని అన్నారు. అయితే ఈ పుస్తకాన్ని చూడకుండా ఆయన మనకు దూరం కావటం విచారకరమని అన్నారు. కృష్ణగారి విగ్రహావిష్కరణ సందర్భంగా ఈ పుస్తకం విడుదల అవుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

# 'రాజుగారి కోడిపులావ్' సక్సెస్‌మీట్

ఏఎంఎఫ్, కోస సినిమా బ్యానర్లపై అనిల్ మోదుగ, శివ కోన సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం రాజుగారి కోడిపులావ్.. శివ కోన ఈ్వయ దర్శకత్వంలో ఈ టీవీ ప్రభాకర్ నేహాదేశ్ పాండే , కునాల్ కౌశిక్, ప్రాచీ థాకేర్, రమ్య దేవ్, అభిలాష్ తదితరుల నటిస్తున్నారు.. సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఆగస్టు 4న విడుదలైంది.. ఈ సందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. కార్యక్రమంలో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ, విడుదలైన దగ్గర నుంచిసినిమాకు పాజిటివ్ టాక్ వస్తుందంటే దానికి కారణం మీడియానే అన్నారు. సినిమా చూడనివారు కచ్చితంగా థియేటర్లలోరాజుగారి కోడిపులావ్ ను రుచిచూస్తే కచ్చితంగా థ్రిల్‌గా ఫీలవుతారని అన్నారు. హీరోయిన్ నేహాదేశ్ పాండే మాట్లాడుతూ, అన్నిచోట్ల నుంచి సినిమాకు పాజిటివ్ స్పందన వస్తోందన్నారు. చాల సంతోషంగా ఉందన్నారు. చిత్ర నిర్మాత శివ కోన మాట్లాడుతూ, తాము ఇండిపెండెంట్లా ఇండస్ట్రీకి వచ్చి సినిమా తీశామని, వారు వెనుకపెద్ద ప్రొడక్షన్ అవధులు కానీ బడా నిర్మాతలు కానీ లేరన్నారు.



# చెలిమి తేనెలూరు చెలిమె


హితం అంటేనే స్నేహితం
హితము ఉంటేనే జీవితం
జీవి జీవుల జగతి సృష్టి
కలిసిమెలిసి ఉంచే స్నేహామృతవృష్టి
హద్దులు ఎల్లలు చెరిపి వేసి
సరిహద్దుగా తాను ఉంటుంది
ఉత్తర దక్షిణ ధృవాల ఉనికి వేరైనా
స్నేహంతో వియ్యమందుట లేదా!



జీవుల జీవితాలు వేరు వేరైనా
జీవన యానం ఒకటే గదా !
ప్రకృతి అంటే సగం సగం జంటంట
చీకటి వెలుగులు పగలు రేయిలు రోజంట
రెండిటి మధ్య దాగిన ఆ అనుబంధం
స్నేహ బంధం అని నేనంటాను
గ్రహాలు గతి తప్పకుండా చూసేది
పెనవేసుకున్న స్నేహ బంధమే !
పువ్వుల్లో దాగిన పరిమళం వలె
పరిచయంల లోనైనా పరిణయంలోనైనా
ఏ సమూహంలోనైనా దాగి ఉన్నది
స్నేహ సౌగంధ పరిమళ బంధమే !
చూడలేదా శ్రీకృష్ణ కుచేలుల చెలిమి
ఆస్తులు అంతస్తులు చూడనిది
యుగాలు గడిచినా ఇసుమంత తరగనిది
స్నేహమొకటే కలకాలం నిలుచునది
చెలిమి ఒక తరగని
మధురమైన తేనెలూరు చెలిమె !

- పి.బక్కారెడ్డి

# స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం





'స్నేహం' రెండే రెండు అక్షరాల తీయని పదం. ఆపదంలో ఏదో తెలియని అలౌకిక ఆనందం ఉంది. మధురమైన అనుభూతి ఉంది. స్నేహం అంటే నమ్మకం, గొప్ప వరం, అద్భుతం, ఇంకా చెప్పాలంటే స్నేహం భగవంతుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం. కులం, మతం, చిన్న, పెద్ద, ఆడ, మగ తేడా లేకుండా అందరిని ఒకటిగా చేస్తుంది. ఎక్కడ పుట్టారో, ఎక్కడ పెరిగారో తెలియదు. 'స్నేహం' అనే ఓ చిన్న బంధం వారిని జీవితాంతం ఒక్కటిగా ఉంచుతుంది. అందుకే సినీ మహాకవి అంటారు.. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి/ఇక్కడే కలిసాము/ చదువులమ్మ చెట్టు నీడలో.. నిజమే కదండీ చదువులమ్మ చెట్టు నీడలో ఏర్పడిన స్నేహబంధం కడదాకా కొనసాగుతూనే ఉంటుంది.

ఎప్పుడో చిన్నప్పుడు బాల్యంలో అల్లుకున్న స్నేహబంధాలు కొన్నైతే, పరవళ్ళు తొక్కుతూ గలగల పారే కృష్ణమ్మలా యవ్వనంలో పెన వేసుకునే స్నేహబంధాలు మరికొన్ని.

ఎక్కడో పుట్టి, కాలేజీలోనో, లైబ్రరీలోనో, కలిసి నడిచే కారిడార్‌లోనో, తరగతి గదిలో ఒకే బెంచ్‌పైకూర్చుని మాస్టరు బోధించే పాఠాలు వింటూ ఊపిరి పోసుకుంటున్న స్నేహం ఒక మహా వృక్షంలా ఎదుగుతుంది. అందుకే మరో సినీ కవి గారు అంటారు 'స్నేహానికన్నా మిన్న ఈ లోకాన లేదురా/కడదాక నీడలా నిను వీడిపోదురా/ నిశ్వాసగా నిలిచేటిది ఈ స్నేహ మొకటేనురా../ బాల్య స్నేహం అంత సుందరం, రమణీయం. దోస్తులతో ఆడిన ఆటలు, చేసిన అల్లరి అత్యంత మధురం. ఒకే కుటుంబంలో పుట్టకపోయినా కష్టసుఖాల్లో ఆత్మీయ హస్తాన్ని అందిస్తుంది. ఈ ప్రపంచమంతా ఒక్కటై ఎదిరించినా అండగా నిలుస్తుంది స్నేహబంధం. మరి స్నేహమంటే ఎల్లలు లేని బంధం. అరమరికలు లేని ఆత్మీయతా అనురాగాలను పంచుకుంది.

ఆగస్టు నెల మొదటి ఆదివారం వచ్చిందంటే స్నేహితుల దినోత్సవం కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎందురు చూస్తారు. ఎల్లలు లేని స్నేహం కోసం ఒకరోజు కేటాయించాలనే భావనకి సంబంధించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఆల్ మార్క్స్ కాట్స్ అధినేత 'జాయ్‌సాల్' మొదటిసారిగా స్నేహితుల దినోత్సవం అన్న భావనని తీసుకువచ్చారు. ప్రతి సంవత్సరం ఆగస్టు రెండున స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీటింగ్ కార్డుల సంస్కృతికి పాశ్చాత్య దేశాల్లో జాయ్ సాల్ ప్రారంభించారు. 1920లో అమెరికాకు చెందిన గ్రీటింగ్ కార్డ్స్ నేషనల్ అసోసియేషన్స్ గ్రీటింగ్ కార్డులకి విశేషమైన ప్రాచర్యాన్ని కల్పించింది. ఇది ఇలా ఉండగా 1935లో అమెరికాలో జరిగిన ఓ సంఘటన బాధాకరమైనదైనా స్నేహ బంధాన్ని చాటి చెప్పింది. 1935 ఆగస్టు మొదటి శనివారం అమెరికా ప్రభుత్వం ఒక వ్యక్తిని కాల్చి చంపింది. ఈ సంఘటనని చూసి తట్టుకోలేక అతని ప్రాణ స్నేహితుడు మరుసటి రోజు అంటే ఆదివారం రోజున ఆత్మ త్యాగం చేశాడు. ఈ సంఘటనకు చెల్లించిన అమెరికా ప్రభుత్వం అప్పటినుంచి ఆగస్టు నెల మొదటి ఆదివారాన్ని జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. ఆ తర్వాత ఈ సాంప్రదాయ ప్రపంచమతా విస్తరించింది. అదే అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా విరాజల్లుతూ స్నేహ బంధాన్ని ఎలుగెత్తి చాటింది. మరో ఆశ్చర్యం, ఆనందకరమైన విషయం స్నేహం మాధుర్యాన్ని విశ్వవ్యాపితం చేసేందుకు సౌహాత్రా రాయబారిది కూడా ప్రముఖ పాత్ర ఉంది. ఫ్రెండ్స్ అది ఎవరో కాదు, 'విన్నీ ది పూల్' ఈ ముద్దులొలికి 'టెడ్డి బొమ్మ'నే ప్రపంచ స్నేహ గీతానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఐక్యరాజ్యసమితి నియమించింది. ఐక్యరాజ్యసమితి 2011 జులై 27న ఒక సమావేశం జరిపి జులై 30ని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. ఈ జులై 30ని కొన్ని






దేశాలు మాత్రమే జరుపుకుంటున్నాయి. భారతదేశంతో సహా అత్యధిక దేశాలు ఈ రోజుకి కూడా ఆగస్టు నెల వచ్చే మొదటి ఆదివారాన్నే 'స్నేహితుల దినోత్సవం'గా ఆనందోత్సాహాలతో, కేరింతలతో సంబరాలు చేసుకుంటున్నారు. ఊహ తెలిశాక మనకి దొరకే గొప్ప తోడు స్నేహితుడు/ స్నేహితురాలు, ఓసిని మహాకవి ఇలా అంటారు.. 'నేస్తమా ఇద్దరి లోకం ఒకటినమ్మ/ నా కన్నులతో లోకం చూడమ్మా!.. అంతే కదండీ అంత పెద్ద కష్టం వస్తే తన కళ్లతో లోకాన్ని చూడమన్నాడు అంటే స్నేహితుడులోని ఉదాత్త గుణం మనకి స్పష్టంగా అర్థమవుతుంది. అడుగడుగునా అండగా నిలిచే ఆత్మబంధువు స్నేహితుడే. స్నేహితుడు సంతోషాల్ని, దుఃఖాల్ని పంచుకుంటాడు. గతాన్ని గుర్తు చేసుకుంటాడు. భావాన్ని పంచుకుంటాడు. వర్తమానాన్ని వడిస్తాడు. భవిష్యత్తుకు పూలబాటలు వేస్తాడు. అందుకే స్నేహంలోని మాధుర్యం వర్ణనాతీతం, స్నేహాన్ని స్వయంగా అనుభవిస్తేనే దానిలోని మాధుర్యం అర్థమవుతుంది. అందుకే స్నేహం చంద్రుడి వెన్నెలలా చల్లదనాన్ని ఇస్తుంది. జీవితంలో అది ఒక స్వాంతన. స్నేహం అంటే ఎటువంటి ఒడిదుడుకులు లేని ఓ ప్రయాణం. ఏమీ ఆశించని అందాల హరివిల్లు. సంతోషాల్లో మనకు తోడుగా లేక పోయినా బాధ వచ్చినప్పుడు నేనున్నాను అంటూ ముందుకు వస్తాడు. అందుకే ప్రతి ఒక్కరికి నిజమైన బలం స్నేహితుడు మాత్రమే. తల్లిదండ్రి, అక్క, చెల్లి, అన్న, తమ్ముడు.. ఇలా బంధువులందరినీ భగవంతుడే మనకి ప్రసాదిస్తాడు. కానీ మంచి స్నేహితుని వెతుక్కునే స్వేచ్ఛని మాత్రం మనకే ఇచ్చాడు ఆ భగవంతుడు. ఈ సృష్టి ఉన్నంత వరకు స్నేహం ఉన్నతంగా ఉంటుందన్న వాస్తవాన్ని మన పురాణాలు, ఇతిహాసాలు రుజువు చేశాయి. జగనాత్మలు ముగ్గురు కలిసికట్టుగా స్నేహంగా ఉన్నారు కాబట్టే రాక్షస సంహారం జరిగింది. నిరుపేద అయిన కుచేలుడి అటుకులు తిని శ్రీకృష్ణుడు ద్వాపరయుగానికి స్నేహం విలువ ఎలుగెత్తి చాటాడు. అలాగే మహాభారతంలో కూడ దుర్యోధనుడు కర్ణుడిని అందరికన్నా గొప్పగా చూస్తే కర్ణుడు ఏకంగా స్నేహితుడి కోసం ప్రాణాలనే అర్పించాడు. ఇలా ప్రతి కాలంలో స్నేహం విలువ ఏదో ఒక రూపంలో కళ్లకు కడుతూనే ఉంది. పార్టీ అనే మనో విశ్లేషకుడు స్నేహబంధం గురించి ఎంత గొప్పగా చెప్పాడో చూడండి. 'మిత్రడు అంటే ఓటమిలో ఓదార్చేవాడు . మన గెలుపుని తన గెలుపుగా భావించి ఆనందాన్ని పంచుకునే వాడు. సమస్యల్లో అండగా నిలిచేవాడు. ఏం చేయాలో తోచన స్థితిలో అండగా ఉన్నాననే ధైర్యాన్ని ఇచ్చేవాడు. ఇలాంటి గొప్ప స్నేహితులుంటే మన కష్టాలు. కన్నీళ్లు ఇట్టే మటుమాయమవుతాయి. అందుకే స్నేహం అంటే గొప్ప నిర్వచనం ఒకే ఆత్మ రెండు శరీరాల్లో ఉండటం. ఉన్ననాడు లేని నాడు ఒకే ప్రాణమై నిలిచే/ ఒక్క దోస్తే చాలంటాను/ ఒక్క నేస్తం కావాలంటాను/ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం/ స్నేహమే నాకున్నది/ స్నేహమే నా పెన్నిధి../ అన్న ఓసిని మహాకవి గారి పాటలోని అక్షర సత్యాలను మనం కూడా నిజం చేస్తూ స్నేహానికి చక్కని భాష్యం చెబుదాం. అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు, జైజైలు, వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# కంటి ఇన్‌ఫెక్షన్ ఉపశమనం కోసం..


కళ్ల కలకనే కాదు.. వాతావరణంలోని మార్పుల కారణంగా కూడా కళ్లు ఎర్రబారుతుంటాయి. ఇన్‌ఫెక్షన్లు వ్యాప్తి చెందుతాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే ఇలా చేసి చూడండి..



- తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలుంటాయి. ఇవి అలర్జీల నుంచి రక్షిస్తాయి. రెండు టెబుల్‌స్పూన్ల తేనెను గ్లాసు నీటిలో కలిపి ఆ నీటితో కంటిని పైపైన శుభ్రపరచుకోవాలి. దీని వల్ల నొప్పి దురద నుంచి ఉపశమనం కలుగుతుంది.
- రోజ్‌వాటర్‌లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీసెప్టిక్ గుణాలు ఎక్కువ. ఇవి కంటికి కలిగే చికాకు, నొప్పి నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తాయి. దూదితో శుభ్రం చేసుకుంటే చాలు.
- ఆయుర్వేద గుణాలు మెండుగా ఉండే తులసి కళ్ల కలక నుంచి రక్షణ కల్పిస్తుంది. కొన్ని తులసి ఆకుల్ని నీటిలో వేసి రాత్రంతా ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటితో కంటిని కడగాలి. ఇలా నాలుగు రోజులు వరుసగా చేస్తే మంటలు తగ్గుతాయి.
- ఇంట్లోనే సహజసిద్ధంగా ఐవాష్‌లను తయారు చేసుకోవచ్చు. కొన్ని వేపాకులను తీసుకుని నీటిలో వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత ఈ నీటితో కంటిని శుభ్రం చేసుకోవాలి.
- పసుపులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలుంటాయి. గోరువెచ్చని పసుపు నీళ్లలో దూదిని ముంచి, కంటిని శుభ్రపరచుకోవాలి. దీని వల్ల చుట్టూ ఉండే దుమ్మూ, బ్యాక్టీరియా తొలగి ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.
- బంగాళాదుంపని సన్నని చక్రాలుగా కోసి పడుకునే ముందు ఓ పది నిమిషాలు కళ్లపై ఉంచాలి. ఇది మంటను తగ్గించడంలో సాయపడుతుంది. అలాగే గ్రీన్‌టీ బ్యాగ్‌లను గోరు వెచ్చని నీటిలో వేసి తీసి, కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి తర్వాత కంటిపై పెట్టుకోవాలి. ఉపశమనం లభిస్తుంది.

దీనితో పాటుగా కంటి సరిపడా నిద్ర, సమతుల ఆహారం తీసు కోవాలి. సమస్య మరీ ఎక్కువ ఉంటే డాక్టరును సంప్రదించాలి. ❑

# దేవుడి శాసనాలు గొప్పవి



'యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది అది ప్రాణమును తెప్పరిల్లజేయును, యెహోవా శాసనము నమ్మదగినది అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును. యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి, అవి హృదయమును సంతోషపరచును యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది, అది కన్నులకు వెలుగిచ్చును' (కీర్తన 19:7,8,9). దేవుడు నియమించిన ధర్మశాస్త్రం, శాసనాలు, ఉపదేశాలన్ని మనల్ని నీతి, నిజాయితీ, పరిశుద్ధంగా జీవించేందుకు ఉద్దేశించినవే. అంతేకాదు, నిజంగా దేవుడిని వెంబడిస్తూ జీవిస్తే అందులో ఉండే ఆనందమే వేరు. ఎవరు బలహీనులు, నిస్సహాయిలు, అల్పులు అని భావిస్తారో వారే దేవుడిపై ఆధారపడి జీవించేందుకు ఇష్టపడతారు. ఇలా జీవించడం చేతకాని తనంగా భావించడం కాదుకానీ దేవుడి శక్తి, గొప్పతనం, ప్రేమను గ్రహించి, అనుభవిస్తున్న వారే తామెంత బలహీనులమో, దేవుడు ఎంత బలవంతుడో గ్రహించగల్గుతారు. ఇలాంటివారికే దేవుడి ధర్మశాస్త్రం, శాసనాలు మధురంగా, రమ్యంగా అనిపిస్తాయి. ప్రపంచంలోని అన్నిదేశాలు దేవుడు నియమించిన ధర్మశాస్త్రం ప్రకారమే రాజ్యాంగాలు నిర్మించబడ్డాయి. దానిప్రకారమే నేడు తమ పాలనావిధానాలను కొనసాగిస్తున్నాయి. దేవుడి ధర్మశాస్త్రం, శాసనాలు, విధివిధానాలు లేకపోతే మనకు, జంతువులకు తేడా ఉండదు. మనకు కొన్ని నియమాలు, నిబంధనలు ఉన్నాయి. వాటికి లోబడి జీవించాల్సిందే. అయితే మనం దేవుడి నీతి, పరిశుద్ధతను ఆధారం చేసుకుని జీవించినప్పుడే నిజమైన విశ్వాసాన్ని కొనసాగించగలం. చాలామంది తమ స్వనీతిని బట్టి గర్విస్తుంటారు. తామెంతో భక్తిగలవారమని అనుకూంటూ, ఇతరును తక్కువగా చూస్తుంటారు. ఇవన్నీ మనల్ని భక్తిమార్గం నుంచి తప్పించేందుకు అపవాది చేస్తున్న ప్రయత్నాలని తెలుసుకోవాలి. అందుకే ఎల్లప్పుడూ దీనమైన మనసుతో దేవుడిని సేవించడం అలవర్చుకోవాలి. నిత్యం దేవుడి ఆజ్ఞలకు లోబడి, ఆయన చిత్తానుసారంగా జీవించాలి. ఇదే గొప్ప భాగ్యం. దేవుడు మెచ్చే జీవితం.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# పోషకాల మొక్కజొన్న రుచులు

చిరుజల్లుల పలకరింపుతో, చల్లటి గాలుల కౌగిలింతలతో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు వచ్చేశాయి. ఇలాంటప్పుడు హాయిగా ఆస్వాదించడానికి మొక్కజొన్నను మించిన రుచేముంటుంది. పోషకాలు పుష్కలంగా ఉండేదీంతో ఎన్నెన్నో వంటకాలను ప్రయత్నించొచ్చు.

## కార్న్ కట్లెట్ ..



**కావాల్సినవి :** తీపి మొక్కజొన్న గింజలు-రెండు కప్పులు, బంగాళాదుంపలు-రెండు, బియ్యప్పిండి-రెండు చెంచాలు, ఉల్లిపాయ-ఒకటి, పచ్చిమిర్చి-నాలుగు, కరివేపాకు, కొత్తిమీర-రెండు రెబ్బలు చొప్పున, జీలకర్ర-అర టీస్పూను, ఉప్పు-తగినంత, నూనె- వేయించడానికి సరిపడా.

**తయారీ :** ముందుగా మొక్కజొన్న గింజల్ని కాస్త ఉప్పువేసి ఉడికించుకుని పక్కన పెట్టుకోవాలి. వీటి నుంచి ఓ పావు కప్పు తీసి పక్కన పెట్టాలి. మిగిలిన వాటిని మెత్తగా రుబ్బుకోవాలి. తర్వాత బంగాళాదుంపల్ని కూడా ఉడికించి మెదిపి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులోకి మొక్కజొన్న ముద్దతో పాటు గింజలు, ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, బియ్యప్పిండి, జీలకర్ర, కరివేపాకు, కొత్తిమీర, తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి. రెండు నిమిషాలాగి స్టౌ మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, బాగా వేడయ్యాక కార్న్ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా కట్లెట్లుగా ఒత్తికొని దోరగా వేయించుకుంటే సరి. వేడివేడి కార్న్ కట్లెట్ సిద్ధం.

## కార్న్ పాయసం..



**కావాల్సినవి :** నెయ్యి-రెండు పెద్ద చెంచాలు. జీడిపప్పు, కిస్‌మిస్-పదేసి పలుకులు, పిచ్చి కొబ్బరి తురుము-టేబుల్ స్పూను, తీపి మొక్కజొన్న గింజలు-రెండు కప్పులు, పాలు-లీటరు, పంచదార-ముప్పావు కప్పు, యాలకుల పొడి-కొద్దిగా, బాదం పలుకులు-పెద్ద చెంచా, కుంకుమ పువ్వు రేకలు - రెండు.

**తయారీ :** పావు వంతు మొక్కజొన్న గింజల్ని పక్కనపెట్టి మిగిలిన వాటినీ, బాదం పలుకుల్నీ మిక్సీలో వేసి బరకగా రుబ్బి పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలీ వేడి చేసి నెయ్యి వేసి కరిగించాలి. అందులో జీడిపప్పులు, కిస్‌మిస్, పచ్చికొబ్బరి తురుము, మొక్కజొన్న గింజలు వేసి వేయించాలి. ఆపై పాలు, మొక్కజొన్న పేస్ట్ కూడా జత చేసి మరిగించాలి. మిశ్రమం చిక్కగా అవుతున్నప్పుడు పంచదార చేర్చి ఇంకొంత సేపు పొయ్యి మీదే ఉంచాలి. చివరగా యాలకుల పొడి వేసి దింపేయాలి. పైన కుంకుమ పువ్వు రేకలు చల్లితే పాయసం రుచి అదిరిపోతుంది.

## కార్న్ ఫ్రైడ్ రైస్ ..



**కావాల్సినవి :** బాస్మతి రైస్ -రెండు కప్పులు (ఉడికించినది), స్వీట్ కార్న్-కప్పు, సోయా, చిల్లీ సాస్, వెనిగర్-టేబుల్ స్పూను చొప్పున, వెల్లుల్లి తరుగు-పెద్దచెంచా, ఉల్లిపాయ ముక్కలు-కప్పు (సన్నగా తరిగినవి), పచ్చిమిర్చి-రెండు, ఉల్లికాడల తరుగు, ఆకుపచ్చ క్యాప్సికం, క్యారెట్‌ముక్కలు-పావుకప్పు చొప్పున, మిరియాల పొడి-చెంచా, రుచికి సరిపడా.

**తయారీ :** నీళ్లలో కాస్త ఉప్పు వేసి స్వీట్ కార్న్ ఉడికించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలీ వేడి చేసి నూనె పోసి ముందుగా వెల్లుల్లి తరుగు వేసి వేగనివ్వాలి. ఆపై ఉల్లిపాయని రంగు మారేవరకూ మగ్గనిచ్చి, పచ్చిమిర్చి, ఉల్లికాడలు, క్యాప్సికం, క్యారెట్ ముక్కల్ని కూడా వేసి మగ్గనివ్వాలి. వెనిగర్, సోయా, సాస్, చిల్లీ సాస్‌లను కూడా వేసి ఇరవై నిమిషాల పాటు వేయాంచాలి. తర్వాత స్వీట్ కార్న్, రుచికి సరిపడా ఉప్పు కూడా వేసి మరోసారి కలపాలి. ఉడికిన అన్నం వేసి బాగా కలిపి మంటమీద రెండు నిమిషాలు మగ్గనిచ్చి చివరగా మిరియాల పొడి చల్లుకుంటే సరి. స్వీట్ ఫ్రైడ్ రైస్ రెడీ.

## మొక్కజొన్న అట్లు....



**కావాల్సినవి :** మొక్కజొన్న గింజలు-కప్పు, మినపప్పు-అరకప్పు, సగ్గుబియ్యం-పావుకప్పు, బియ్యప్పిండి-పావుకప్పు, పెరుగు-కప్పు, అల్లం-చిన్నముక్క, కరివేపాకు-రెమ్మ, జీలకర్ర, కొద్దిగా, రుచికి సరిపడా, ఉల్లిపాయ ముక్కలు-పావుకప్పు (సన్నగా తరిగినవి), పచ్చిమిర్చిముక్కలు-పావు చెంచా, కొత్తిమీర-కొద్దిగా

**తయారీ :** ముందురోజు రాత్రి మినపప్పుని నానబెట్టుకోవాలి. మరో గిన్నెలో సగ్గుబియ్యం, బియ్యప్పిండిని కూడా పెరుగులో కలిపి పక్కన పెట్టాలి. ఉదయాన్నే స్వీట్ కార్న్ గింజలను మొదట మిక్సీలోకి తీసుకుని ఓ తిప్పు తిప్పాలి. తర్వాత ఒక్కొక్కటిగా అందులో వేసుకుంటూ దోశపిండిలా రుబ్బుకోవాలి. దోశ వేసే ముందు అల్లం, పచ్చిమిర్చి ఉల్లిపాయ ముక్కలు కరివేపాకు కలిపి వేస్తే సరి. ఇలా చేస్తే రుచికరమైన మొక్కజొన్న దోశ రెడీ. కొబ్బరి పచ్చడి, అల్లం చట్నీ కారప్పొడి దేనితో తిన్నా బాగుంటుంది.

## మొక్కజొన్న మష్రూమ్ కర్రీ..



**కావాల్సినవి :** మొక్కజొన్నగింజలు - కప్పు, సన్నగా తరిగిన మష్రూమ్స్-కప్పు, ఉల్లిపాయ, టొమాటో, క్యాప్సి కంముక్కలు-కప్పు, చొప్పున (సన్నగా తరిగినవి), కొత్తిమీర తరుగు-పావు కప్పు, నూనె-తగినంత, ఉప్పు-రుచికి సరిపడా, కారం-రెండు చెంచాలు, పసుపు- చిటికెడు, అల్లం, వెల్లుల్లి పేస్ట్ - చెంచా, అవంగాలు-మూడు, దాల్చిన చెక్క-చిన్న ముక్క, యాలకులు-రెండు, జీలకర్ర, ధనియాల పొడి-చెంచా చొప్పున, గరం మసాలా-రెండు చెంచాలు.

**తయారీ :** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, లవంగాలు, దాల్చిన చెక్క, యాలకులు వేయించాలి. తర్వాత అల్లం వెల్లుల్లి మిశ్రమాన్ని వేసి పచ్చి వాసన పోయేవరకూ ఉంచాలి. అప్పుడు ఉల్లిపాయ ముక్కల్ని కూడా కలిపి బంగారు రంగు వచ్చేవరకు మగ్గించాలి. ఉప్పు, కారం, పసుపు, గరంమసాలా, ధనియాల పొడి వేసి మరికాసేపు వేయించుకోవాలి. ఇప్పుడు టొమాటో రెండు నిమిషాలు ఆగి క్యాప్సికం కూడా వేసికాసేపు మగ్గనివ్వాలి. మొక్కజొన్న గింజలు, మష్రూమ్స్ వేసి రెండు నిమిషాలు ఆగి క్యాప్సికం కూడా వేసి కాసేపు మగ్గనివ్వాలి. మొక్కజొన్న గింజలు, మష్రూమ్స్ వేసి రెండు నిమిషాలు మగ్గనిచ్చి కప్పు నీళ్లు పోసి మూతపెట్టి మీడియం మంటపైన ఉడకనివ్వాలి. చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేస్తే సరి. ఇది చపాతీల్లోకీ, పూరీ కూరగానూ కూడా బాగుంటుంది. ❑

## చెలి చిట్కా

వెల్లుల్లి పొట్టు త్వరగా రావాలంటే వాటిని 20 సెకన్లు అవెన్‌లో పెట్టాలి లేదా గోరువెచ్చని నీటిలో ఐదు నిమిషాలు ఉంచి తర్వాత తీసినా పొట్టు సులువుగా వచ్చేస్తుంది. ❑

# కురులకీ డిటాక్స్ !

చర్మం, శరీరానికే కాదు.. మన కేశాలకీ డిటాక్స్ కావాలి. మనం వాడే ఉత్పత్తులు, వాటిలోని రసాయనాలు కురులపై అలాగే ఉండిపోతాయట. కాలానికి అనుగుణంగా వాటిని బయటకు పంపేయాలి. అందుకు తోడ్పడే మార్గమిదీ!

- మృతకణాలను పోగొట్టడానికి చర్మానికి ఎక్స్‌ఫోలియేషన్ చేస్తాం కదా! మాడుకీ ఇది తప్పనిసరి. స్కాల్ప్ స్క్రబ్‌లు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. ఇవి మాడుపైనున్న మృతకణాలు, జిడ్డు, చుండ్రు, మురికి వంటివాటిని తొలగిస్తాయి. తద్వారా కురులు ఆరోగ్యంగా పెరగడమే కాకుండా మృదువుగానూ తయారవుతాయి.
- ముఖానికి ఎంచిమరీ ఉత్పతులను కొంటాం. కురుల విషయంలోనూ ఇదే విధానాన్ని పాటించాలి. రసాయనాలతో కూడిన వాటికి దూరంగా ఉండండి. బదులుగా అలోవెరా, ఆపిల్ సిడార్ వెనిగర్ వంటివి ఉన్నవాటిని ఎంచుకోండి. ఒత్తయిన కురులు మీ సొంతమవుతాయి.
- మాడుకీ తేమ కావాలి. వారంలో కనీసం రెండుసార్లు నూను రాయడమో, హెయిర్ మాస్కులను పట్టించడమో చేయాలి. పెరుగుదల బాగా ఉండాలంటే కత్తెర పడాల్సిందే. అప్పుడప్పుడూ జుట్టు చివర్లను కత్తిరిం చండి. చిట్లడం, ఎండిపోయినట్లుగా కనిపించడం వంటివి ఉండవు. మెరుగైన ఫలితాలకు కేశాల చివర్లకు కత్తిరించాకే డీటాక్స్‌ను ప్రారంభించండి. ❑

## రూ.8వేల కోట్ల రాబడి బిసిసిఐ టార్గెట్

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న బోర్డుగా ఉన్న బిసిసిఐ రానున్న ఐదేళ్లకాలంలో ఎనిమిదివేలకోట్లకుపైగా రాబడులు సాధించాలని లక్ష్యంతో ఉంది. విదేశీ కరెన్సీ లెక్కల్లోచూస్తే 100 కోట్ల డాలర్ల ఆర్జన లక్ష్యంతో ఉంది. భారత్ వేదికగా 2028 మార్చివరకూ జరిగే 88



మ్యాచ్‌లకు సంబంధించి టివి, డిజిటల్‌హక్కులను విక్రయించడం ద్వారా ఎనిమిదివేలకోట్లు బిసిసిఐ ఖాతాలోపడే సూచనలున్నాయి. గతఐదేళ్లకాలంలో 2018-23వరకూ బిసిసిఐ 6138 కోట్లు ఆర్జించింద.ఇ ఒక్కో అంతర్జాతీయ మ్యాచ్‌కు సరాసరి 60 కోట్లు దక్కాయి. వచ్చే ఐదేళ్లకాలంలో భారత్ వేదికగా 88 మ్యాచ్‌లున్నాయి. ఇందులో ఆసీస్‌తో 21ఉన్నాయి.ఐదు టెస్టులు,ఆరువన్డే, పది టి20లున్నాయి. ఇంగ్లండ్‌తో 18మ్యాచ్‌లు పది టెస్టులు, మూడు వన్డేలు ఐదు టి20లు ఆడుతుంది. మిగతా జట్లతో 25 టెస్టులు, 27 వన్డేలు,36 టి20లు జరగుతాయి. ఈవేలంలో 8వేలకోట్లకుపైగా బిడ్‌లు దాఖలయితే వచ్చే ఐదేళ్ల కాలపరిమితికి ఒక్కో మ్యాచ్‌పై దాదాపు 90 కోట్లకుపైగా ఆదాయం బిసిసిఐకి వస్తుంది. టివి డిజిటల్‌హక్కులకు సంబంధించి బిడ్డింగ్‌ప్రక్రియను ఈవేలంద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లుచేసింది. దరఖాస్తులకు ఆగస్టు 25వరకూ గడువు ఇచ్చింది.




## ఆర్చరీలో స్వర్ణం సాధించిన అదితి

**బెర్లిన్:** భారత యువ ఆర్చర్ ఆదితిస్వామి చెలరేగిపోయింది. తొలిసారి సీనియర్‌ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ బరిలో దిగిన ఈమె 17 ఏళ్లకే సీనియర్‌ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. బెర్లిన్‌లో శనివారం జరిగినప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఫైనల్‌లో అదితి మెక్సికోకు చెందిన ఆండ్రియా బెకెర్రాను ఓడించి స్వర్ణం సాధించింది అంతకుముందు సెమీ ఫైనల్‌లో తన మార్గదర్శి భారత సీనియర్ ఆర్చర్ వెన్నెంజ్యోతిసురేఖను ఓడించి అదితి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ఇక సెమీస్‌లో ఓడిన జ్యోతిసురేఖమూడోస్థానానికి జరిగిన ప్లే ఆఫ్‌లో నెగ్గి కాంస్యపతకం సాధించింది. మహారాష్ట్రలోని సతారాకు చెందిన అదితి ఈ ఏడాదిసూపర్‌ఫామ్‌లో ఉంది.నెలక్రితమే మహిళల వ్యక్తిగత కాంపౌండ్‌లో అండర్18 ప్రపంచ రికార్డు బద్దలుకొట్టింది. జులైలో జరిగినప్రపంచ యూత్ ఆర్చరీఛాంపియన్‌షిప్‌లో రెండు స్వర్ణాలు ఖాతాలో వేసుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో పసిడిలో నెగ్గిన తొలి కాంపౌండ్‌ఆర్చర్ అదితియే. ఇపుడు సీనియర్‌ప్రపంచ ఛాంపియన్‌గా వచ్చింది. ప్రపంచ ఆర్చరీఛాంపియన్‌షిప్ కాంపౌండ్‌మహిళల జట్టులో భారత్ తొలిస్వర్ణం సాధించింది. జ్యోతిసురేఖ నేతృత్వంలోని ఈజట్టులో అదితి కూడా ఉంది. ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఏవిభాగంలో అయినా దేశానికి ఇదే మొదటి పసిడికావడం గమనార్హం.చ వ్యక్తిగత విభాగంలోనూ అదితి సత్తా చాటడంతో భారత్ ఖాతాలో మరో స్వర్ణం వచ్చింది.



## మీకృషి, పట్టుదలకు దేశం గర్విస్తోంది

### ఆర్చరీ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్వర్ణపతకం సాధించింది. బెర్లిన్ వేదికగాజరిగిన పోటీల్లో భారత్‌కు చెందిన మహిళల కాంపౌండ్ జట్టు వెన్నం జ్యోతిసురేఖ, ప్రణీత్‌కౌర్, అదితి గోపీచంద్‌స్వామి మెక్సికో జట్టును ఓడించి బంగారుపతకం సాధించింది. ప్రధాని నరేంద్రమోడీ వారిని ప్రశంసించారు. మీ కృషి పట్టుదల అకుంఠిత దీక్ష ఈ విజయానికి దారితీసాయని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్చరీఛాంపియన్‌షిప్ జట్టు భారత్‌కు తొలిసారి బంగారుపతకం అందించినందుకు మిమ్మల్నిచూసిదేశం గర్వపడుతోందని మోడీ వారిని అభినందించారు. భారత్‌కు తొలిసారిగా బంగారుపతకం రావడంతో పలువురుప్రముఖులు అభినందించారు. పారిశ్రామిక వేత్త ఆనంద్‌వమీంద్రఫోటోను ట్వీట్‌చేస్తూ వారి విజయాలు విస్తుపోవాల్సినపనిలేదని, ఎందుకంటే వారు అర్జునుడిలా పక్షిని మాత్రమే చూస్తారు. మా అందరినీ గర్వించేలా చేసినందుకు ధన్యవాదాలన్నారు. బెర్లిన్‌లోజరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లోప్రత్యర్థులతో 235న239తోఓ విజయం సాధించి బంగారుపతకం వారి ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే.

## క్రికెటర్లకు నాలుగురెట్లు ప్యాకేజి పెంచిన పిసిబి



**కరాచి:** ఆసియాకప్, వన్డే వరల్డ్‌కప్ టోర్నీలు సమీపిస్తున్న క్రమంలో పాకిస్థాన్ ఆటగాళ్లకు ఆదేశ క్రికెట్‌బోర్డు ప్యాకేజిలను భారీగా పెంచింది. సెంట్రల్ కాంట్రాక్టులో ఉన్న క్రికెటర్ల వేతనాలనున పెంచుతున్నట్లుప్రకటించింది. గతం ప్యాకేజితోపోలిస్తే ఇపుడు నాలుగురెట్లు పెంచిందని తేలింది. పాకిస్థాన్ సెంట్రల్ కాంట్రాక్టులో ఏ కేటగిరీలో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్‌షా అఫ్రిదీలు ఉన్నారు. పిసిబి వారికి నెలకు సుమారుగా 13 లక్షలు ఇస్తుంది. గతంలో నెలకు 3.88 లక్షలు మాత్రమే ఇచ్చేది. పాకిస్థాన్‌క్రికెటర్ల కాంట్రాక్టు గత జూన్‌లోనే ముగిసింది. అప్పటినుంచి ఇప్పటివరకూ ఎలాంటి కాంట్రాక్టు లేకుండానే క్రికెటర్లు ఆడుతున్నారు. ఏగ్రేడ్‌కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లకు సంవత్సరానికి దాదాపు కోటిన్నర వరకూ దక్కుతుంది. ఇప్పటివరకూ 50 లక్షలకంటే తక్కువే అందుకున్నారు. క్రికెటర్లకు తక్కువ జీతాలిచ్చే బోర్డుల్లో పాకిస్థాన్‌కూడా ఒకటి. గతంలో రెడ్‌బాల్, వైట్‌బాల్‌అనే కాంట్రాక్టులుండేవి.

ఇపుడు నాలుగు రకాలుగా మార్చారు. ఏకేటగిరీలో ఉన్నవారికి నెలకు 13 లక్షలు, బికేటగిరిలో ఉన్న క్రికెటర్లకు 8.7 లక్షలు, సిడి కేటగిరీల్లోని ప్లేయర్లకు నెలకు 2.19 లక్షలనుంచి 4.38 లక్షలవరకూ అందుతుందని అంచనా. వచ్చే ఏడాదినుంచి ఐసిసినుంచి పిసిబికి వచ్చే రాబడిపెరుగుతుంది. సుమారు 38 మిలియన్ డాలర్లు అందుతాయని అంచనా. అదేభారత్‌లో అయితేఏకేటగిరీ ఆటగాళ్లకు వార్షికంగా ఐదుకోట్లు, బిగ్రేడ్‌లోఉన్నవారికి మూడు కోట్లు, సిగ్రేడ్‌లోని ప్లేయర్లకు కోటిరూపాయలుచొప్పున బిసిసిఐ చెల్లిస్తున్నది. అత్యధికజీతాలిచ్చే బోర్డుల్లో బిసిసిఐ అగ్రస్థానంలో ఉంది.



## స్వదేశంలో ఇంగ్లండ్, ఆసీస్‌తోనే ఎక్కువ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ల జట్టు స్వదేశంలో ఇంగ్లండ్, ఆసీస్ జట్లతోనే ఎక్కువ మ్యాచ్‌లు ఆడనున్నది. బ్రాడ్‌కాస్ట్ సైకిల్ అంటే సెప్టెంబరునుంచి వచ్చే 2028 మార్చి వరకూ టీమిండియా స్వదేశంలో 88 మ్యాచ్‌లు ఆడుతుంది. వీటిలో సగం మ్యాచ్‌లు అంటే 39 ఇంగ్లండ్‌తోను, ఆసీస్‌లతోనే జరుగుతాయని తెలుస్తోంది. సెప్టెంబరులో ఆస్ట్రేలియాతోజరిగే మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌తో మొదలయ్యే ఈసైకిల్ 2028 మార్చిలో ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌తో ముగుస్తుంది. మీడియా యహక్కులకోసం బిసిసిఐ ఇటీవలే టెండర్లు ఆహ్వానించింది. ఆగస్టు 25 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఆసక్తి ఉన్న మీడియా సంస్థలు 15 లక్షల తిరిగిచెల్లించలేని ఫీజులు చెల్లించాలి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లతోపాటు ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్,న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వీండీస్, జట్లతోకూడా ఒప్పంద ప్రకారం జరిగే సిరీస్‌లలో పాల్గొంటుందని బిసిసిఐ వర్గాలు తెలిపాయి.

## వన్డే వరల్డ్‌కప్‌లో టాప్‌ఫోర్ జట్లు ఇవే

### ఆసీస్ మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్



**సిడ్నీ:** భారత్ వేదికగా రెండు నెలల్లోప్రారంభం అవుతున్నఐసిసి వన్డే వరల్డ్‌కప్‌కు సంబంధించి అంచనాలు భారీగా ఉన్నాయి. మాజీల అంచనాలు జోరుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్‌కూడా సెమీఫైనల్ జట్లు ఇవే అంటూ తన పోస్టుపెట్టాడు. తమ సొంతజట్టు ఆస్ట్రేలియాను ఇందులోభాగంచేసిన మెక్‌గ్రాత్ భారత్, పాకిస్థాన్, ఇంగ్లండ్‌లను మగిలిన మూడు జట్లుగా వివరించాడు. ఈసారి ఆస్ట్రేలియా సెమీఫైనల్‌చేరేజట్టుగా నిలుస్తుందన్నా ఎవ్వరికీ ఆశ్చర్యం ఉండదని అన్నాడు.

స్వదేశంలో టోర్నీ ఆడనున్న భారత్‌కూడా టాప్‌ఫోర్‌కువెళుతుందని ప్రస్తుత ఫామ్‌నుచూస్తే ఇంగ్లండ్, పాకిస్థాన్‌లు మిగిలిన రెండు బెర్తులను పొందుతాయని అంచనావేసాడు. టాప్ నాలుగు జట్లు ఇవేనని మెక్‌గ్రాత్ వెల్లడించాడు.వీటితోపాటు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్టుకూడా బలంగానే ఉన్నాయి. అక్టోబరు ఐదున ప్రారంభం అయ్యే మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్,న్యూజిలాండ్లమధ్య తొలిమ్యాచ్ ఉంటుంది. భారత జట్టు తన తొలిమ్యాచ్ అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో ఆడుతుంది. నవంబరు 19న జరిగే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోతుంది.

## గోధుమలపై దిగుమతి సుంకం తగ్గింపు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** గోధుమలపై దిగుమతి పన్నును తగ్గించడం లేదా తొలగించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద గోధుమ ఉత్పత్తిదారు ధరల పెంపును ఆపడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఇటువంటి ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. రష్యా నుంచి గోధుమలను దిగుమతి చేసుకునే ఆలోచన లేదని చోప్రా తెలిపారు. గత నెలలో ఢిల్లీలో గోధుమల ధరలు 12శాతం పెరిగి మెట్రిక్ టన్ను రూ.25,174కి చేరి ఆరు నెలల గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ధరల పెరుగుదలకు కారణం అస్థిర వాతావరణ పరిస్థితులు, ఇది ఉత్పత్తిని ప్రతికూలంగా ప్రభావితంచేసింది. దీన్ని ఎదుర్కోవడానికి, ధరలను తగ్గించే లక్ష్యంతో వ్యాపారుల వద్ద ఉన్న గోధుమ నిల్వలపై ప్రభుత్వం 15 సంవత్సరాలలో మొదటిసారిగా పరిమితిని విధించింది. గోధుమల దిగుమతి సుంకాన్ని తగ్గించడం లేదా తొలగించడం, ధరలను నియంత్రించడానికి స్టాక్ హోల్డింగ్ పరిమితిని మార్చడం వంటి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయని చోప్రా చెప్పారు. ప్రస్తుతం గోధుమ దిగుమతి సుంకం 40శాతం ఉంది. ఇది ఏప్రిల్ 2019లో 30శాతంగా ఉండేది. 2023లో రికార్డుస్థాయిలో 112.74 మిలియన్




మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఉన్నప్పటికీ, భారతదేశపు గోధుమ పంట ప్రభుత్వ అంచనాకంటే కనీసం 10శాతం తక్కువగా ఉందని ఒక ప్రధాన వాణిజ్య సంస్థ నివేదించింది. దేశంలోని వార్షిక వినియోగం 108 మిలియన్ మెట్రిక్ టన్నుల గోధుమల కారణంగా, దిగుమతిపన్నును సమీక్షించాల్సిన అవసరం వచ్చింది. ప్రభుత్వం మొత్తం దృష్టి గోధుమలభ్యతపైనేఉంది. ఇటీవల ప్రభుత్వం బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులన్నింటినీ కేంద్రం నిషేధించడం విశేషం. అస్థిరమైన వాతావరణ సంబంధిత ఉత్పత్తి కారణంగా దేశీయ ధరలు బహుళ సంవత్సరాల గరిష్టస్థాయికి చేరుకున్నందున, వాటిని నియంత్రణలో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో బియ్యంధరలు తగ్గుముఖంపట్టే అవకాశం ఉంది. భారత్ బియ్యం ఎగుమతి చేసే దేశాలలో మెజారిటీ వాటా కలిగి ఉంది.

## వాణిజ్యం

## 88% పెరిగిన బ్యాంకు ఆఫ్ బరోడా లాభం

**ముంబై, ఆగస్టు 5:** ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు ఆఫ్ బరోడా తాజాగా తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్ 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం 87.7 శాతం పెరిగి రూ.4,070 కోట్లకు చేరుకుంది. క్రితం సంవత్సరం ఇదే కాలంలో బ్యాంకు రూ.2,168 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.




అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకు మొదటి త్రైమాసిక ఫలితాలు మార్కెట్ అంచనాల కంటే తక్కువగా ఉన్నాయి. సమీక్షిస్తున్న త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 24.42 శాతం పెరిగి 10,997 కోట్ల రూపాయలకు చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్ 3.03 శాతం నుంచి 3.31 శాతానికి పెరిగింది. స్థూల నాన్‌పెర్ఫార్మింగ్ అసెట్ రేషియో గత త్రైమాసికంలో 3.79 శాతం నుంచి 3.51 శాతానికి తగ్గడంతో బ్యాంకు ఆస్తి నాణ్యత స్థితి మెరుగు పడింది. అలాగే డిపాజిట్ వృద్ధి కూడా బలంగా ఉంది.

## సిప్లా కోసం బ్లాక్ స్టోన్ కొత్త ప్లాన్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ బ్లాక్‌స్టోన్ భారత్‌లోని మూడో అతిపెద్ద జెనరిక్స్ కంపెనీ అయిన సిప్లాలో మొత్తం 33.47శాతం ప్రమోటర్ వాటాను కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. దీంతో సిప్లా షేరు 1,238.55కి చేరుకుంది. హమీద్ కుటుంబం 1935 సిప్లా కంపెనీని ప్రారంభించారు. ఇప్పుడు వీరికున్న వాటాలనుమొత్తం విక్రయిస్తే, కంపెనీ హమీద్ కుటుంబం పూర్తి నిష్క్రమించినట్లు అవుతోంది. ఒకవేళ బ్లాక్ స్టోన్ సిప్లాలో ప్రమోటర్ వాటా సొంతం చేసుకుంటే, ఇది ప్రైవేట్ ఈక్విటీలో అతిపెద్ద ఒప్పందం కానుంది. ఈ డీల్ ఓకే అయితే, బ్లాక్‌స్టోన్ కంపెనీలో అదనంగా 26శాతం వాటా కొనుగోలుచేయడానికి ఓపెన్ ఆఫర్ ప్రకటించే అవకాశం ఉంది. దీంతో సిప్లాను 59.4శాతం వాటాతో బ్లాక్‌స్టోన్ సొంతం చేసుకోవచ్చు. సిప్లా వృత్తిపరంగా నడిచే సంస్థ. ప్రమోటర్ మార్పు వ్యాపార కార్యకలాపాలపై స్వల్ప ప్రభావాన్ని చూపుతుంది. ఏదేమైనప్పటికీ ఈ డీల్ ఓకే అయితే కొత్త ప్రమోటర్‌గా ప్రభావం కూడా కంపెనీపై పడుతోంది. సిప్లా భవిష్యత్తు గమనం చాలా వరకు కొత్త ప్రమోటర్‌పై ఆధార పడి ఉంటుంది అని కూడా ఒక నివేదిక వెల్లడించింది. 1935లో




ఖ్వాజా అబ్దుల్ హమీద్ స్థాపించిన సిప్లా భారతదేశ సామాజిక-రాజకీయ, ఆర్థిక చరిత్ర లో లోతుగా పాతుకుపోయిందని ఆయన చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌లతో సహా భారతీయ ప్రముఖులచే హమీద్ గణనీయంగా ప్రభావితమయ్యారు. ఔషధ పరిశ్రమలో సిప్లా అసమానమైన స్థానం, ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా తక్కువ ధర జనరిక్ ఔషధాలను ఉత్పత్తి చేయడంలో ఈ కంపెనీ పాత్ర కీలకం. అమెరికన్, జర్మన్, బ్రిటీష్ గుత్తాధిపత్యాన్ని, పేటెంట్ హోల్డర్‌లను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేస్తూ సిప్లాను సరసమైన ఔషధాల ప్రపంచ సరఫరాదారుగా మార్చినందుకు హమీద్ కుమారుడు యూసుఫ్ హమీద్ కృషి చేశారు.

## ఎడెల్వీస్ గ్రూప్ చైర్మన్ సహా ఐదుగురిపై కేసులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఆర్ట్ డైరెక్టర్ నితిన్ దేశాయ్ ఆత్మహత్యకు కారణమయ్యారని ఆరోపణలపై మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ పోలీసులు ఎడెల్వీస్ గ్రూప్ చైర్మన్ రాషెష్ షాతో సహా ఐదుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. రుణం చెల్లించాలంటూ దేశాయ్‌ను నిందితులు వేధించారని అతని భార్య భర్తను పదే పదే మానసిక వేధింపులకు గురిచేశారని, అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని నేహా దేశాయ్ ఫిర్యాదులో పేర్కొంది. 'లగాన్', 'జోధా అక్బర్' వంటి ప్రశంసలు పొందిన బాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన దేశాయ రాయ్‌గఢ్ జిల్లాలోని కర్జాత్‌లోని తన స్టూడియోలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కంపెనీ రుణదాతలకు రూ.252 కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ చేసింది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముంబై బెంచ్ దానిపై దివాలా ప్రక్రియను ప్రారం భించింది. దేశాయ్ కంపెనీ ఎన్‌డి ఆర్ట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ 2016, 2018లో ఇసిఎల్ ఫైనాన్స్ నుంచి రెండు దఫాలుగా రూ.185 కోట్లు అప్పుగా తీసుకుంది. జనవరి 2020 నుంచి తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు మొదలయ్యాయి. ఇసిఎల్ ఫైనాన్స్ అనేది ఎడెల్వీస్ గ్రూప్‌కు చెందిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ విభాగడం. రుణాల రికవరీ కోసం దేశాయ్‌ను రషెష్ షా, ఇతరులు 'హింసలు, మానసికంగా వేధించారు' అని నేహా దేశాయ్ తన ఫిర్యాదులో ఆరోపించింది. తన భర్త కష్టపడి కట్టుకున్న స్టూడియోను షా కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నేహా దేశాయ్ ఫిర్యాదులో పేర్కొంది.




ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. ఎడెల్వీస్ ఎఆర్‌సి ఒక ప్రకటనలో రుణ రికవరీ కోసం దేశాయ్‌పై ఎటువంటి అనవసరమైన ఒత్తిడి తీసుకురాలేదని ఖండించారు. దేశాయ్ భార్య నేహా దేశాయ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఖలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్లు 306 ఆత్మహత్యకు ప్రేరేపణ, 34 సాధారణ ఉద్దేశ్యం కిందఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసినట్లు ఒక అధికారి తెలిపారు. ఎఫ్ఐఆర్‌లో ఎడెల్వీస్ చైర్మన్ రాషెష్ షా, కంపెనీ అధికారి స్మిత్ షా, కెయూర్ మెహతా అనే మరో వ్యక్తి, ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన ఆర్‌కె బన్సాల్, మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా ఎన్‌సిఎల్‌టి నియమించిన జితేందర్ కొఠారీ పేర్లు ఉన్నాయని పోలీస్ అధికారి తెలిపారు. నిందితులను విచారణలో చేరాల్సిందిగా కోరతామని తెలిపారు. తన కంపెనీ తీసుకున్న అప్పుల విషయంలో తన

## ఫిషింగ్ స్కామ్‌తో జాగ్రత్త.. ఐఆర్‌సిటిసి వార్నింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** నిత్యం లక్షల సంఖ్యలో ప్రజలు తమ రైలు ప్రయాణం కోసం ఐఆర్‌సిటిసి యాప్‌ను వీక్షిస్తుంటారు. దీని సాయంతోనే డబ్బును చెల్లించి టిక్కెట్లు బుక్ చేసుకుంటుంటారు. ఇప్పుడు సైబర్ నేరగాళ్ల కన్ను వీరిపై పడింది. ఐఆర్‌సిటిసి యాప్ వినియోగించే వారినే లక్ష్యంగా చేసుకొని ఫిషింగ్ స్కామ్ పేరుతో కొత్త తరహా మోసానికి తెరలేపారు. దీంతో భారత్ రైల్వే అత్యవసర హెచ్చరికలు జారీచేస్తూ ఓ ట్వీట్ చేసింది. 'మోసగాళ్లు పెద్దఎత్తున ఐఆర్‌సిటిసి పేరున నకిలీ లింక్‌లను సర్క్యులేట్ చేస్తున్నారు. దాని సాయంతో ఫేక్ 'ఐఆర్‌సిటిసి రైల్ కనెక్ట్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొనే విధంగా ప్రోత్సహిస్తున్నారు. ఈ విషయం మా దృష్టికి వచ్చింది. ఇలాంటి వారి వలలో పడకండి. కేవలం ఐఆర్‌సిటిసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే టిక్కెట్ బుక్ చేసుకోండి. లేదా గూగుల్ ప్లే, యాప్ స్టోర్ల ద్వారా ఐఆర్‌సిటిసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి అని ఐఆర్‌సిటిసి తన అధికారిక ట్విట్టర్ ఖాతా నుంచి హెచ్చరిక జారీచేసింది. అనుమానాస్పద లింక్‌లు కనిపిస్తే వాటిని క్లిక్ చేయకండి అని ఐఆర్‌సిటిసి తెలిపింది. వ్యక్తిగత సమాచారం తెలుసుకోవడం కోసమే సైబర్ నేరగాళ్లు ఇలాంటి చర్యలకు పాల్పడుతుంటారని పేర్కొంది. అధికార వెబ్‌సైట్ కాదనే విషయం తెలియక చాలా మంది ఫేక్ లింక్ సాయంతో నకిలీ వెబ్‌సైట్‌లో తమ సమాచారాన్ని నమోదు చేసి చిక్కుల్లో పడే ప్రమాదం ఉందంటూ హెచ్చరించింది.




## వరుణ్ బెవరేజెస్ ఫలితాలు భేష్

**ముంబై, ఆగస్టు 5:** వరుణ్ బెవరేజెస్ బలమైన రెండవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ ఎబిటా వృద్ధిని సంవత్సరానికి 21శాతం నివేదించింది. అయితే ఎబిటా మార్జిన్లు 169 బిపిఎస్ పెరిగి 26.9శాతానికి చేరుకుంది. వరుణ్ బెవరేజెస్ షేరు ధర గత ఒక నెలలో 3శాతం, గత ఆరు నెలల్లో 35శాతానికి పైగా పెరిగింది. యాక్సిస్ సెక్యూరిటీస్, ఎమ్కే వరుణ్ బెవరేజెస్ స్టాక్‌పై 'బై' రేటింగ్‌ను సిఫార్సు చేయగా, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ 'హోల్డ్' రేటింగ్‌ను సిఫార్సు చేసింది. 'మేము డిమాండ్‌పై ఆశాజనకంగా ఉన్నాము. కోర్ కేటగిరీలలో తక్కువ చొచ్చుకుపోవడం, ఎనర్జీ డ్రింక్ స్టింగ్‌కు బలమైన ఆమోదం, కొత్త కేటగిరీలలోకి ప్రవేశించడం. టిపి 5శాతం పెరుగుతుంది. మేము బై రేటింగ్ ఇస్తున్నాం. టార్గెట్ ప్రైస్ రూ.970 అంచనా వేస్తున్నాం' అని ఎమ్కే పేర్కొంది. కంపెనీ అంతర్జాతీయ వ్యాపారం బలమైనపనితీరును నివేదించింది. అయితే ఉత్తర భారతదేశంలో అధిక అకాల వర్షపాతం కారణంగా భారతదేశ వ్యాపారం ప్రభావితమైంది. అయినప్పటికీ, తక్కువ పిఇటి ధరలు. కార్యాచరణ సామర్థ్యాల కారణంగా దాని స్థూల, ఎబిటా మార్జిన్ విస్తరించింది. 2023 కోసం కంపెనీ తన గ్రోత్ మొమెంటం గైడెన్స్‌ను కొనసాగిస్తూనే ఉంది. దాని బలమైన ఆన్-గ్రౌండ్ ఎగ్జిక్యూషన్, విస్తరిస్తున్న తయారీ సామర్థ్యాలు, పంపిణీ పరిధిని పెంచడం ద్వారా మద్దతు ఇస్తుంది. మేము పైన పేర్కొన్న థీసిస్ ఆధారంగా మా బై సిఫార్సును కొనసాగిస్తామన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.